ప్రభాతనవ

# సింగిడి

SINGIDI
తెలుగు దినపత్రిక

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

శుక్రవారం 23 అక్టోబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 127 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

'బ్రహ్మోస్'కు ప్రపంచవ్యాప్తంగా
## భారీ డిమాండ్
2027-28 నాటికి 'నెక్స్ట్ జనరేషన్' సిద్ధం!



2


2

తెలంగాణలో ప్రధాని
## మోదీ పర్యటన
వరంగల్ కేంద్రంగా అభివృద్ధి పనులు

## మంత్రుల రిటైర్మెంట్..
# వారసులకు పట్టాభిషేకం!

### వచ్చే ఎన్నికల్లో పోటీకి దూరం.. కుటుంబ సభ్యులకు రాజకీయ పగ్గాలు

**కాంగ్రెస్‌లో నలుగురు సీనియర్ల నిష్క్రమణపై చర్చ.. కుమారులు, కుమార్తెలకు అవకాశాల కల్పన**

**నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే కసరత్తు... మూడు దశాబ్దాల ప్రస్థానానికి విరామం పలికే యోచన**

**భవిష్యత్తు రాజకీయాలపై ముందస్తు ప్రణాళికలు**

**హైదరాబాద్ బ్యూరో - సింగిడి:**

**ఎన్నికల వేళ కొత్త సమీకరణాలు..**

తెలంగాణ కాంగ్రెస్‌లో సీనియర్ నేతల భవిష్యత్తుపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని నలుగురు మంత్రులు భావిస్తున్నట్లు దిశ డైలీ కథనం పేర్కొంది. దశాబ్దాల అనుభవం తర్వాత విశ్రాంతి తీసుకోవడంతోపాటు, తమ స్థానాల్లో కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. అయితే, ఈ నిర్ణయాలపై సంబంధిత నేతల నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు.

**కుమారుల వైపు చూపు..**

ఈ నలుగురిలో ఇద్దరు మంత్రులు తమ కుమారులను రాజకీయ వారసులుగా ముందుకు తీసుకురావాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మూడు తరాల ముఖ్యమంత్రుల ప్రభుత్వాల్లో పని చేసిన అనుభవమున్న ఓ నేత కుమారుడు ఇప్పటికే నియోజకవర్గ వ్యవహారాల్లో చురుగ్గా ఉన్నట్లు కథనం వెల్లడించింది. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసిన మరో నాయకుడి కుమారుడు కూడా స్థానిక కార్యక్రమాల నిర్వహణలో భాగస్వామ్యమవుతున్నట్లు పేర్కొంది.



**విశ్రాంతి వైపు అడుగులు..**

ప్రభుత్వంలో కీలక శాఖను నిర్వహిస్తున్న మరో మంత్రి రాజకీయాలకు వీడ్కోలు పలికి, సముద్ర తీర ప్రాంతంలో ప్రశాంతంగా జీవించాలని సన్నిహితుల వద్ద చెబుతున్నట్లు కథనం తెలిపింది. అయితే, ఇది తుది నిర్ణయమా? ప్రస్తుత పరిస్థితులపై ఆయన వ్యక్తిగత ఆలోచనా? అన్నది స్పష్టంగా తెలియరాలేదు.

**కుమార్తెకు అసెంబ్లీ లక్ష్యం..**

అధిష్ఠానానికి సన్నిహితంగా ఉండే మరో సీనియర్ నేత తన కుమార్తెను వచ్చే ఎన్నికల్లో శాసనసభకు పంపాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇందుకోసం ఆమెకు స్థానికంగా పరిచయాలు పెంచుకునే అవకాశాలు కల్పిస్తూ, పార్టీ శ్రేణులతో మమేకమయ్యేలా ప్రోత్సహిస్తున్నట్లు కథనం పేర్కొంది.

### ముందస్తు కసరత్తు..

ముగ్గురు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం కలిగిన నలుగురు మంత్రులు దక్షిణ తెలంగాణకు చెందినవారని కథనం తెలిపింది. నియోజకవర్గాల పునర్విభజన, రిజర్వేషన్లలో మార్పులు సంభవించినా కుటుంబ సభ్యుల రాజకీయ ప్రవేశానికి ఇబ్బందులు రాకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ అంశాలపై తుది నిర్ణయాలు వెలువడాల్సి ఉంది.

### వారసత్వ రాజకీయాలకు రంగం సిద్ధం..

**సీనియర్ నేతలు పోటీ నుంచి తప్పుకుంటారన్న ప్రచారం, వారి కుటుంబ సభ్యులకు అవకాశాలు దక్కవచ్చన్న అంచనాలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు దారితీస్తున్నాయి. అయినప్పటికీ, అభ్యర్థుల ఎంపికపై పార్టీ అధిష్ఠానం నిర్ణయమే కీలకం కానుంది. ప్రస్తుతానికి ఈ పరిణామాలు ప్రచార స్థాయిలోనే ఉన్నందున, వచ్చే ఎన్నికల నాటికి ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో వేచి చూడాలి.**



ముదిరాజ్ నాయకులకు మరిన్ని
## అవకాశాలు కల్పిస్తాం
హామీపండుగ సాయన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాల ఏర్పాటుకు హామీ
2

**వచ్చే కేబినెట్‌లో కులగణన లెక్కలపై చర్చ**

**వివరాలు నమోదు కానివారు ప్రభుత్వానికి తెలియజేయాలని సూచన**

**ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చే అంశాన్ని పరిశీలిస్తామని హామీ**

బీసీ కులగణనలో తమ వివరాలు నమోదు కాలేదని భావించే వారు ముందుకొస్తే లెక్కలను సరిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అవసరమైతే బీసీ జనాభా లెక్కలను సవరించి, జాబితాలోకి రాని వారిని చేర్చుతామని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు సామాజిక న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు. వందేళ్లలో ఎవరూ చేయని సాహసం తమ ప్రభుత్వం చేసిందని, ఏడాదిలోనే కులగణన పూర్తి చేసి తొలిసారిగా బీసీల జనాభా లెక్కలను తేల్చామని అన్నారు.

**-హైదరాబాద్, అక్టోబర్ 22 (సింగిడి)**

## టీడీఆర్ పోర్టల్‌లో
2
# ఆధార్ అథెంటికేషన్

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**టీడీఆర్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఆధార్ వినియోగానికి తెలంగాణ ప్రభుత్వం ఆమోదం..**

**మోసాలు, డూప్లికేట్ రిజిస్ట్రేషన్ల నివారణే ప్రధాన లక్ష్యమని వెల్లడి**

రాబోయే 30 ఏళ్ల వరకు కాంగ్రెస్
## అధికారంలోకి వచ్చే అవకాశమే లేదు
కేంద్ర హోం మంత్రి అమిత్ షా




రాబోయే 30 ఏళ్ల వరకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నిరసనల వల్ల రాహుల్ గాంధీ సాధించేది ఏమీ ఉండదని పేర్కొన్నారు. న్యూఢిల్లీలో నిర్వహించిన యమునా నది పునరుద్ధరణ ప్రాజెక్టుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీకి చెందిన సామాన్య బూత్ స్థాయి కార్యకర్త నుంచి ప్రధాని నరేంద్ర మోదీ వరకు అందరూ నిరంతరం ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. 'ఓట్ చోరీ' ఆరోపణల ముసుగులో రాహుల్ గాంధీ, ఆయన అనుచరులు దేశంలో ఉన్న అక్రమ చొరబాటుదారులను కాపాడేందుకు, వారి ఓటు హక్కును పరిరక్షించేందుకు ప్రయత్నిస్తున్నారని దేశ ప్రజలంతా గ్రహించారని విమర్శించారు.
2

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22 (సింగిడి)**

# తేలిన భారతి బండారం

### పెద్ద ఎత్తున బియ్యం మాయం... తనిఖీలో బట్టబయలు



పట్టుబడ్డ లారీ భారతికి గోతి తీసింది. దానితీగలాగితే అసలు డొంక కదిలింది.ఈ నెల 21 న రంగారెడ్డి జిల్లా మంగళిపల్లిలో పట్టుబడిన రైస్ ఆధారంతో అధికారులు తదుపరి తనిఖీలు చేపట్టారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట, భూంపల్లి మండల పరిధిలోని భారతీ ఇండస్ట్రీలో గురువారం విజిలెన్స్, ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు సి ఐ అజయ్ బాబు నేతృత్వంలో తనిఖీలు చేశారు. 42,784,79 క్వింటాళ్ల బియ్యం, లక్షా 6వేల962 రైస్ బ్యాగులు తక్కువ వచ్చినట్లు సి ఐ ఈ సందర్భంగా తెలిపారు. పంచనామా చేసి నివేదిక ఉన్న తాధికారులకు అందజేస్తామని,కుంభకోణానికి పాల్పడిన యాజమాన్యం పై చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు.ఈ తనిఖీల్లో ఎన్ఫోర్స్ మెంట్ ఎస్సై సాంబశివరావు, పి సి లు శివకుమార్, సంతోష్,సుధాకర్ తో పాటు డి టి లు రాజిరెడ్డి, అసిఫ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**(సిద్ధిపేట -సింగిడి)**

గడ్డం పెంచితే కేటీఆర్
## ముఖ్యమంత్రి కాలేరు

**ఎంపీ అర్వింద్ వ్యంగ్యాస్త్రాలు**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రహస్య పొత్తు చర్చలు జరుగుతున్నాయని ఆరోపణ**

**తెలంగాణలో కాషాయ సునామీ ఖాయం**



నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గడ్డం పెంచుకుంటే ముఖ్యమంత్రి అవుతారని ఎవరో చెప్పడం వల్లే కేటీఆర్ ఆ పని చేస్తున్నారని, అయితే ఆయన గడ్డం పెరుగుతుందే తప్ప సీఎం మాత్రం కాలేరని ఎద్దేవా చేశారు.

**హైదరాబాద్, (సింగిడి)**

2

# అట్టహాసంగా అలయ్ బలయ్

### నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ వేడుకలు

**మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆయన కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం**
2

**'నషా ముక్త్ భారత్' థీమ్‌తో ఈ ఏడాది వేడుకల నిర్వహణ**

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక ప్రదర్శనలు**



హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏటా నిర్వహించే 'అలయ్ బలయ్' సాంస్కృతిక కార్యక్రమం ఈరోజు అట్టహాసంగా ప్రారంభమైంది. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆయన కుమార్తె బండారు విజయలక్ష్మి ల నేతృత్వంలో ఈ వేడుకలు జరుగుతున్నాయి. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను చాటి చెబుతూ, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.

**హైదరాబాద్, అక్టోబర్ 22 (సింగిడి)**



# చంద్రబాబుతో పవన్ భేటీ

**బాబు నివాసానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**
2

**స్థానిక ఎన్నికలపై చర్చ**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ చోటు చేసుకుంటున్న పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలకంగా చర్చించారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టు ఆదేశాలు, ఎన్నికల వాయిదా నేపథ్యంలో తాజా పరిస్థితులు, కూటమి పార్టీల్లో రెబల్ అభ్యర్థుల వ్యవహారంపై ఇరువురు నేతలు సమాలోచనలు జరిపినట్లు సమాచారం.

**అమరావతి, అక్టోబర్ 22 (సింగిడి)**

సీఎం చంద్రబాబు అధ్యక్షతన
## 22వ ఎస్ఐపీబీ సమావేశం
2

## విద్యుత్ సరఫరాపై ఎల్‌నినో ఎఫెక్ట్ లేకుండా చూస్తాం: భట్టి

**విద్యుత్ కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం**
2



జనరల్ న్యూస్ | సింగిడి



### ముదిరాజ్ నాయకులకు మరిన్ని
## అవకాశాలు కల్పిస్తాం

ఏ కులం వారైనా తమ జనాభా తక్కువగా నమోదైందని భావిస్తే సంబంధిత వివరాలు అందించాలని సూచించారు. వచ్చే కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి లెక్కలను మరింత పక్కాగా చేస్తామని వెల్లడించారు. తనకు అవకాశం ఉంటే తన కుర్చీ చుట్టూ బలహీనవర్గాలను కూర్చోబెట్టుకోవాలన్నదే తన ఆలోచన అని రేవంత్ రెడ్డి అన్నారు. ముదిరాజ్‌లను ప్రస్తుతం బీసీ-డీ జాబితా నుంచి బీసీ-ఏలోకి మార్చాలన్న డిమాండ్‌పైనా సీఎం స్పందించారు. ఈ అంశంపై ముదిరాజ్ నాయకులు న్యాయ నిపుణులను సంప్రదించి, ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. గంగపుత్రుల్లో ఉన్న అపోహలను కూడా తెలుసుకోవాలని అన్నారు.

## గడ్డం పెంచితే కేటీఆర్ ముఖ్యమంత్రి కాలేరు

2028 ఎన్నికల్లో తెలంగాణలో కాషాయ సునామీ ఖాయమని, బీజేపీ ఒంటరిగానే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరినొకరు కాపాడుకుంటున్నాయని, ఈ రెండు పార్టీల మధ్య పొత్తు కోసం తెరవెనుక చర్చలు జరుగుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఈ పొత్తుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కరే అడ్డంకిగా ఉన్నారని, ఆయనపై కాంగ్రెస్ అధిష్ఠానం అసంతృప్తితో ఉందని అన్నారు. బీఆర్ఎస్‌తో కుమ్మక్కై రేవంత్‌ను సీఎం పదవి నుంచి తొలగించేందుకు అధిష్ఠానం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ సైలెంట్‌గా ఉందన్న ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. రాజకీయ తుపాను సృష్టించేందుకు తెరవెనుక పనులు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో కాంగ్రెస్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా గడ్డం పెంచారని, ఆయన గడ్డం పెరిగింది కానీ కాంగ్రెస్ పార్టీ ఎదగలేకపోయిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసే పరిస్థితి లేదని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఎవరితోనూ పొత్తు పెట్టుకోకుండానే విజయం సాధిస్తుందని అర్వింద్ స్పష్టం చేశారు.

## అట్టహాసంగా అలయ్ బలయ్

రాత్రి ఏటా దసరా తర్వాత కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ కార్యక్రమంలో తెలంగాణ జానపద కళారూపాలను ప్రదర్శిస్తున్నారు. బతుకమ్మ, బోనాలు, డప్పు, గుస్సాడీ, కోలాటం వంటి సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది 'నషా ముక్త్ భారత్' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే దీని ప్రధాన లక్ష్యం. వచ్చిన అతిథుల కోసం తెలంగాణ సంప్రదాయ వంటకాలతో విందు ఏర్పాటు చేస్తున్నారు. 2005లో దత్తాత్రేయ ప్రారంభించిన ఈ అలయ్ బలయ్, తెలంగాణ వారసత్వాన్ని జరుపుకొనే ఒక ప్రముఖ సామాజిక-సాంస్కృతిక వేదికగా గుర్తింపు పొందింది.

## చంద్రబాబుతో పవన్ భేటీ

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి నెలకొన్న పరిస్థితులపైనా చర్చించినట్లు తెలిసింది. తాజా పరిణామాలపై ఆరా: పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల తుది జాబితా విడుదలను నిలిపివేయాలంటూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియలో చోటుచేసుకున్న మార్పులు, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం. ఎన్నికల సంఘం తదుపరి నిర్ణయం, ఎన్నికల నిర్వహణకు సంబంధించి అనుసరించాల్సిన విధానంపైనా చర్చించినట్లు తెలుస్తోంది.
రెబల్స్ వ్యవహారంపైనా చర్చ: స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య సమన్వయం, అభ్యర్థుల ఎంపికతో పాటు రెబల్ అభ్యర్థుల పోటీ అంశం కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయావకాశాలు, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం, ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఎదురవుతున్న సమస్యలపై ఇరువురు నేతలు మాట్లాడుకున్నట్లు తెలిసింది. అయితే సమావేశంలో చర్చించిన అంశాలపై అధికారిక ప్రకటన వెలువడలేదు.
ఒంటరిగా వచ్చిన పవన్: గురువారం సీఎం చంద్రబాబు నివాసానికి పవన్ కల్యాణ్ వెళ్లారు. ఎలాంటి భద్రతా సిబ్బంది, కాన్వాయ్ లేకుండా ఒంటరిగా వచ్చిన ఆయన ముఖ్యమంత్రితో కొద్దిసేపు సమావేశమయ్యారు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న తరుణంలో ఈ భేటీ రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది.

### 'బ్రహ్మోస్'కు ప్రపంచవ్యాప్తంగా
## భారీ డిమాండ్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22 (సింగిడి)**

భారత్ సైనిక ఎగుమతుల్లో 'బ్రహ్మోస్' సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి అగ్రభాగాన నిలుస్తోందని బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఎండీ, సీఈఓ డాక్టర్ జైతీర్థ్ జోషి వెల్లడించారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో యుద్ధరంగంలో తిరుగులేని సత్తా చాటిన తర్వాత ప్రపంచ దేశాల నుంచి బ్రహ్మోస్‌కు భారీ డిమాండ్ ఏర్పడిందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో 1,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించేలా బ్రహ్మోస్ పరిధిని విస్తరిస్తున్నట్లు ప్రకటించారు. 2022లో ఫిలిప్పీన్స్‌తో కుదిరిన తొలి చారిత్రక ఒప్పందంతో మొదలైన ప్రస్థానం ఆపరేషన్ సిందూర్ తర్వాత మరింత వేగం పుంజుకుందని బ్రహ్మోస్ సీఈఓ డాక్టర్ జైతీర్థ్ జోషి తెలిపారు. ఈ ఏడాది ఆగ్నేయాసియాలోని మరో రెండు దేశాలు ఇండోనేషియా, వియత్నాంలతోనూ ఒప్పందాలు కుదిరాయని, వీటితో బ్రహ్మోస్ ఎగుమతులు 600 మిలియన్ డాలర్లు దాటనున్నాయని వెల్లడించారు.

**2027-28 నాటికి 'బ్రహ్మోస్ నెక్స్ట్ జనరేషన్' తొలి నమూనా సిద్ధం**

భవిష్యత్ ప్రాజెక్టుల్లో భాగంగా భారత్‌కు చెందిన DRDO, రష్యా సంస్థ సంయుక్తంగా 'బ్రహ్మోస్-నెక్స్ట్ జనరేషన్ క్షిపణిని అభివృద్ధి చేస్తున్నాయి. పరిమాణంలో చిన్నదిగా, తక్కువ బరువుతో, శత్రు రాడార్లకు చిక్కకుండా ఉండే ఈ అధునాతన క్షిపణి తొలి నమూనా 2027-28 నాటికి సిద్ధమవుతుందని జోషి వెల్లడించారు. ఇది భారత వైమానిక దళ స్ట్రైక్ సామర్థ్యాన్ని మరింత పెంచనుంది. దీంతోపాటు తొలుత 290 కిలోమీటర్లుగా ఉన్న బ్రహ్మోస్ పరిధిని భవిష్యత్తులో 1,500 కిలోమీటర్లకు పెంచే బృహత్తర ప్రాజెక్టు కూడా ప్రణాళికా దశలో ఉందని తెలిపారు. "ప్రపంచం ఎల్లప్పుడూ బ్రహ్మోస్‌ను ఆశ్చర్యంతో, అద్భుతంతో చూస్తూ వచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత బ్రహ్మోస్ క్షిపణి నేటి సంక్లిష్టమైన, అధిక తీవ్రత గల యుద్ధానికి ఒక అత్యంత అభివృద్ధి చెందిన, శక్తివంతమైన వ్యవస్థ అని నిరూపించుకుంది. భారతదేశపు సాటిలేని 'ఫస్ట్ స్ట్రైక్' ఆయుధంగా, బ్రహ్మోస్ తన సామర్థ్యంలో అత్యంత ప్రాణాంతకమైన ఆయుధంగా తన శక్తిని, ఆధిపత్యాన్ని చూపించింది. మేము 2027 లేదా 2028 నాటికి బ్రహ్మోస్-నెక్స్ట్ జనరేషన్ క్షిపణి మొదటి నమూనాను అభివృద్ధి చేయాలని ఆశిస్తున్నాం. ఈ కొత్త వ్యవస్థలో స్వదేశీ పరిజ్ఞానం అధికంగా ఉండటంతో పాటు అనేక కొత్త సాంకేతికతలు ఉంటాయి. కాబట్టి, మేము విస్తృతమైన పరిశోధన, అభివృద్ధి (R&D) పనులను చేపట్టాల్సి ఉంది. మేము మా ప్రణాళికలను రూపొందించుకుని ఆ దిశగా స్థిరంగా ముందుకు సాగుతున్నాం. ప్రస్తుతానికి ఇది అభివృద్ధి దశలో ఉంది. మేము దశలవారీగా దీని సామర్థ్య విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టాం. భూమి, సముద్రం, గాలి నుంచి నిర్వహించిన పరీక్షల్లో ఈ క్షిపణి తన ప్రారంభ 290 కిలోమీటర్ల స్ట్రైక్ పరిధిని అధిగమించి, తన సుదూర సామర్థ్యాలను మెరుగుపరుచుకుంది. 1,500 కిలోమీటర్ల రేంజ్ అనేది మా భవిష్యత్ రోడ్‌మ్యాప్‌లో ఒక భాగం. క్షిపణి వ్యవస్థలో మరింత అధునీకరణ కోసం మా జాయింట్ వెంచర్ భాగస్వామితో చర్చలు జరుపుతున్నాం" అని డాక్టర్ జోషి అన్నారు.

# టీడీఆర్ పోర్టల్‌లో ఆధార్ అథెంటికేషన్

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. టీడీఆర్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఆధార్ వినియోగానికి తెలంగాణ ప్రభుత్వం ఆమోదం




**హైదరాబాద్, అక్టోబర్ 22 (సింగిడి)**

తెలంగాణ రాష్ట్రంలో ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) ప్రక్రియను మరింత పారదర్శకంగా, సురక్షితంగా మార్చేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టీడీఆర్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఆధార్ ఆధారిత అథెంటికేషన్ ప్రక్రియను ప్రవేశపెడుతూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లావాదేవీలలో జరిగే మోసాలు, నకిలీ రిజిస్ట్రేషన్లు, అనధికారిక లాగిన్‌ల వంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశం. నూతన విధానం ప్రకారం, ఆస్తి యజమానులు, బిల్డర్లు, డెవలపర్లు టీడీఆర్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, లాగిన్, దరఖాస్తుల సమర్పణ వంటి సేవలకు ఆధార్ ధ్రువీకరణను వినియోగించుకోవచ్చు. దీనివల్ల ఆస్తుల వివరాలను డేటాబేస్‌తో అనుసంధానం చేయడం సులభతరం కానుంది. కేవలం వినియోగదారులకే కాకుండా, డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డీటీసీపీ), గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారుల పరిపాలనాపరమైన లావాదేవీలకు కూడా ఆధార్ అథెంటికేషన్ వర్తించనుంది. దీనివల్ల రికార్డుల కచ్చితత్వం మెరుగుపడటంతో పాటు, మొత్తం ప్రక్రియలో జవాబుదారీతనం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. కాగా, టీడీఆర్ ప్రక్రియలో ఆధార్ వినియోగాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేయలేదు. ఇది పూర్తిగా స్వచ్ఛందమని ఉత్తర్వులలో స్పష్టం చేసింది. ఆధార్ కార్డుదారుల ముందస్తు అనుమతితోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా ఆధార్‌ను వినియోగించడానికి ఇష్టపడకపోయినా లేదా సాంకేతిక కారణాల వల్ల ఉపయోగించలేకపోయినా, వారికి ఎలాంటి సేవలను నిరాకరించబోమని ప్రభుత్వం వెల్లడించింది. అటువంటి సందర్భాల్లో పాస్‌పోర్ట్, ఓటర్ ఐడీ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్ లేదా ప్రభుత్వం జారీ చేసిన ఇతర ఫోటో గుర్తింపు కార్డులను ప్రత్యామ్నాయ ధ్రువీకరణ పత్రాలుగా సమర్పించవచ్చు. ఆధార్ చట్టం, సంబంధిత నిబంధనలకు లోబడే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పురపాలక శాఖ తెలిపింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియాతో సంప్రదింపులు జరిపిన అనంతరం ఈ విధానానికి ఆమోదం తెలిపినట్లు ప్రభుత్వం పేర్కొంది.

## రాబోయే 30 ఏళ్ల వరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదు

కోర్టు తీర్పులు తమకు అనుకూలంగా వస్తే న్యాయమని, వ్యతిరేకంగా వస్తే న్యాయ వ్యవస్థనే ప్రశ్నించడం రాహుల్ గాంధీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. గత 30 ఏళ్లలో ఢిల్లీని పాలించిన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు యమునా నదిని మురుగుకు నిలయంగా మార్చేశాయని, రోజూ వేల టన్నుల వ్యర్థాలను నదిలోకి వదిలిపెట్టాయని ఆరోపించారు. ప్రస్తుతం ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని బీజేపీ ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తూ 2029 నాటికి యమునా నదిని సంపూర్ణంగా ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. పంజాబ్‌లో ఆప్ పాలనలో మాదకద్రవ్యాల వ్యాపారం విపరీతంగా పెరిగిపోయిందని.. 2029 నాటికి అక్కడ డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేస్తామని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించడానికి గత ప్రభుత్వం ఏమీ చేయలేదని, కేవలం ఆందోళనలు, నిరసనల ద్వారానే రాజకీయాలు చేసిందని షా విమర్శించారు. కానీ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం భారీ ప్రక్షాళన చేపట్టామని అన్నారు. రాజధానిలో పేరుకుపోయిన చెత్త డంపింగ్ ప్రదేశాలను ఖాళీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని షా గుర్తు చేశారు. "ఢిల్లీలో మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటి నెలలోనే మోదీ ఒక కీలక సమావేశాన్ని నిర్వహించారు. యమునా నది శుద్ధికి సంబంధించిన తన దార్శనికతను ఆయన ఢిల్లీ ప్రభుత్వానికి, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సమర్పించారు. ఇంత తక్కువ వ్యవధిలోనే, ఈ లక్ష్య సాధన దిశగా మనం ఇప్పటికే 40 శాతానికి పైగా ప్రయాణాన్ని పూర్తి చేశాం. మురుగునీటి శుద్ధి, తాగునీటికి సంబంధించిన వివిధ కార్యక్రమాలను కూడా కలిగి ఉన్న రూ.9,000 కోట్లకు పైగా విలువైన ఈ ప్రాజెక్టులు, ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఇతర అధికారుల కృషి ఫలితంగా ఈ రోజు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కొత్తగా ప్రారంభించిన కార్యక్రమాలు నది సమగ్ర పునరుజ్జీవానికి వెన్నెముకగా నిలుస్తాయి. అలాగే నగర తాగునీటి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తాయి" అని షా నొక్కి చెప్పారు.
అంతకుముందు, నక్కలిజాన్ని రూపుమాపినట్లే దేశం నుంచి మాదకద్రవ్యాల మహమ్మారిని కూడా తరిమేస్తామని అమిత్‌షా స్పష్టం చేశారు. 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను మాదకద్రవ్యాల రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నొక్కిచెప్పారు. అన్ని రాష్ట్రాల పోలీసులు కలసికట్టుగా, రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదక ద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని అన్నారు.

## తెలంగాణలో ప్రధాని మోదీ పర్యటన

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22 (సింగిడి)**

తెలంగాణలో ప్రధాని మోదీ పర్యటన డిసెంబర్ నెలలో ఉంటుందని రాష్ట్ర బీజేపీ స్పష్టం చేసింది. వరంగల్‌లో రైల్వే మ్యాన్ ఫ్యాక్చరింగ్ సెంటర్, కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌ను జాతికి అంకితం చేయనున్నట్లు సమాచారం. ఇదే క్రమంలో నవంబర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటిస్తారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. మొత్తానికి పశ్చిమ బెంగాల్ తర్వాత బీజేపీ తెలంగాణపై ఫోకస్ చేసినట్లుగా కనిపిస్తోంది.

**బీజేపీ ముఖ్య నేతల సమావేశం**

హైదరాబాద్‌లోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో రామచందర్‌రావు అధ్యక్షతన ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్ రావులు పాల్గొన్నారు. బీజేపీ ముఖ్యనేతలు, వివిధ మోర్చాల అధ్యక్షులు, ఇతర నేతలు కూడా ఉన్నారు.

**హైదరాబాద్‌లో భారీ ఎత్తున బీజేపీ ర్యాలీ**

ముఖ్యనేతల సమావేశంలో బీజేపీ కీలక నిర్ణయాలు



తీసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెలంగాణ బీజేపీ నవంబర్ 1న హైదరాబాద్‌లో భారీ ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టనుంది. సర్‌పై కాంగ్రెస్, కాక్రోచ్ జనతా పార్టీలు చేస్తున్న రాద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీ వివిధ కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ రెండు పార్టీలకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో భారతీయ జనతా పార్టీ పాదయాత్ర చేయనున్నట్లు వెల్లడించింది. "ప్రజాస్వామ్యాన్ని రక్షించండి, గుంపు సామ్యాన్ని ఓడించండి" అంటూ తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్‌రావు పిలుపునిచ్చారు. దేశాన్ని బీజేపీ మాత్రమే రక్షిస్తుందనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.

**కొండారెడ్డిపల్లిలో ఎన్ని ఓట్లు పోయాయి?**

ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న రాహుల్ గాంధీ తెలంగాణలో జరుగుతున్న అరెస్టులపై సమాధానం చెప్పాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణలో బీజేపీ నేతలు నిరసన వ్యక్తం చేస్తామనగానే వెంటనే అరెస్టులు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సర్ ప్రక్రియలో కొండారెడ్డిపల్లిలో ఎన్ని ఓట్లు పోయాయో వాళ్లను వెంకటేశ్వర స్వామి గుడికి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో ఓట్లు తగ్గడానికి కారణం సొంత గ్రామాల్లోనే ఓటు ఉండాలనుకుంటున్నారని తెలిపారు. బీసీల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గంలో బీసీల జనాభాకు అనుగుణంగా 56 శాతం మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



### 2028లో తెలంగాణలో
## కాషాయ సునామీ ఖాయం

2028 ఎన్నికల్లో తెలంగాణలో కాషాయ సునామీ ఖాయమని, బీజేపీ ఒంటరిగానే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరినొకరు కాపాడుకుంటున్నాయని, ఈ రెండు పార్టీల మధ్య పొత్తు కోసం తెరవెనుక చర్చలు జరుగుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఈ పొత్తుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కరే అడ్డంకిగా ఉన్నారని, ఆయనపై కాంగ్రెస్ అధిష్ఠానం అసంతృప్తితో ఉందని అన్నారు. బీఆర్ఎస్‌తో కుమ్మక్కై రేవంత్‌ను సీఎం పదవి నుంచి తొలగించేందుకు అధిష్ఠానం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ సైలెంట్‌గా ఉందన్న ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. రాజకీయ తుపాను సృష్టించేందుకు తెరవెనుక పనులు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో కాంగ్రెస్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా గడ్డం పెంచారని, ఆయన గడ్డం పెరిగింది కానీ కాంగ్రెస్ పార్టీ ఎదగలేకపోయిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసే పరిస్థితి లేదని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఎవరితోనూ పొత్తు పెట్టుకోకుండానే విజయం సాధిస్తుందని అర్వింద్ స్పష్టం చేశారు.

# సీఎం చంద్రబాబు అధ్యక్షతన 22వ ఎస్ఐపీబీ సమావేశం

**గత ఒప్పందాలను ఉత్పత్తి దశకు తేవాలని సీఎం ఆదేశం**

**రాష్ట్రంలో సెమీకండక్టర్ల తయారీ ఎకోసిస్టమ్‌పై దృష్టి**

**714 ఒప్పందాల్లో 519 ప్రాజెక్టులు ప్రారంభమైనట్లు వెల్లడి**

**పోర్టులు, ఎయిర్‌పోర్టుల అనుసంధానంపై సీఎం దిశానిర్దేశం**

**అమరావతి, అక్టోబర్ 22 (సింగిడి)**

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) 22వ సమావేశం జరిగింది. గతంలో కుదిరిన ఒప్పందాలను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా, వాటిని పెట్టుబడులుగా మార్చి ఉత్పత్తి ప్రారంభించడంపై దృష్టి సారించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, పీ నారాయణ, కందుల దుర్గేశ్ వర్చువల్ పద్ధతిలో హాజరయ్యారు. పరిశ్రమలు, ఇంధనం, పర్యాటకం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి కీలక రంగాల్లో వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలపై బోర్డు చర్చించింది. గత ప్రభుత్వ హయాంలో కుదుర్చుకున్న 714 ఒప్పందాలకు గాను, 519 ప్రాజెక్టులకు సంబంధించి కార్యాచరణ మొదలైందని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఆంధ్రప్ర దేశ్‌లో సెమీకండక్టర్ల తయారీకి అవసర మైన ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. దీంతో పాటు పోర్టులు, విమానాశ్రయాలు, రోడ్లు, రైల్వే కనెక్టివిటీని మెరుగుపరచడం ద్వారా రాష్ట్రంలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాలను అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. కొత్త పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేయాలని స్పష్టం చేశారు.



# విద్యుత్ సరఫరాపై ఎల్‌నినో ఎఫెక్ట్ లేకుండా చూస్తాం

**హైదరాబాద్, న్యూఢిల్లీ, అక్టోబర్ 22 (సింగిడి)**

ఎల్‌నినో ప్రభావంతో జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గే అవకాశం, రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ పెరిగే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో విద్యుత్ కొరత తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. రానున్న రబీ, వేసవి సీజన్లలో వ్యవసాయ, గృహ విద్యుత్ అవసరాలను సమర్థంగా తీర్చేందుకు థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని రోజుకు 140 మిలియన్ యూనిట్లకు పెంచేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, బకాయిల అంశాలపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రోజువారీ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సగటున 91 మిలియన్ యూనిట్లకు చేరిందని, ఇటీవల ఒక్కరోజులో 118 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి నమోదైందని అధికారులు వివరించారు. ఈ స్థాయి నుంచి ఉత్పత్తిని మరింత పెంచి రోజుకు 140 మిలియన్ యూనిట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని రెండు యూనిట్లకు బొగ్గు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కోల్ ఇండియా లిమిటెడ్ నుంచి ప్రత్యామ్నాయ బొగ్గు సరఫరా అనుసంధానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మార్గం ద్వారా బొగ్గు సరఫరా



నవంబర్ నుంచి ప్రారంభం అవుతుందని వెల్లడించారు. విద్యుత్ ఉత్పత్తి పెంపులో భాగంగా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కేంద్రంలోని 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు యూనిట్లు ఇప్పటికే విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయని... ఐదో యూనిట్‌ను ఈ నెల 20న గ్రిడ్‌కు అనుసంధానించామని, మిగిలిన సాంకేతిక, నిర్వహణపరమైన సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, ఐదో యూనిట్‌ను పూర్తిస్థాయి వాణిజ్య కార్యకలాపాల్లోకి తీసుకువస్తున్నామని అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. టీజీజెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాల రోజు వారీ సగటు ఉత్పత్తి గత ఏడాది సుమారు 76.46 మిలియన్ యూనిట్లు ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ 21 నాటికి 90.97 మిలియన్ యూనిట్లకు చేరిందన్నారు. అక్టోబర్ 16న ఒక్కరోజులో 118 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగిందని అధికారులు తెలిపారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లోని అన్ని యూనిట్లు గరిష్ఠ సామర్థ్యంతో పనిచేసేలా చూడాలని, ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌ను పెంచాలని, ఉత్పత్తిని రోజువారీ సమీక్షిస్తూ లక్ష్య సాధన దిశగా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

**ఖాయిలా పరిశ్రమల విద్యుత్ బకాయిల చెల్లింపులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్**

తెలంగాణ రాష్ట్రంలో మూతపడిన పరిశ్రమలకు పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిల చెల్లింపుల విషయంలో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ విధానం ద్వారా బకాయిల చెల్లింపును సులభతరం చేసి, వినియోగదారులకు ప్రయోజనం కలిగించేలా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. మూతపడిన పరిశ్రమల యాజమాన్యాలతో సమన్వయం చేసుకొని, విద్యుత్ బకాయిల పరిష్కారానికి అందుబాటులో ఉన్న అవకాశాలు, నిబంధనలపై అవగాహన కల్పించాలని డిస్కంల సీఎండీలను డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ విధానం ద్వారా అర్హత కలిగిన పరిశ్రమలకు బకాయిల చెల్లింపుల్లో కొంతమేర వెసులుబాటు లభించడంతో పాటు, విద్యుత్ పంపిణీ సంస్థలకు దీర్ఘకాలిక బకాయిల వసూళ్లకు అవకాశం కలుగుతుందన్నారు. అలాగే సింగరేణి, జెన్‌కో, ట్రాన్స్

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత
- కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22(సింగిడి):** వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ పర్యవేక్షణలో, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ కామెమోరేషన్ డే ) సందర్భంగా బుధవారం వికారాబాద్ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ దీపక్ తివారీ, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు చేరుకున్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, ఐపీఎస్ ని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా స్వాగతం పలికి వేదిక వద్దకు తీసుకెళ్లారు. పరేడ్ కమాండర్ ఆదేశాల మేరకు అమరవీరుల స్మారక పుస్తకాన్ని తీసుకువచ్చిన బృందం ఆ పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పుస్తకాన్ని జిల్లా ఎస్పీ , తదుపరి అదనపు ఎస్పీ (అడ్మిన్) కి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, ఐఏఎస్ మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాలు దేశ భద్రతకు, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి గొప్ప చారిత్రక నేపథ్యం ఉందని తెలిపారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దేశ సరిహద్దులను కాపాడుతున్న సమయంలో చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. పోలీస్ యూనిఫాం అనేది కేవలం అధికారానికి చిహ్నం మాత్రమే కాదని, అమాయకులను రక్షించడం, చట్టాన్ని గౌరవించడం, రాజ్యాంగ విలువలను కాపాడటం, ప్రమాదాలను ఎదుర్కొంటూ ప్రజలకు భద్రత కల్పించడం వంటి గొప్ప బాధ్యతలకు ప్రతీక అని కలెక్టర్ అన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదం ఎదురైనా, ప్రజల రక్షణే ప్రధాన లక్ష్యంగా పోలీసులు నిరంతరం సేవలందిస్తున్నారని కొనియాడారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన రణధీర్ ప్రసాద్ వర్మ, కే. ఎస్. వ్యాస్, అజయ్ కుమార్ సింగ్, సి. ఉమేష్ చంద్ర, బినోద్ కుమార్ చౌబే వంటి పోలీస్ అధికారుల సేవలను కలెక్టర్ స్మరించుకున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల కుటుంబాలకు సమాజం, ప్రభుత్వం నిరంతరం అండగా నిలవాలని, వారి త్యాగాలను ఎప్పటికీ మరచిపోకూడదని పేర్కొన్నారు. అమరవీరులు మన మధ్య లేకపోయినా, ప్రజలకు సేవ చేయాలనే వారి స్ఫూర్తి ప్రతి పోలీస్ అధికారిలో సజీవంగా ఉంటుందని అన్నారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందికి అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజని పేర్కొన్నారు. దేశ భద్రత, ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. అమరవీరుల త్యాగాలు పోలీస్ శాఖకు నిరంతర స్ఫూర్తి అని, ప్రతి పోలీస్ అధికారి వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సానుభూతితో విని, చట్ట పరిధిలో న్యాయం అందించేందుకు కృషి చేయాలని అన్నారు.

పోలీస్ అమరవీరుల కుటుంబాల త్యాగాలను కూడా సమాజం ఎప్పటికీ గుర్తుంచుకోవాలని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే ప్రమాదాలను ధైర్యంగా ఎదుర్కొంటూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడమే నిజమైన పోలీసింగ్ అని తెలిపారు. అమరవీరుల త్యాగం వృథా కాకుండా, వారు ఆశించిన సురక్షితమైన, ప్రశాంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) శ రాజేశ్ మీనా 01-09-2025 నుంచి 31-08-2026 వరకు విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. తదుపరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది అమరవీరుల స్మారక స్థూపం వద్దకు చేరుకుని పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలను ప్రకటించారు. పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమంలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బందికి నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలను వారి ప్రతిభను అభినందించారు. ఎస్ఐలు మరియు అంతకంటే పైస్థాయి అధికారులు, సివిల్, ఏఆర్ విభాగాల్లో మొదటి స్థానం డబ్ల్యూఎస్ఐపీ మీనాక్షి, కోట్‌పల్లి పోలీస్ స్టేషన్. ద్వితీయ స్థానం ఎస్ఐపీ ఎం. ప్రశాంత్ వర్మన్, పెద్దేముల్ పోలీస్ స్టేషన్, తృతీయ స్థానం, ఎస్ఐపీ బి. మోహన కృష్ణ, పరిగి పోలీస్ స్టేషన్. కానిస్టేబుళ్ల నుంచి ఏఎస్ఐల స్థాయి వరకు సివిల్, ఏఆర్ విభాగాల్లో మొదటి స్థానం డబ్ల్యూపీసీ జె. ప్రత్యూష (10332), చెంగోముల్ పోలీస్ స్టేషన్. ద్వితీయ స్థానం పీసీ బి. సంతోష్ (10633), కరన్‌కోట్ పోలీస్ స్టేషన్. తృతీయ స్థానం, డబ్ల్యూపీసీ సీహెచ్. దీపిక (11138), మర్పల్లి పోలీస్ స్టేషన్. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేశ్ మీనా, డీసీఆర్‌బీ డీఎస్పీ జనయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాస్, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, తాండూరు డీఎస్పీ యాదయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, ఏఆర్ డీఎస్పీ వీరేశ్‌తో పాటు సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల అడ్డ... జవహర్ నగర్ గడ్డ

- కాలుష్యంలో ప్రపంచంలోనే 4వ స్థానం: యు ఎల్ సిఏ నివేదిక
- డంప్ యార్డ్ తరలింపే లక్ష్యంగా పాదయాత్ర
- మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



**జవహర్ నగర్, అక్టోబర్ 22(సింగిడి):** పేదలకు గరీబోళ్లకు అడ్డ... ఈ జవహర్ నగర్ గడ్డ యేనని కాలుష్య కాసారంగా ప్రపంచంలోనే నాలుగవ స్థానంలో జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ఉన్నదని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలో నెలకొని ఉన్న డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని కోరుతూ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈనెల 27 నుండి పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఉన్న గరీబోళ్ల జీవించే అడ్డ జవహర్ నగరమణి అటువంటి జవహర్ నగర్ నేడు డంపింగ్ యార్డు వలన హైదరాబాదులో నివసించే కోటి 20 లక్షల మంది ప్రజలకు 40 లక్షల మంది అతిథులకు హైదరాబాద్ చెత్త డంపింగ్ యార్డ్ వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వలన చుట్టుపక్కల ప్రాంతాలైన కీసర, దమ్మాయిగూడ, నాగారం, అహ్మద్గూడ, ఘట్కేసర్ తదితర ప్రాంతాల్లో జీవవైవిద్య సమస్యలు ఉత్పన్నమయ్యాయి పేర్కొన్నారు. ఈ డంపింగ్ యార్డ్ వలన పశుపక్షాదులు తదితర జీవుల ఉనికికే శ్రమాదకరమైందని తెలిపారు. భూగర్భ జలాలు కలుషితమైపోయాయని, జవహర్ నగర్ చుట్టుపక్కల ప్రజల జీవితం అగమ్య గోచరంగా తయారైందని, తెలిపారు. గత ఎంపీ గా పనిచేసిన రేవంత్ రెడ్డి ఈ సమస్య గురించి అప్పట్లో తీవ్రంగా ప్రతిఘటించాడని కానీ నేడు ముఖ్యమంత్రి అయ్యాక ఈ సమస్యను మరిచిపోవడం బాధాకరమన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల పరిసర ప్రాంతాలు గాలి నీరు వాయువులు కలుషితమైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను నిరసిస్తూ ఈ నెల 23వ తేదీన బాధితులతో ఈ నెల 25వ తేదీన మేధావులతో డంపింగ్ యార్డ్ సమస్యలపై సమావేశం నిర్వహించి అనంతరం పాదయాత్రను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బిజెపి పార్టీ నాయకులు కలికోట కమలాకర్, జవహర్ నగర్ బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటెల రాజేందర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 22(సింగిడి):** విజయ దశమి సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను జిల్లా బీజేపీ అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డిగతో బిజెపి రాష్ట్ర మున్సిపల్ కో కన్వీనర్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ట కుమార్, పద్మ ప్రసాద్, యాదగిరి యాదవ్, డివిజన్ అధ్యక్షులు సాయి ప్రతాప్, నరేష్ గౌడ్, పులి రాజు, వేణు, కనకయ్య తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో... పరుగులు పెడుతున్న అభివృద్ధి పనులు

జవహర్ నగర్‌లోని డివిజన్ల అభివృద్ధే ధ్యేయం

చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్



**జవహర్ నగర్, అక్టోబర్ 22(సింగిడి):** ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ ప్రాంతం... అభివృద్ధిలో పరుగులు పెడుతున్నదని, చంద్రపురి కాలనీ డివిజన్ అభివృద్ధియే ధ్యేయంగా చేస్తున్నామని చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ పూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ చంద్రపురి కాలనీ డివిజన్ వెంకటేశ్వర కాలనీలో, కాలనీ అభివృద్ధిలో భాగంగా మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ తదితర పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిలో దేశంతో పోటీ పడడం ముదావహమన్నారు. 6 గ్యారంటీ పథకాలతో తెలంగాణ అభివృద్ధి పదంలో ముందుకు దూసుకెళ్తుంది అనడంలో సందేహం లేదన్నారు. సంక్షేమ పాలనలో రాష్ట్రం ఎనలేని ప్రగతిని సాధించడం తెలంగాణకే గర్వకారణం అన్నారు. డివిజన్ లోని పార్టీ శ్రేణులతో కలిసి అభివృద్ధి పనుల్లో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు, ఉపాధ్యక్షులు చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి సామాజిక సేవకులు బూడిద వెంకటేష్, జోగి సునీత, రజిత గోపాల్, నర్ర మహేష్, భాస్కర్ గౌడ్, ఎస్ సి సెల్ అధ్యక్షుడు రాహుల్ కదం, మైనారిటీ అధ్యక్షులు ఎండి గౌస్, స్థానికులు బషీర్, షఫీ, శ్రీరామ్, నాగరాజు, ప్రవంతి, స్వామి గౌడ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 22(సింగిడి):** బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు కేపీ.వివేకానంద్ జన్మదిన వేడుకలు కొంపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, అభిమానులు, పార్టీ ముఖ్య నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను నగరంలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుండి బి ఆర్ ఎస్ పార్టీ ద్వితీయ శ్రేణి నేతలతో పాటు పార్టీ అభిమానులు, మహిళా నేతలు, మహిళా కార్యకర్తలు, వేలాదిగా తరలివచ్చి గజమాలలతో సత్కరించి, పుష్పగుచ్చాలిచ్చి శాలువాలు కప్పి భారీ కేకులు ఏర్పాటుచేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక



**మల్కాజిగిరి, అక్టోబర్ 22(సింగిడి):** విజయదశమి (దసరా) పండుగ సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లోని శ్రీరామచంద్ర ఎన్‌క్లేవ్‌లోని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జమ్మి పూజ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయదశమి (దసరా) చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు శివలింగేశ్వర్ శర్మ, ప్రభాకర్, ఆవుల రమణ, విక్రమ్ రాజ్, సాయి కుమార్, మహేష్, సంధ్య, శ్వేత, హర్షిణి పాల్గొన్నారు.

## రక్తదానం ఆపదలో ఉన్నవారికి ప్రాణదానంతో సమానం

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 22(సింగిడి):** బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ జన్మదిన వేడుకలు సందర్భంగా పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో "తలసేమియా సికిల్ సెల్ సొసైటీ సౌజన్యంతో" సుభాష్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, గుబ్బల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల సహాయార్థం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సుమారు 100 మంది రక్తదాతలను అభినందించి వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేసిన నిర్వాహకులకు, తలసేమియా సొసైటీ సభ్యులకు, రక్త దాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రతీ ఒక్కరికీ పేరు పేరున నా కృతజ్ఞతలు. ఆరోగ్యకరమైన వ్యక్తి ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల వారి ఆరోగ్యం మరింత మెరుగవడమే కాకుండా ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందించినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీ, డాక్టర్ శ్రీనివాస్, బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలి మెరుగైన చికిత్స కోసం కేటీఆర్ హామీ



**ఉప్పల్, అక్టోబర్ 22(సింగిడి):** ఎంవీఎస్ఆర్ కళాశాల ఆధ్వర్యంలో, నిర్వహించిన దాండియా కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ట్రస్ కూలిపోవడంతో పలువురు విద్యార్థులు ప్రమాదానికి గురయ్యారు. ఈ దుర్ఘటనలో ఒకరు మృతి చెందారు. నాచారం డివిజన్‌కు చెందిన విద్యార్థిని కాచం కావ్య తీవ్రంగా గాయపడింది. ఆమె తలకు తీవ్ర గాయాలు కావడంతో పాటు కాలికి కూడా తీవ్రమైన గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆమె సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ ప్రమాదానికి సంబంధించి కళాశాల యాజమాన్యం బాధితులకు తగిన ఆర్థిక సహాయం అందించకపోవడంతో పాటు వైద్య ఖర్చుల విషయంలోనూ బాధ్యత తీసుకోవడం లేదని బాధితురాలి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బాధితురాలికి న్యాయం చేయాలని కోరుతూ నాచారం డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్‌తో కలిసి బాధితురాలి కుటుంబ సభ్యులు ఉప్పల్ ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డికలిసి సమస్యను వివరించారు. వారి ఆవేదనను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే స్పందించి, బాధితులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ వద్దకు తీసుకువెళ్లి ప్రమాద వివరాలను, బాధితురాలి ప్రస్తుత పరిస్థితిని వివరించారు. బాధితుల సమస్యను సానుకూలంగా విన్న కేటీఆర్,బాధితులకు తప్పకుండా న్యాయం జరిగేలా కృషి చేస్తామని, విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించే విషయంలో యశోద ఆసుపత్రి యాజమాన్యంతో కూడా మాట్లాడతామని భరోసా ఇచ్చారు. కాలేజీ యాజమాన్యం కూడా పూర్తి బాధ్యత వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాచమ్ వినయ్ కుమార్, అమరవాణి,బిల్డర్ సాయి,నికిలేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి సంబరాలు



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22(సింగిడి):** తెలుగు రాష్ట్రాల్లో దసరా (విజయదశమి) వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో అంబరాన్నంటాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా భావించే ఈ పర్వదినాన్ని జిల్లా ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవారి దర్శనాలు నిమజ్జనోత్సవాలు తొమ్మిది రోజుల పాటు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు భవానీ మాతను వివిధ రూపాల్లో పూజించారు. దసరా నాడు అమ్మవారి విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. జమ్మి ఆకు (బంగారం) విజయదశమి సాయంత్రం ప్రజలు పెద్ద సంఖ్యలో జమ్మి చెట్లు ఉన్న ప్రాంతాలకు చేరుకుని శమీ పూజ నిర్వహించారు. శమీ శమయతే పాపం అంటూ జమ్మి ఆకులను పరస్పరం ఇచ్చుకుంటూ ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాలపిట్ట దర్శనం తెలుగు సంప్రదాయం ప్రకారం దసరా రోజున పవిత్రమైన పాలపిట్టను దర్శించుకోవడం చాలా శుభప్రదమని ప్రజలు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈ పర్వదినాన పాలపిట్ట కోసం తెలుగు లోగిళ్లలో ప్రత్యేక ఎదురుచూపులు కనిపిస్తాయి. ఆయుధ, వాహన పూజలు ఇళ్లలోనూ, వ్యాపార సంస్థలు, పరిశ్రమల్లోనూ యంత్రాలు, వాహనాలు, పనిముట్లకు భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించారు. కొత్త పనులను ప్రారంభించడానికి ఈ రోజును అత్యంత అనుకూలమైనదిగా భావించి ముమ్మరంగా పూజలు చేపట్టారు. రావణ దహనం పలు ప్రాంతాల్లో సాయంత్రం ప్రదోష కాలంలో సాంప్రదాయబద్ధంగా రావణ దహన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రజలతో పాటు ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా సోషల్ మీడియా వేదికగా అభిమానులకు మరియు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయదశమి వేడుకలు సమాజంలో నూతనోత్సాహాన్ని, ఐక్యతను నింపుతూ ఘనంగా ముగిశాయి. కొన్ని ఘటనలు మినహా విజయదశమి సంబరాలు జరుపుకున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పరిగి, తాండూర్ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, మహేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## యువమోర్చా జిల్లా కార్యదర్శిగా పెద్దకురుమ కరుణాకర్



**మిరుదొడ్డి, అక్టోబర్ 22 (సింగిడి):** భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా కమిటీలో జిల్లా కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన పెద్దకూర్మ కరుణాకర్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కు,జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ కు యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల నాగరాజు కు, మిరుదొడ్డి గ్రామ సర్పంచ్ ఎలుముల మహేశ్వరి దేవరాజు కు మండల అధ్యక్షులు జిగిరి అమర్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. యువత సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు అంకితభావంతో కృషి చేస్తానని బుధవారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.

**ఘనంగా దుర్గాభవాని అమ్మవారి శోభాయాత్ర**



**కొల్చారం, అక్టోబర్ 22(సింగిడి):** కొల్చారం మండలవ్యాప్తంగా దుర్గాభవాని నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారి శోభాయాత్రను భక్తులు ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించిన అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మంగళ వాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య శోభాయాత్ర భక్తిమయ వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో దుర్గాభవాని కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం






- పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం
- పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్

**సిద్ధిపేట బ్యూరో, అక్టోబర్ 22(సింగిడి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) పురస్కరించుకొని సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం రోజున వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. దేశ రక్షణ కోసం, ప్రజల ప్రాణాస్తుల రక్షణకై విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులకు పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, అదనపు డీసీపీలు, ఇతర అధికారులు మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీస్ శాఖ అనేది ప్రతిరోజూ 24 గంటలూ పనిచేసే విభాగామని పేర్కొన్నారు. పండుగలు, సెలవులు అనే తేడా లేకుండా సిబ్బంది నిరంతరం ఆన్ డ్యూటీలో ఉంటూ ప్రజల రక్షణ కోసం శ్రమిస్తున్నారని కొనియాడారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సైన్యం పొంచి దాడి చేసిన ఘటనలో వీరమరణం పొందిన పోలీస్ సిబ్బంది అత్యున్నత త్యాగాలను స్మరించుకుంటూ, నాటి నుంచి ప్రతి ఏటా అక్టోబర్ 21ని 'పోలీస్ కామెమరేషన్ డే' (అమరవీరుల సంస్మరణ దినోత్సవం)గా జరుపుకుంటున్నామని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలను, వారి త్యాగాలను డిపార్ట్‌మెంట్ ఎప్పటికీ మరచిపోదని స్పష్టం చేశారు. పోలీస్ కుటుంబాలకు ఎలాంటి సమస్యలు వచ్చినా నేరుగా సంప్రదించవచ్చని, సిద్ధిపేట సిపిగా తాను మరియు పోలీస్ డిపార్ట్‌మెంట్ ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా దేశమంతటా పోలీస్ ఉన్నతాధికారులు అమరవీరుల కుటుంబాలకు ఇదే ప్రామిస్ చేస్తున్నారని అన్నారు . అత్యున్నత త్యాగం చేసినా వారి కుటుంబ సంక్షేమానికి పోలీస్ డిపార్ట్‌మెంట్ కట్టుబడి ఉంటుందని తెలిపారు.కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబ సభ్యులతో సిపి ప్రత్యేకంగా మాట్లాడి, వారి కుటుంబ పరిస్థితులను ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుక

# ఎడిటోరియల్

Editorial

## సమాజం మారాలంటే మనిషి మారాలి!

మానవత్వమే నిజమైన సంపద.. సమాజ సేవే మనిషి జీవితానికి సార్థకత
కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 22 (సింగిడి ) సమాజం అంటే కేవలం మనుషుల సమూహం కాదు.. ఒకరికొకరు తోడుగా నిలిచే మనసుల సమాహారం. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, అన్యాయం జరిగితే ప్రశ్నించడం, మంచి పనులకు ప్రోత్సాహం అందించడం.. ఇవే నిజమైన సమాజానికి నిదర్శనాలు. కానీ నేటి వేగవంతమైన జీవితంలో మనిషి తన వ్యక్తిగత అవసరాలకు ఇస్తున్న ప్రాధాన్యం, సమాజం పట్ల తనకున్న బాధ్యతను క్రమంగా వెనక్కి నెడుతోందా? అనే ప్రశ్న ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది.

మారుతున్న కాలం.. తగ్గకూడని మానవత్వం

ఒకప్పుడు గ్రామంలో ఎవరి ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా, ఎవరికైనా కష్టం వచ్చినా గ్రామమంతా ఒక కుటుంబంలా స్పందించేది. పేదవారి ఇంట్లో పెళ్లి జరిగినా, అనారోగ్యంతో ఎవరైనా బాధపడినా, ప్రకృతి వైపరీత్యాలతో నష్టం వాటిల్లినా.. తమకు తోచిన సహాయం అందించేందుకు ప్రజలు ముందుకు వచ్చేవారు. ఆప్యాయతలు, అనుబంధాలు, పరస్పర సహకారం గ్రామీణ జీవితానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచేవి.
కాలం మారింది.. జీవన విధానాలు మారాయి.. సాంకేతికత పెరిగింది.. ప్రపంచం మన చేతుల్లోకి వచ్చింది. అయినప్పటికీ పక్కింటి మనిషి కష్టాన్ని తెలుసుకునే సమయం లేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో వందల మందితో పరిచయాలు ఉన్నా, పక్కనే ఉన్న వ్యక్తి బాధను పంచుకునే మనసు కొన్నిసార్లు కనిపించడం లేదు.
అయితే సమాజంలో మానవత్వం పూర్తిగా కనుమరుగైందని చెప్పలేం. నేటికీ ఎంతోమంది తమకు సాధ్యమైనంత సహాయం చేస్తూ, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారు. అలాంటి వారిని గుర్తించడం, వారి సేవలను సమాజానికి పరిచయం చేయడం ఎంతో అవసరం.

చిన్న సహాయం.. ఒక కుటుంబానికి పెద్ద భరోసా

ఒక పేద విద్యార్థికి పుస్తకాలు అందించడం అతని చదువుకు తోడ్పడుతుంది. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని కుటుంబానికి సహాయం చేయడం వారికి కొత్త ఆశను కలిగిస్తుంది. వృద్ధులను ఆదరించడం, అనాథలకు అండగా నిలవడం, నిరుపేదలకు అన్నదానం చేయడం, రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనడం.. ఇవన్నీ సమాజంలో మానవత్వాన్ని బలపరిచే గొప్ప పనులే.

సేవ చేయాలంటే లక్షల రూపాయలు ఉండాల్సిన అవసరం లేదు. ఎదుటివారి బాధను అర్థం చేసుకునే హృదయం ఉంటే చాలు. మనకు చేతనైన చిన్న సహాయం మరొకరి జీవితంలో పెద్ద మార్పుకు కారణం కావచ్చు.

సమాజ సేవ అంటే కేవలం కార్యక్రమాలు నిర్వహించడం, ఫొటోలు దిగడం, ప్రచారం చేసుకోవడం మాత్రమే కాదు. అవసరంలో ఉన్న వ్యక్తికి గౌరవంగా సహాయం చేయడం, అతని ఆత్మగౌరవాన్ని కాపాడటం కూడా సేవలో భాగమే.

యువత ముందుకొస్తే సమాజానికి కొత్త దిశ

ఏ దేశానికైనా యువతే బలం. యువతలో ఉన్న శక్తి, ఆలోచనా సామర్థ్యం, సాంకేతిక పరిజ్ఞానం సమాజ అభివృద్ధికి ఉపయోగపడాలి. గ్రామాల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పించడం, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, సామాజిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలి.

అదే సమయంలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం, మహిళలను గౌరవించడం, బాల్యవివాహాలను ప్రోత్సహించకపోవడం, కులమత భేదాలకు అతీతంగా మెలగడం వంటి విలువలను జీవితంలో పాటించాలి. యువత మారితే కుటుంబాలు మారతాయి. కుటుంబాలు మారితే గ్రామాలు మారతాయి. గ్రామాలు మారితే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది.

కులమతాలకు అతీతంగా.. మనమంతా ఒక్కటే

మనిషిని మనిషిగా చూడగలిగినప్పుడే సమాజంలో నిజమైన ఐక్యత సాధ్యమవుతుంది. కులం, మతం, ప్రాంతం, ఆర్థిక స్థితిగతుల ఆధారంగా వ్యక్తులను అంచనా వేయడం వల్ల సమాజంలో దూరాలు పెరుగుతాయి. పరస్పర గౌరవం, సహనం, సోదరభావం పెరిగినప్పుడే శాంతియుత వాతావరణం ఏర్పడుతుంది.

పండుగలు, సామూహిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు ప్రజలను కలిపే వేదికలుగా మారాలి. భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ ఒకరి భావాలను మరొకరు గౌరవించుకోవాలి. విభేదాలు ఉండవచ్చు.. కానీ అవి విద్వేషాలకు దారితీయకూడదు.

మనిషి గొప్పతనం అతని హోదాలోనో, సంపదలోనో ఉండదు. ఇతరుల పట్ల అతను చూపించే గౌరవంలో, కష్టాల్లో ఉన్నవారికి అందించే సహాయంలో ఉంటుంది.

బాధ్యత ప్రభుత్వానిదే కాదు.. ప్రతి పౌరుడిదీ!

సమాజ అభివృద్ధిలో ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు కీలకమైన పాత్ర ఉంటుంది. అయితే ప్రతి చిన్న సమస్య పరిష్కారానికి ప్రభుత్వం లేదా అధికారులు మాత్రమే స్పందించాలని ఎదురుచూడటం సరైన విధానం కాదు.

మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీటిని వృథా చేయకపోవడం, ప్రజా ఆస్తులను కాపాడటం, రహదారి భద్రతా నియమాలు పాటించడం, చట్టాలను గౌరవించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి పౌరుడి



రవీందర్ కామారెడ్డి

## వ్యంగ్య చిత్రకారులలో
# సాటి లేని మేటి ఆర్. కె. లక్ష్మణ్
### అక్టోబర్ 23...ఆర్. కె. లక్ష్మణ్ జయంతి

కార్టూన్ రంగ చరిత్రలో అనేక పాత్రలు సృష్టించ బడినా, ఆర్.కె. లక్ష్మణ్ సృష్టించిన సామాన్య మానవుడు (కామన్ మాన్) అనితర సాధ్యమైన ప్రాచుర్యం పొందడం విశేషం. లక్ష్మణ్ వేసిన దాదాపు అన్ని రాజకీయ వ్యంగ్య చిత్రాలలో కూడా ఆయన విశేష వూహా చిత్రమైన సామాన్య మానవుడు దర్శనమిస్తాడు.



బట్టతల, కళ్ళజోడు, గళ్ళకోటుతో ఉండే వ్యక్తి ప్రధానమంత్రి కార్యాలయం నుండి, గ్రామ కార్యాలయం వరకూ అన్ని చోట్ల దర్శనమిస్తూ, అక్కడ జరుగుతున్న విచిత్ర విషయాలకు సాక్షిగా నిలుస్తూ, చక్కటి హావ భావ ప్రకటన మాత్రమే చేస్తూ, ఎన్నడూ ఒక్క మాటకూడ మాట్లాడక పోవడం గమనార్హం.
ఈ సామాన్య వ్యక్తి కార్టూన్ పాత్ర ఎంత ప్రసిద్ధి చెందిందంటే, ముంబాయిలో వర్లీ సముద్ర తీరంలో, సామాన్య వ్యక్తికి ఒక లోహ విగ్రహం ప్రతిష్ఠించారు. భారతదేశంలో ఒక కార్టూన్ పాత్రకు ఒక విగ్రహం ఉండటం ఇదొక్కచోట మాత్రమే కావడం విశేషాల్లోకి విశేషం.

ఆర్.కె. లక్ష్మణ్ గా లబ్ధ ప్రతిష్టులైన రాశిపురం కృష్ణస్వామి అయ్యర్ లక్ష్మణ్ (అక్టోబర్ 23 1924 – జనవరి 26 2015) భారత దేశంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న వ్యంగ్య చిత్రకారులలో ఒకరు. ముంబాయి నుండి ప్రచురించ బడే ఆంగ్ల దిన పత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియా లో ప్రతిరోజూ వ్యంగ్య చిత్రాలు వేస్తూ ఉండేవారు. కొన్ని దశాబ్దాలనుండి ఒకే వార్తా పత్రికలో పనిచేస్తూ, తన కార్టూన్లకు ఒక ప్రత్యేకతను సంతరించు కున్నారు. ఆయన ముఖ్యంగా రాజకీయ వ్యంగ్య చిత్రాలను వేస్తూ ఉండేవారు. లక్ష్మణ్ సృష్టించిన సామాన్య వ్యక్తి (జశీఎఎశీఅ మీఅ) పాత్ర కార్టూన్ల చరిత్రలో అత్యంత పేరు తెచ్చుకున్న పాత్ర. రాజకీయ కార్టూన్లు వేసి భారత దేశంలో ఉన్న రాజకీయ నాయకులందరినీ ఆటపట్టించి, వారిమీద సద్విమర్శలు చేసి రాజకీయ రంగాన్ని సరైన పంధాలో నడిపించటానికి తనవంతు కృషి చేసిన ఘనత ఆయనకే దక్కింది. లక్ష్మన్ అంటే, రాజకీయ నాయకులందరికీ గౌరవం, అంతకుమించి ఎనలేని ప్రేమ. 2003లో తీవ్ర అస్వస్థులై ఆసుపత్రిపాలైనప్పుడు, దేశంలోని హేమాహేమీలందరూ ఆయన ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు ఆదుర్దాతో తెలుసు కోవడమే కీఆకుండా, ఝఘ్అ ఉపరాష్ట్రపతి భైరవ్ సింగ్ షేకావత్ తో సహా చాలా మంది ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు.

ఆర్కే లక్ష్మణ్ మైసూర్ నగరంలో ఒక తమిళ కుటుంబంలో జన్మించారు. తండ్రి పాఠశాల ప్రధానోపాధ్యయులు. లక్ష్మణ్ ఆరుగురు సంతానంలో చిన్నవాడు. ఆయన అన్నలలో ఒకరైన ఆర్.కె. నారాయణ్ మాల్గుడి డేస్ కథలు రచించిన ప్రముఖ ఆంగ్ల రచయిత కావడం యాదృచ్ఛికం. చిన్నతన నుండి లక్ష్మణ్ కు బొమ్మల పుస్తకాలు చూసే అలవాటు ఉండేది. ఆంగ్ల పత్రికలైన స్ట్రాండ్ (రౌఝీఅఎ), పంచ్ (రాబఅఎష్ట్ర), బైస్టాండర్ (దీఎఝ్అఎవతీ), వైడ్–వరల్డ్ (ఔఅఎవ ఔశీతీశ్రీఎ), టిట్ బిట్స్ (ఎఅఎ దీఱ్ం) వంటి బొమ్మల కార్టూన్ పుస్తకాలను, తాను చదవటం నేర్వకముందే చూసేవాడు. బొమ్మల పుస్తకాలు చూస్తూ, మెల్లిగా గీతలు గీస్తూ బొమ్మలు వెయ్యటం మొదలు పెట్టారు. నేల మీద, గోడల మీద, తలుపుల మీద, ఎక్కడ పడితే అక్కడ రకరకాల బొమ్మలు వేసేవారు. తన ఉపాధ్యాయులనూ వదలక వాటి చిత్రాలుకూడ వేసారు. తాను వేసిన బోధి వృక్షం ఆకు బొమ్మను టీచర్లు కూడా మెచ్చుకున్నప్పుడు తానొక చిత్రకారుడిగా తయారయ్యే అవకాశం ఉన్నదని భావించారు.

ఉన్నత పాఠశాల తరువాత, లక్ష్మణ్ బొంబాయి (ఇప్పటి ముంబాయి) లోని జె.జె ఇన్సిట్యూట్ ఆఫ్ అప్లైడ్ ఆర్ట్ లో చేరి బొమ్మలు వేయటం నేరుకోవటానికి, తన దరఖాస్తు చేశారు. కాని, ఆ పాఠశాల ప్రధాన అధికారి, అటువంటి బొమ్మలు వేసేవాడు తమ స్కూలులో విద్యార్థిగా ఉండ తగడు అని చేర్చుకోలేదని చెపుతారు.

అయితే లక్ష్మణ్ ఆ తర్వాత అదే పాఠశాల... ఏ పాఠశాలలో బొమ్మలు వేయటం నేర్చుకోవటానికి ప్రవేశం లభించలేదో, దాని పక్కనే ఉన్న ప్రముఖ ఆంగ్ల దినపత్రికలో కొన్ని దశాబ్దాల పాటు వారి కార్టూనిస్ట్‌గా ఉండి ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకోవటం ఆయన అకుంఠిత దీక్షకు నిదర్శనం. చివరకు మైసూర్ విశ్వవిద్యాలయం నుండి బి.ఎ. చదివి పట్ట భద్రుడయి, చదువు కొనసాగిస్తూనే బొమ్మలు వేస్తూ, ప్రీలాన్స్ (స్వతంత్ర) చిత్రకారునిగా కొనసాగారు. ఆ కాలంలోనె "స్వరాజ్య" అన్న పత్రికలో కార్టూన్లు వేశారు. అలాగే, నారద అనే కార్టూన్ సినిమాకు కూడా బొమ్మలు వేశారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
9440595494

# బహుముఖ ప్రజ్ఞాశాలి న్యాయపతి కామేశ్వరి
### అక్టోబర్ 23...రేడియో అక్కయ్య వర్ధంతి



రేడియో అక్కయ్యగా పేరుపొందిన న్యాయపతి కామేశ్వరి (1908 – 1980) విజయ నగరంలోని 1908లో పండితుల, విద్వాంసుల కుటుంబంలో జన్మించారు.

ప్రాథమిక విద్యాభ్యాసం తరువాత విశాఖపట్నం లోని క్వీన్ మేరీ బాలికల ఉన్నత పాఠశాలలో చదివారు. తిరిగి విజయనగరం మహారాజా కళాశాలలో డిగ్రీ 1932లో పూర్తిచేశారు. ఆ కాలంలో బి.ఎ. ఉత్తీర్ణులైన మొట్టమొదటి మహిళ ఆమే. తరువాత కొంతకాలం నూజివీడు ఎస్టేటులో కపిలేశ్వరపురం జమిందారిణి జగదీశ్వరమ్మలు ఇంగ్లీషు నేర్పారు. 1934లో న్యాయపతి రాఘవరావును వివాహం చేసుకున్నారు. తరువాత 1937లో మద్రాసులోని వెల్లింగ్టన్ టీచర్ ట్రైనింగ్ కాలేజీ లో ఉపాధ్యాయ శిక్షణ (ఎల్.టి.) పూర్తిచేశారు. ఇద్దరి అభిప్రాయాలు కలియడంతో భర్తకుతోడుగా, చెన్నై రేడియో కార్యక్రమాలలోను, బాల పత్రిక నిర్వహణలోను ఆమె చురుగ్గా పాల్గొన్నారు.

చెన్నై ఆకాశవాణి కేంద్రం వారు ఆటవిడుపు పేరుతో పిల్లల కార్యక్రమ నిర్వహణ చేపట్టి, ఆ కార్యక్రమ నిర్వహణ బాధ్యలను న్యాయపతి దంపతులకు అప్పగించారు. ఆ



విధంగా ఆమె రేడియో అక్కయ్యగా స్థిర పడి పోయారు. రాఘవరావు ఈమెతో పాటుగా రేడియో కార్యక్రమాన్ని నిర్వహిస్తూం డటంతో, ఆయనకు రేడియో అన్నయ్యగా పేరొచ్చింది. తరువాత ఈ కార్యక్రమం బాలానందంగా రూపాంతరం చెంది ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ద్వారా పలు సంవత్సరాలు వారిద్దరిచే నిర్వహించడం జరిగింది.

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో న్యాయపతి కామేశ్వరి స్త్రీల కార్యక్రమాలకు ప్రయోక్తగా పని చేసేవారు. ఆకాశవాణి హైదరాబాద్ లో పనిచేస్తున్న కామేశ్వరి రేడియోకు అటు పత్రికలకు, రంగస్థలానికి అనేక నాటికలు, కథలు, గేయాలు రాసేవారు. చాలా మంది బాలలను నటులగా, కళాకారులుగా తీర్చిదిద్దారు. అనేక పల్లె ప్రాంతాలలో రేడియో మహిళా మండలలు ఏర్పాటు కావడానికి కృషి చేశారు. పేద మధ్య తరగతి మహిళల అభ్యున్నతికి పాటుపడిన స్త్రీ న్యాయపతి కామేశ్వరి. ఆనాటి కేంద్ర ప్రసారశాఖ మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ప్రశంసలను కూడా ఈమె అందుకున్నారు. బొమ్మల కొలువులు ఉత్సవాలు విహార యాత్రలు నిర్వహించే వారు. సామాజిక స్పృహ కలిగించేవిగా ఉండే ఆమె రచనలలో సహజత్వం ఉట్టిపడేలా ఉండి, సజీవ రూపాలుగా రూపు దిద్దు కున్నవి. కథలు బాలలకు సులభంగా అర్థమై పోతాయి. ఈమె రాసిన కథల్లో " అనగనగా ఆకలి కథ, ఇల్లు ఇరకాటం, ఆ చంద్రం, దోమ కోతి, తాత అవ్వ కథ, అమ్మమ్మ బహుమానం, " కోతి చేష్టలు", నాలుగు ఏనుగుల కథలు ముఖ్యమైనవి. కామేశ్వరి వ్రాసే నాటికలలో ఉన్న పాత్రలు అన్నీ ఆడపిల్లల పాత్రలే! పిల్లలను చేరదీసి మంచి అలవాట్లు ఏవో, చెడు అలవాట్లు ఏవో కామేశ్వరి విడ మరిచి చెప్పేవారు. ఆంధ్ర బాలానంద సంఘం కార్యక్ర మాల కోసం తన సొంత భవనాన్ని దారాదత్తం చేశారు. కామేశ్వరి ఆశయాల మేరకు మర్రి చెన్నారెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్ర రాష్ట్రంలో జవహర్ బాల భవన్ ఏర్పాటు చేశారు. మండలి వెంకట కృష్ణారావు విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు కామేశ్వరరావు కోరిక మేరకు ఆంధ్ర ప్రదేశ్ బాలల అకాడమీ స్థాపన జరిగింది. 1975లో తొలి అంతర్జాతీయ తెలుగు మహాసభలు జరిగిన సందర్భంగా బాల సాహిత్యానికి చేసిన సేవలకు గాను ఆమెను ఘనంగా సత్కరించడమే గాక 1978లో "బాలబంధు" బిరుదుతో ఆంధ్ర ప్రదేశ్ బాలల అకాడమీ వారు సత్కరిం చారు. 1981లో కామేశ్వరి రచనలను అన్నింటినీ కలిపి " భోగి పళ్ళు " అనే సంకలనంగా తెచ్చారు. బాలానంద మహోద్యమానికి భర్త న్యాయపతి రాఘవ రావుకు సర్వవిధాలా సహకరిం చిన కామేశ్వరి తన 72వ ఏట 1980 అక్టోబర్ 23వ తేదీన ఈ లోకం వదిలి వెళ్లారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

న్యాయపతి కామేశ్వరి, రాఘవరావుల గురించి ఈ తరం వారికి ఎక్కువగా తెలియక పోవచ్చు. రేడియో ప్రధాన ప్రసార సాధనంగా, తెలుగు ప్రజల నిత్య జీవితాలతో పెనవేసుకు పోయిన రోజులలో రేడియో 'అక్కయ్య, అన్నయ్య'లుగా ప్రసిద్ధులైన వారిద్దరు, ఆంధ్ర బాలానంద సంఘం పేరుతో 1939–40 నుండి 1955–56 ప్రాంతం వరకు మద్రాసు, ఆ తరువాత హైదరాబాదు నుండి తెలుగులో బాలల సాహిత్యానికి చేసిన కృషి అనన్య సామాన్యం. ప్రత్యేకంగా వాళ్లిద్దరు కలిసి చేసిన రేడియో కార్యక్రమాలు కొన్ని అజామరాలుగా నిలిచి పోయాయి. వారు రాసి కొంత వరకు బాణీలు కట్టిన కొన్ని పాటలు కంప్యూటర్.ఎం.వి సంస్థ ద్వారా రికార్డులుగా వెలువడ్డాయి.

## పండగ తెల్లారి..

సెలవుల తర్వాత ఏడుస్తూ బడికి పోతున్న పిల్లల్లా...
గుడ్ల నీళ్లు కుక్కుకుంట బాధతో పట్నం బాట పట్టింది పండగ..

పండగతో పాటు పిల్లలెళ్లిపోతుంటే అనాధైన తల్లిలా కన్నీరు కారుస్తది పల్లె..

ఏడాదికోసారి పల్లెకు
చేరిన నిన్ను ఆప్యాయంగా పలకరిస్తది పల్లె..

నీ ఆదరణ ఎలా ఉన్నా..
అమ్మలా అక్కున చేర్చుకుని..
గుండెల్లోని బరువును తగ్గిస్తది పల్లె..

ఆత్మీయతతో ఆలింగనం చేసుకొని మనుసును తేలిక జేసి..
నేనున్నానని నాన్నలా వెన్ను తడ్తది పల్లె..

అందరి సేద తీర్చి ఆనందం పంచి సాలుకు సరిపడా అనుభూతుల్ని సద్దికట్టి సాగనంపుతది పల్లె..

పల్లె..
అనాధ కాదు
ఆత్మీయత..

**డా.బి.ప్రభాకర్ రెడ్డి, టీచర్, జయశంకర్ భూపాలపల్లి**
**7569975383**



## ఘనంగా పండుగ సాయన్న జయంతి



- బీసీల హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి
- మహనీయుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి
- కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్

**జమ్మికుంట, అక్టోబర్ 22 (సింగిడి) :** ముదిరాజ్ ముద్దుబిడ్డ, మహావీరుడు పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను జమ్మికుంట పట్టణంలోని చాణిక్య పీజీ కళాశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ మాట్లాడుతూ.. సమాజానికి పండుగ సాయన్న అందించిన సేవలు, ఆయన పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ కుల సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు. పరివర్తన వేదిక కన్వీనర్ మారేపల్లి భిక్షపతి మాట్లాడుతూ.. మహనీయుల జీవిత చరిత్రలను అధ్యయనం చేయడంతో పాటు, వారి ఆశయాలను ఆచరణలో పెట్టి వారి అడుగుజాడల్లో నడవాలని బహుజన నాయకులకు సూచించారు.బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దెబ్బట రవీందర్ మాట్లాడుతూ.. బీసీ హక్కుల సాధనకు సమాజంలోని అన్ని వర్గాలు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. చట్టసభల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం, రిజర్వేషన్లు సాధించేందుకు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మూడేద్దుల కుమారస్వామి, అందె కుమార్‌తో పాటు బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు శ్రీకాంత్, చందు, అవినాష్, పింగళి శ్రీనివాస్, సుధాకర్, నాగరాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితో 4 విద్యుత్ సబ్‌స్టేషన్లకు భూకేటాయింపు ప్రక్రియ పూర్తి



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 22(సింగిడి) :** ఎల్లారెడ్డి నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరిచి, రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపే లక్ష్యంతో ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు చేస్తున్న నిరంతర కృషి ఫలిస్తోంది. నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన 8 విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణ ప్రక్రియలో భాగంగా నాలుగు గ్రామాల్లో భూకేటాయింపు ప్రక్రియ పూర్తయింది. ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ చేసిన ప్రయత్నాల ఫలితంగా సదాశివనగర్ మండలంలోని ధర్మారావుపేట, తిమ్మోజివాడి, కుప్రియాల్, గ్రామాలతో పాటు రామారెడ్డి మండలంలోని గిద్ద,గ్రామాల్లో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి అవసరమైన భూకేటాయింపు ప్రక్రియ పూర్తయింది. ఈ సందర్భంగా లిసదాశివనగర్ మండలంలోని కుప్రియాల్, తిమ్మోజివాడి, ధర్మారావుపేట గ్రామాల్లో ఒక్కో సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఒక్కో ఎకరం చొప్పున భూమిని కేటాయించారు. అలాగే రామారెడ్డి మండలంలోని గిద్ద గ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి 0.22 ఉ 0.18 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రైతులకు వ్యవసాయ అవసరాలకు సరిపడా విద్యుత్ అందించడం, విద్యుత్ సరఫరాలో ఎదురయ్యే సమస్యలను తగ్గించడం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. నియోజకవర్గ అభివృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, మంజూరైన పనులు వేగంగా ముందుకు సాగేలా ప్రత్యేక చొరవ చూపుతున్నారు. నాలుగు గ్రామాల్లో భూకేటాయింపు ప్రక్రియ పూర్తికావడం సబ్‌స్టేషన్ల నిర్మాణ దిశగా కీలక ముందడుగుగా నిలుస్తోంది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి, రైతుల సంక్షేమానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు చేస్తున్న కృషిలో ఇది మరో ముఖ్యమైన మైలురాయి.

## సింగరేణిపై గులాబీ గురి



**మంచిర్యాల, అక్టోబరు 22 (సింగిడి):** సింగరేణి బొగ్గు గని కార్మికుల సమస్యలు.. సంస్థలో నెలకొన్న పరిస్థితులు.. కార్మికుల ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సింగరేణి ప్రాంతానికి చెందిన పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో టీబీజీకెఎస్ అధ్యక్షుడు రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌కుమార్ పాల్గొన్నారు.సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించడంతోపాటు వేలాది కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తోంది. బొగ్గు ఉత్పత్తి నుంచి సంస్థ అభివృద్ధి వరకు కార్మికుల శ్రమ ఎంతో కీలకం. ఈ నేపథ్యంలో కార్మికుల సమస్యలు, వారి హక్కులు, సంక్షేమ అంశాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. సింగరేణి ప్రాంత ప్రజలు, కార్మికుల ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై పార్టీ నాయకత్వం సమావేశం నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సింగరేణి ప్రాంత నాయకులు, కార్మిక సంఘం ప్రతినిధులు ఒకే వేదికపై సమావేశం కావడం సంస్థకు సంబంధించిన అంశాలపై పార్టీ సమన్వయానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు సూచిస్తోంది. కార్మికుల సమస్యలపై పార్టీ ఎలాంటి కార్యాచరణ రూపొందిస్తుంది? వారి ప్రయోజనాల పరిరక్షణకు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుంది? అన్న అంశాలపై ఆసక్తి నెలకొంది. సమావేశంలో పాల్గొన్న నడిపెల్లి విజిత్ కుమార్ సహా ఇతర నాయకుల పాత్ర, తదుపరి కార్యాచరణపై సింగరేణి ప్రాంతంలో చర్చకు అవకాశం ఉంది.

## ఇందిరమ్మ ఇంటితో పేదలకు భరోసా

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



**వికారాబాద్, అక్టోబర్ 22 (సింగిడి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదలకు ఒక భరోసాగా నిలిచిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం గుబ్బడిఫత్తేపూర్ లో లబ్దిదారునికి చెందిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటి యజమానులుగా మారిన వారిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదల పక్షాన నిలబడిన కాంగ్రెస్ ప్రభుత్వం నినాదం నాడు నేడు ఒక్కటేనని కూడు, గూడని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ విషయంలో రాజీ లేకుండా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సామెల్, నాయకులు యూసుఫ్, రాములు, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

### ప్రతి నీటి బొట్టును సంరక్షించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 22 (సింగిడి ):** ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల సాగు చేపట్టాలని, నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. గురువారం సదాశివనగర్ మండలం ధర్మారావుపేట గ్రామంలోని రైతు వేదికలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలు, పత్తి మార్కెటింగ్, కనీస మద్దతు ధరలపై రైతులకు అవగాహన కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, మార్కెటింగ్ విధానాలు, మద్దతు ధరలకు సంబంధించిన సమాచారాన్ని రైతులకు చేరవేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమం, ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా రైతులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంతో పాటు కామారెడ్డి జిల్లాలోనూ వర్షపాతం తక్కువగా నమోదవుతోందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలమట్టం సుమారు నాలుగు నుంచి ఐదు మీటర్ల మేర తగ్గిందని పేర్కొన్నారు. సదాశివనగర్, పెద్దకొడప్గల్, మహమ్మద్‌నగర్ తదితర మండలాల్లో వర్షపాతం లోటు కారణంగా పొడి వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. రాబోయే ఎనిమిది నుంచి తొమ్మిది నెలలు నీటి నిర్వహణ పరంగా అత్యంత కీలకమని, నిజాంసాగర్ ఆయకట్టుతో పాటు చిన్న చెరువులు, ఇతర నీటి వనరుల్లో నీటి లభ్యతను అంచనా వేసి రైతులు పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

**ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం**

రాబోయే యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను బట్టి వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, జొన్న, మొక్కజొన్న, శనగ, కంది, వేరుశనగ వంటి ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. నీటి లభ్యతను అంచనా వేయకుండా అధిక నీటి అవసరమయ్యే పంటలను సాగు చేస్తే రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భూమి స్వభావం, నేల పరిస్థితులు, నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు.

**నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి**

ప్రతి ఇంటి వద్ద, ప్రతి గ్రామంలో వర్షపు నీటిని ఒడిసిపట్టే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతలు, వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వ గుంతలు, భూగర్భ జలాల పునరుద్ధరణ నిర్మాణాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వర్షపు నీరు వృథా కాకుండా సంరక్షించడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, రాబోయే కాలానికి తగిన విధంగా నీటి నిర్వహణ చేపట్టాలని కోరారు.

**నేల ఆరోగ్య పరిరక్షణతో సాగు ఖర్చులు తగ్గించాలి**

ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, భూసారాన్ని పునరుద్ధరించడం, రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగాన్ని తగ్గించడంపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించడం, పంట మార్పిడి విధానాన్ని పాటించడం, పంట వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం వంటి శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను క్రమంగా అవలంబించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించి, నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని పేర్కొన్నారు.

**ఉద్యాన పంటలతో అదనపు ఆదాయం**

రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా ఆయిల్‌పామ్, కూరగాయలు తదితర ఉద్యాన పంటల సాగును పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు, ఆదాయాన్ని పెంచుకునేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలని, ప్రతి నీటి బొట్టును సమర్థంగా వినియోగించుకుంటూ నీటి సంరక్షణ చర్యల్లో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, సర్పంచ్ వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, తహసీల్దార్ మార్కెటింగ్ అధికారి రమ్య, సత్యనారాయణ, ఎంపీడీవో, ఎంపీపీ, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి



**కామారెడ్డి, అక్టోబర్ 22 (సింగిడి ):** తెలంగాణ ప్రజల గుండెల్లో ధైర్యసాహసాలకు, పేదల పక్షాన నిలిచిన పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన పండుగ సాయన్న ముదిరాజ్ గారి జయంతిని పురస్కరించుకొని నేడు గాంధారి మండలంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న ముదిరాజ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ముదిరాజ్ ఉపాధ్యక్షులు తూర్పు రాజులు ముదిరాజ్ మాట్లాడుతూ, పండుగ సాయన్న ముదిరాజ్ పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిలబడిన ధీరుడని, అన్యాయాన్ని ఎదిరించి ధైర్యంగా పోరాడిన వీరుడని కొనియాడారు. ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. పండుగ సాయన్న ముదిరాజ్ గారి చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఆయన చరిత్రకు తగిన గుర్తింపు లభించేలా కృషి చేయాలని అన్నారు. ముదిరాజ్ సమాజం విద్య, సామాజిక ఐక్యత, ఆర్థిక అభివృద్ధి రంగాల్లో ముందుకు సాగాలని, యువత తమ హక్కులపై అవగాహన పెంచుకొని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పండుగ సాయన్న ముదిరాజ్ గారి పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శం. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు తూర్పు రాజు ముదిరాజ్ గాంధారి మండల అధ్యక్షులు రెడ్డిరాజు ముదిరాజ్ గారు సంగని బాలయ్య ముదిరాజ్ గారు మేడిపల్లి నారాయణ ముదిరాజ్ బ్రాహ్మణపల్లి నర్సింలు ముదిరాజ్ బాలు ముదిరాజ్ సంగని బాబా ముదిరాజ్ లైన్ రమేష్ ముదిరాజ్ నీల రవి ముదిరాజ్ తిమ్మాపూర్ రవి ముదిరాజ్ తిప్పారం నాగరాజు ముదిరాజ్ గుర్జాల సురేష్ ముదిరాజ్ ఆళ్ల సాయిలు ముదిరాజ్ సితాయపల్లి అంజి ముదిరాజ్ నాందేవ్ ముదిరాజ్ తిమ్మాపూర్ సాయి ముదిరాజ్ మారుతి ముదిరాజ్ మరియు గాంధారి మండలంలోని వివిధ గ్రామాలకు చెందినటువంటి ముదిరాజ్ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# భద్రతకు పెద్దపీట.. ఉత్పత్తికి ప్రాధాన్యం

### సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వర్లు



**మంచిర్యాల, అక్టోబరు 22 (సింగిడి):** బొగ్గు ఉత్పత్తిలో లక్ష్యాలను చేరుకోవాలంటే కార్మికుల భద్రతకు పెద్దపీట వేయాలి. ప్రమాదాలకు తావులేకుండా పనులు సాగినప్పుడే ఉత్పత్తి, ఉత్పాదకతలో ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయి. ఈ దిశగా రక్షణ ప్రమాణాలను పాటిస్తూ నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం శ్రీరాంపూర్ ఏరియాలో పర్యటించిన ఆయన.. ఎస్సార్పీ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులో ఉత్పత్తి, ఉత్పాదకత తీరును జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్‌తో కలిసి డైరెక్టర్ పనిప్రదేశాలను సందర్శించారు. రోజువారీ బొగ్గు ఉత్పత్తి, కార్యకలాపాలపురోగతిని సమీక్షించారు. సంస్థనిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ఉత్పత్తిని కొనసాగించడంతోపాటు ఏరియా లక్ష్యాల సాధనకు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఉత్పత్తి పెంపుపై దృష్టి సారిస్తూనే ఎలాంటి ఆటంకాలు, ప్రమాదాలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎస్సార్పీ ఓసీపీ కార్యకలాపాల కోసం నూతనంగా కేటాయించిన లోడర్‌ను హెచ్‌ఈఎం విభాగంలో జీఎం మునిగంటి శ్రీనివాస్‌తో కలిసి డైరెక్టర్ పూజలు నిర్వహించి ప్రారంభించారు. నూతన యంత్రాల అందుబాటుతో పనుల నిర్వహణలో సామర్థ్యం పెంచుకోవాలని, వాటిని నిర్దేశిత పద్ధతుల్లో జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. యంత్రాల నిర్వహణలో అప్రమత్తత పాటించడం, రక్షణ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చనే అంశాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో యంత్రాల సామర్థ్యంతోపాటు వాటిని నిర్వహించే సిబ్బంది నైపుణ్యం, భద్రతా ప్రమాణాల అమలు కూడా కీలకమే. ఈ నేపథ్యంలో ఉత్పత్తి పెంపు, కార్మికుల రక్షణ రెండింటికీ సమాన ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో టు జీఎం కృష్ణ ప్రసాద్, ప్రాజెక్ట్ ఆఫీసర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, మేనేజర్ ఐ. శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ ఎస్. సురేష్, ప్రాజెక్ట్ ఇంజినీర్ నాగరాజు, సీనియర్ సర్వేయర్ సంపత్ రెడ్డి, ఏరియా క్వాలిటీ మేనేజర్ శ్రీధర్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అమ్మవారి కలశం అందించిన ఆధ్యాత్మిక బలం..

### భక్తితో ఉప్పొంగిన పెండ్యాల మహేష్!

### లింగాపూర్‌లో తొలిసారిగా దుర్గామాత మండపం ఏర్పాటు..

### విగ్రహ దాతగా అవకాశం కల్పించడం ఆనందదాయకం

### ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులకు డీసీసీ అధికార ప్రతినిధి కృతజ్ఞతలు





**గోదావరిఖని అక్టోబర్ 22 (సింగిడి):** భక్తిశ్రద్ధలతో నిర్వహించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి కలశాన్ని అందుకోవడం తనకు ఎంతో ఆధ్యాత్మిక బలాన్ని, మనోధైర్యాన్ని ఇచ్చిందని డీసీసీ అధికార ప్రతినిధి, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు పెండ్యాల మహేష్ అన్నారు.రామగుండం నియోజకవర్గ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు తొలిసారిగా దుర్గామాత మండపాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో అమ్మవారి విగ్రహ దాతగా తనకు అవకాశం కల్పించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. నవరాత్రుల సందర్భంగా భక్తుల పూజలందుకున్న అమ్మవారి కలశాన్ని, బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య పవిత్రంగా నిర్వహించిన పూజల అనంతరం తనకు అందజేయడం మరపురాని అనుభూతిగా నిలిచిందని మహేష్ పేర్కొన్నారు. మండపంలో పూజలు నిర్వహించిన గోవర్ధన్ శాస్త్రి, ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి కలశాన్ని బహూకరించడం తనకు ప్రత్యేకమైన గౌరవమని అన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు లింగాపూర్‌తో పాటు పరిసర ప్రాంత ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతిసౌభాగ్యాలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్, పూజారి గోవర్ధన్ శాస్త్రి, ఛత్రపతి శివాజీ యూత్ లింగాపూర్ కమిటీ సభ్యులు పులి శివగౌడ్, సృజన్, వంశీ, పులి శ్రీనివాస్ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- అమరవీరుల కుటుంబాలు, పోలీసుల క్షేమం కోసం వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు
- పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్, అక్టోబర్ 22(సింగిడి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆత్మశాంతి, వారి కుటుంబాల ఆయురారోగ్యాలు, పోలీసు అధికారులు, సిబ్బంది క్షేమం, ప్రజల సంక్షేమం కోసం స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, సమాజ శాంతిభద్రతల కోసం ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు యాదగిరిస్వామి, వెంకటస్వామి, విజయకుమార్‌తో పాటు పట్టణ, ట్రాఫిక్ విభాగాల అధికారులు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గం ప్రకటన

### పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం

**కరీంనగర్, అక్టోబర్22(సింగిడి):** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం గురువారం ప్రకటించారు.జిల్లా ఉపాధ్యక్షులుగా గుర్రాల వెంకట్ రెడ్డి, బింగి వేణు, ఎర్రబెల్లి సంపత్ రావు, దురిశెట్టి సంపత్, సీహెచ్. నరసింహరాజు, గాజుల స్వప్న; ప్రధాన కార్యదర్శులుగా గుజ్జ శ్రీనివాస్ రావు, మాడ వెంకట్ రెడ్డి, కానుమల్ల గణపతి నియమితుల య్యారు.జిల్లా కార్యదర్శులుగా గుండేటి శివకుమార్, కోల అశోక్, సంపెల్లి సంపత్ రావు, చేపూరి సత్యం గౌడ్, ధాడి సునీత, రెడ్డవేని రాజు; కార్యాలయ కార్యదర్శిగా కాదార్ల విమల్ కుమార్, సమాచార సాంకేతిక విభాగం సమన్వయకర్తగా అన్నాజి వినీత్ కుమార్, సామాజిక మాధ్యమాల సమన్వయకర్తగా గొడుగు వినోద్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ, జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎర్రబెల్లి సంపత్‌రావు

### రెండోసారి అవకాశం..

### పార్టీ నాయకుల హర్షం



**జమ్మికుంట, అక్టోబర్ 22 (సింగిడి):** బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సంపత్ రావు రెండోసారి నియమితులయ్యారు. గతంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేసిన ఆయనకు పార్టీ నాయకత్వం మరోసారి అవకాశం కల్పించింది. ఈ నియామకంపై స్థానిక బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని గంద్రపల్లి గ్రామానికి చెందిన సంపత్ రావు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. పార్టీ అభివృద్ధి, ఎన్నికల సమయంలో అభ్యర్థుల విజయానికి కృషి చేస్తూ పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతున్నారు. రెండోసారి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

**పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా..**

తనకు రెండోసారి జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్రమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌తో పాటు పార్టీ నాయకత్వానికి సంపత్ రావు కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తానని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి
### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హన్మకొండ, అక్టోబర్ 22(సింగిడి):** రాబోయే వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారిక అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ప్రకటించిన అధికారిక అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కట్టుబడి పనిచేయాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో ఇప్పటికే నిర్వహించిన సన్నాహక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ఎన్నికల కార్యాచరణను వేగవంతం చేయాలని సూచించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్ అధ్యక్షుడు తమ పరిధిలో ఉన్న పట్టభద్రులను గుర్తించి, ఫారమ్-18 ద్వారా ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యావంతులు, నిరుద్యోగులు, పట్టభద్రులను నేరుగా కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించడంతో పాటు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించాలని ఆయన సూచించారు. ప్రతి డివిజన్‌లో పటిష్టమైన సమన్వయంతో పనిచేసి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా స్థాయి సమావేశం స్ఫూర్తితో హనుమకొండ జిల్లాలోని ప్రతి డివిజన్, మండల స్థాయిలో సమన్వయంతో ఎన్నికల సన్నాహాలను ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించి, కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ తొగరు జగన్ మోహన్ రెడ్డి, కో-కన్వీనర్ బోడ దినేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ అజీజ్ ఖాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భట్టి శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి



● లింగంపేట్ పీఏసీఎస్ పాలకవర్గ సమావేశంలో చైర్మన్ బుర్ర నారా గౌడ్

**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 22 (సింగిడి):** లింగంపేట్: రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని లింగంపేట్ పీఏసీఎస్ చైర్మన్ బుర్ర నారా గౌడ్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యాలయంలో ఆయన అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వడ్ల కొనుగోళ్ల నిర్వహణ, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలు, ధాన్యం సేకరణలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని, కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని చైర్మన్ సూచించారు. రైతులకు సకాలంలో సేవలు అందిస్తూ ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సొసైటీ సీఈవో పెంటయ్యతో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కరువు ప్రాంతాలను వెంటనే ప్రకటించాలి
### మట్టపల్లి అంజయ్య



**కోదాడ, అక్టోబర్ 22 (సింగిడి):** తెలంగాణ రాష్ట్రంలో కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభావిత 18 జిల్లాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టపల్లి అంజయ్య డిమాండ్ చేశారు. అనంతగిరి మండల కేంద్రంలో మాట్లాడుతూ,ఎల్‌నినో ప్రభావంతో బోర్లు, బావులు ఎండిపోయి రైతులు, కూలీలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులకు ఎకరాకు రూ. 25 వేల పరిహారం, కూలీలకు ఉపాధి, పశువులకు మేత, తాగునీరు అందించాలని కోరారు. విద్యుత్ కోతలు లేకుండా 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఎండిన పంటలు.. అప్పుల భారం.. రైతులకు దిక్కేది?

● రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలి
● సీఎం, మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
● కేంద్రంపై ఒత్తిడికి అఖిలపక్ష భేటీ నిర్వహించాలి
● సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి. రాఘవులు



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 22(సింగిడి):** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు రైతులను కోలుకోలేని సంక్షోభంలోకి నెట్టాయని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి. రాఘవులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నల్లగొండ పట్టణంలోని 14వ డివిజన్ పరిధి చర్లపల్లి గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను సీపీఐ(ఎం) రాష్ట్ర, జిల్లా నాయకులు, రైతు సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి పంటల పరిస్థితి, పెట్టుబడులు, ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్నారు. మాట్లాడుతూ చర్లపల్లి పరిసర ప్రాంతాల్లో సాగు చేసిన వరి, పత్తి పంటలు వర్షాభావంతో తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. వరి పొలాల్లో ధాన్యం గింజలు సైతం సరిగా ఏర్పడని పరిస్థితి నెలకొందని, మరోసారి వర్షం కురిస్తే చేతికొచ్చే అవకాశం ఉన్న పంటలు కూడా ఎండిపోవడం రైతుల ఆశలను ఆవిరి చేసిందన్నారు. పత్తి చేలు పచ్చగా కనిపిస్తున్నప్పటికీ ఆకులు వాడిపోవడం, కాయలు ఎండిపోయి రాలిపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. మరో వారం రోజుల పాటు వర్షాలు కురవకపోతే పత్తి పంట కూడా పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు.రైతులు అప్పులు చేసి సాగు చేసిన పంటలు చేతికి రాకపోవడంతో కుటుంబ పోషణ కూడా భారంగా మారుతోందన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 315 మండలాలు తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కేబినెట్ సమావేశాల్లో సమీక్షలకే పరిమితం కాకుండా ముఖ్యమంత్రి, మంత్రులంతా జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించాలని సూచించారు.రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు రాబోయే రోజుల్లో తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 20 వేల కోట్ల నుంచి రూ. 30 వేల కోట్ల వరకు నిధులు కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయని, వాటిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఈ పర్యటనలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, తీగల సాగర్, రాష్ట్రకమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, జిల్లా నాయకులు, రైతు సంఘం ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల పక్షాన నిలిచిన ప్రజావీరుడు పండుగ సాయన్న



● భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, అక్టోబర్ 22(సింగిడి):** తెలంగాణ ప్రజల జానపద చరిత్రలో పేదల పక్షాన నిలిచి, అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రజావీరుడు పండుగ సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పేర్కొన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పండుగ సాయన్న జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పేదలకు అండగా నిలవడం, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడటం పండుగ సాయన్న జీవితంలో ప్రధానమైన విలువలని గుర్తుచేశారు. సమాజంలో సమానత్వం, మానవత్వం, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ, బలహీన వర్గాలకు అండగా నిలవడం ద్వారా పండుగ సాయన్న ఆశయాలను భావితరాలకు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్, ఆర్ఐలు కాశీరాం, పూర్ణచందర్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకే కుటుంబంలో నెల వ్యవధిలో ఇద్దరు అన్నదమ్ముల మృతి

● సీతక్క ఆదేశాలతో బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం..
● కాంగ్రెస్ నాయకులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు పరామర్శ



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 22(సింగిడి):** ఒకే కుటుంబంలో నెల రోజుల వ్యవధిలో ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందడం బాధాకరమని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మంగపేట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పత్తి రామచంద్రయ్య ఇటీవల మృతి చెందడంతో రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనతో చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి ఆయన నివాసానికి వెళ్లారు. రామచంద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దశదినకర్మల ఖర్చుల నిమిత్తం మంత్రి సీతక్క సహకారంతో రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా నెల రోజుల క్రితం రామచంద్రయ్య సోదరుడు పత్తి వీరస్వామి మృతి చెందిన సమయంలోనూ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆ సందర్భంలో కూడా సీతక్క చొరవతో దశదినకర్మల ఖర్చుల కోసం రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఇలా ఒకే కుటుంబంలో వరుస విషాదాలు చోటుచేసుకున్న నేపథ్యంలో మొత్తం రూ. 10 వేల ఆర్థిక సాయం అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం తమ బాధ్యతని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి మంత్రి సీతక్క సహకారంతో అవసరమైన చేయూత అందించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల నరేష్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంగం భానుచందర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఏంపెల్లి సమ్మయ్య, సీనియర్ నాయకులు పల్లె శోభన్ బాబు, రాచకొండ సోమయ్య, గడ్డం శ్రీహరి, పొన్నాల కొండలరెడ్డి, దార ధర్మయ్య, గడ్డం పరమేష్, ధర్మారపు యాకయ్య, ధర్మారపు సాయిలు, కాటూరి రాజు, ఎడ్ల నవీన్, నాలి రాంబాబు, పగిడిపల్లి రవి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు కొమరం భీమ్
### మంగపేటలో ఘనంగా 125వ జయంతి వేడుకలు
### ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి
### కాంగ్రెస్ నాయకులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 22 (సింగిడి):** మంగపేట మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో కొమరం భీమ్ 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అయ్యోరి యానయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బస్టాండ్ ఎదురుగా ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, అయ్యోరి యానయ్య మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల సాధన కోసం కొమరం భీమ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. “జల్, జంగల్, జమీన్” (నీరు, అడవి, భూమి) అనే నినాదంతో పాటు “మా పాలన--మా రాజ్యం” అనే ఆశయంతో ఆదివాసీ సమాజాన్ని ఏకం చేసి, వారి హక్కుల కోసం పోరాడిన గొప్ప ఉద్యమ నాయకుడని కొనియాడారు. కొమరం భీమ్ చూపిన మార్గంలో పయనిస్తూ ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పనిచేయాలని చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆయన సాగించిన పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భద్రాచల సీతారామచంద్ర స్వామి దేవస్థానం డైరెక్టర్ పూజారి సురేందర్, మాజీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, ఏటూరునాగారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు తుడి భగవాన్ రెడ్డి, మండవ రామకృష్ణ, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంగం భానుచందర్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు హిదయతుల్లా, శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ యర్రంగారి సురేష్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మూగల చంటి, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి భూక్యా కుమార్, నాయకులు కొమురం లక్ష్మీపతి, ఎట్టి సారయ్య, బొంబోతుల మురళి, బండపెల్లి నర్సయ్య, పట్టెం పగిడీ, మద్దెవేని రాజు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి పండుగ సాయన్న

● జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్ 22(సింగిడి):** అణగారిన వర్గాల ఆశాజ్యోతి పండుగ సాయన్న అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సాయన్న 174వ జయంతి వేడుకలను గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయన్నను తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పిలుస్తారని నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడడమే కాకుండా అణగారిన వర్గాల ఆకలి తీర్చేందుకు కృషి చేశాడని నిజాం పాలకుల ధాన్యాగారాలను కొల్లగొట్టి, ఆ ధాన్యాన్ని పేదలకు పంచిపెట్టేవారని అన్నారు. ధనవంతులు, పెట్టుబడిదారులు, భూస్వాముల ఆధిపత్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారని మహనీయుడని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలో జన్మించిన పండుగ సాయన్న చిన్నతనం నుంచే దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారని , పేదల పక్షాన నిలిచిన గొప్ప ప్రజా వీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరింసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, బీసీ వెల్ఫేర్ అధికారి విశాల్ డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిసిఓ శ్రీరామ్ బీసీ సంఘ నాయకులు ఈదుల యాదగిరి ముదిరాజ్ కమ్యూనిటీ జిల్లా అధ్యక్షులు, కళా కరుణాకర్ స్టేట్ సెక్రెటరీ, కందుల రమేష్, చలమల నరసింహ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, బూర మాల్సూర్ గౌడ్ జై గౌడ అధ్యక్షులు, పి వీరాచారి విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు, డాక్టర్ కృష్ణ బంటు టియుడబ్ల్యూజే ఐజేయు టీఎన్జీవో జిల్లా కార్యదర్శి, ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పండుగ సాయన్న పోరాటాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

● జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
● ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు




**వరంగల్, అక్టోబర్ 22(సింగిడి):** వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పండుగ సాయన్న ముదిరాజ్ జీవిత చరిత్ర, ధైర్యసాహసాలు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. పండగ సాయన్న 1860 – 1900 మధ్య కాలానికి చెందిన వారు అని, వారు దానధర్మాలు చేసి ప్రజా నాయకుడిగా ప్రజల గుండెల్లో గుర్తింపు పొందారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ పండుగ సాయన్న గారి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. వారు గ్రామీణ క్రీడల్లో ఆరితేరిన వారిగా వారి జీవిత చరిత్ర చెబుతుందన్నారు. ఈ సందర్భంగా మేర కార్పొరేషన్ చైర్మన్ వెంకట్రాజం మాట్లాడుతూ పండుగ సాయన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా జరుపుకోవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ, స్థానిక సంస్థలు ఉప సంచాలకులు ఎ. పుష్పలత, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కె. శంకరయ్య, సంబంధిత జిల్లా అధికారులతో పాటు ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వీజ్యూ మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, మెపా ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు వ్యవస్థాపక సభ్యులు బోనాల రమేష్, పులి రజనీకాంత్, చొప్పరి సోమయ్య, శానబోయిన రాజ్ కుమార్, పొన్నం మొగిలి, బండి సారంగపాణి, పులి రాజేష్, నవీన్, అమర్, పులి విక్రం, శ్రవణ్, మెపా హనుమకొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్, ఉపాధ్యక్షులు గౌనెల విజేందర్, ఆళ్ల నరేష్, గంట వినోద్ కుమార్, శిరబోయిన సతీష్, మండల సమ్మయ్య, గంగరబోయిన కిరణ్, అరవింద్, ప్రశాంత్, ఆకుల సుభాష్, శ్రవణ్, విక్రమ్ వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద దళిత కుటుంబానికి
## నాసిరెడ్డి సాంబశివరెడ్డి ఆర్థిక సాయం



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 22 (సింగిడి):** ఆపదలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తామని, బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం మంగపేట మండలం అకినేపల్లి మల్లారం గ్రామంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన మాజీ సహకార సంఘం డైరెక్టర్ యలగొండ పెద్ద లక్ష్మయ్య కుమార్తె సంగీత అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనతో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చెట్టుపల్లి చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పెద్ద లక్ష్మయ్య ఇంటికి వెళ్లిన సాంబశివరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని, మంత్రి సీతక్కసహకారంతో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు, పేద కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం తమ బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి, ధూళిపాల బాలకృష్ణ, ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కి వెంకన్న, కటుకూరు శేషయ్య, తొండపు సంజీవరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టుపల్లి చౌదరి, షేక్ మోహినుద్దీన్, చెట్టుపల్లి రాజు, రవి, సాంబశివరావు, నరసింహారావు, కజ్జం నాగేశ్వరరావు, ఇనుముల నరసింహారావు, నాసిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, దాసరి ఈశ్వర్, యలగొండ పెద్ద లక్ష్మయ్య, మాణిక్యం, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగేంద్రమ్మకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాళులు



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 22(సింగిడి):** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ దండు అశోక్ మాతృమూర్తి దండు నాగేంద్రమ్మ గురువారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెల్టూర్ గ్రామంలోని నాగేంద్రమ్మ నివాసానికి వెళ్లి ఆమె భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దండు అశోక్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, మనోధైర్యాన్ని కోల్పోవద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నాగేంద్రమ్మ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు.

## 16వ రోజు అన్నప్రసాద వితరణ



**కోదాడ, అక్టోబర్ 22(సింగిడి):** అనంతగిరి తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో 16వ రోజు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సుమారు 470 మంది స్వాములు అన్నప్రసాదం స్వీకరించారు. అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి సత్యనారాయణ స్వామి తన జన్మదినం సందర్భంగా అన్నప్రసాదానికి దాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య, రాము, కనకయ్య, కిరణ్ స్వామి, అంకతి శ్రీను, పి. నరసింహారావు, గరిడేపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్‌లో జాతీయ స్థాయి క్రీడా సంరంభాలు

### ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

**హన్మకొండ, అక్టోబర్ 22(సింగిడి):** హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ క్రీడామైదానం వచ్చే నెల జాతీయ స్థాయి క్రీడా పోటీలకు వేదిక కానుంది. ఖేలో ఇండియా అథ్లెటిక్స్ పోటీల్లో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ నేపథ్




## అయోడిన్ లోప రుగ్మతలు

# నివారించదగినవే...!

**మానవ జీవక్రియ నియంత్రణకు అత్యవసరమైన థైరాయిడ్ గ్రంధి క్రియాశీలత, ఎదుగుదల, అభివృద్ధి, థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిలో శరీరానికి అయోడిన్ పలు రకాలుగా ఉపయోగపడుతుంది. శరీరంలో అయోడిన్ కొరత ఏర్పడితే పలు 'అయోడిన్ లోప రుగ్మతలు (అయోడిన్ డెఫిష్యన్సీ డిసీజెస్)" కలుగుతాయి. అయోడిన్‌తో కూడిన ఆహారపదార్థాలను నిరంతరం సక్రమంగా తీసుకున్నట్లైతే, ఈ రుగ్మతలు నివారించబడుతూ సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందనే అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా 21 అక్టోబర్ రోజున "ప్రపంచ అయోడిన్‌లోప రుగ్మతల నివారణ దినం(వరల్డ్ అయోడిన్ డెఫిసియెన్సీ డిసార్డర్ ప్రివెన్షన్ డే)" పాటించుట జరుగుతోంది.**

అయోడిన్ లోప నివారణ మార్గాలు:

కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, మీటమిన్లు, ఖనిజ లవణాలు, పీచుపదార్థాలు, నీరు సమపాళ్ళలో ఉన్న సమతుల పోషకాహారం తీసుకున్నట్లయితే పూర్తి ఆరోగ్యం సిద్ధిస్తుంది. సూక్ష్మ పోషకాలైన విటమిన్లు, ఖనిజ లవణాల లోపం వల్ల పలు రోగాలు వస్తాయి. వీటిలో ఒక ముఖ్యమైన ఖనిజ లవణమైన అయోడిన్ వల్ల టి3 (ట్రైఅయొడోథైరోనిన్), టి4 (థైరాక్సిన్) అనబడే థైరాయిడ్ హార్మోన్లు తయారు చేయబడతాయి. అయోడిన్ సహకారంతో థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తి, సక్రమమైన జీవక్రియ, ప్రొటీన్లు, కొవ్వుల జీవక్రియ, ఎముకల అభివృద్ధి, మెదడు ఎదుగుదల జరుగుతాయి.



**అయోడిన్ లోప అనారోగ్యాలు:**

శరీరంలో అయోడిన్ లోపం ఫలితంగా గాయిటర్ (థైరాయిడ్ విస్తరణ), న్యూరోమస్కులర్ (నాడీకండర) బలహీనతలు, హైపోథైరాయిడిజమ్, వినికిడి బలహీనత, స్పీచ్ (మాట) బలహీనత, బుద్ధి మాంద్యం (ఇంటలిజెన్స్ స్థాయి తగ్గడం), చూపు మందగించడం, స్పాస్టిసిటీ, క్రెటినిజమ్ లాంటి అయోడిన్ లోప రుగ్మతలు జనిస్తాయి. గర్భిణిలో అయోడిన్‌లోపం వల్ల శిశువు సమగ్రాభివృద్ధి ప్రభావితం అవుతుంది. శరీరంలో అయోడిన్ ఉత్పత్తి కాదు, కాబట్టి అయోడిన్ కలిగిన ఆహారాన్ని తీసుకోవడం మాత్రమే తప్పనిసరియని గమనించాలి. ఒక ఆరోగ్యవంతుడికి రోజుకు సగటున 100 – 150 మైక్రోగ్రామ్‌ల అయోడిన్ అవసరం అవుతుంది. అయోడైజ్డ్ సాల్ట్, సముద్ర ఆహారం, పాలు, పెరుగు, బ్రెడ్, ఆలుగడ్డలు, ఉల్లిగడ్డలు, అరటి పండ్లు, మాంసం, గుడ్లు, తృణధాన్యాలు లాంటి ఆహారంలో అయోడిన్ లభ్యమవుతుంది. నిత్యం అయోడిన్‌తో కూడిన ఉప్పును వాడడం ఉత్తమమైన మార్గమని గుర్తించాలి.

**ప్రపంచ సమస్యగా అయోడిన్ లోపం:**

ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వివరాల ప్రకారం ప్రపంచ జనాభాలో 1.5 బిలియన్ల (1/3 వంతు జనాభా) ప్రజలు అయోడీన్ లోపంతో బాధ పడుతున్నారని తేలింది. ఇండియాలో 200 మిలియన్ల మంది (10శాతం జనాభా) అయోడీన్‌లోప రుగ్మతల ప్రమాదంలో ఉన్నారని, 71 మిలియన్లు గాయిటర్ సంబంధ వ్యాధులతో బాధ పడుతున్నారని తేలింది. 1984లో భారత ప్రభుత్వం అయొడైజ్డ్ సాల్ట్ వాడకాన్ని తప్పనిసరి చేస్తూ, 1993లో నాన్-అయొడైజ్డ్ ఉప్పు వాడకాన్ని నిషేధించింది. సామాన్య జనంలో అయోడిన్ లోపంతో వచ్చే ప్రమాదకర రుగ్మతల పట్ల అవగాహన కల్పించేందుకు 'ప్రపంచ అయోడిన్‌లోప రుగ్మతల నివారణ దినాన్ని' పాటించడం ఉద్యమంలా జరగాలి.

వ్యాధి చికిత్స కన్న నివారణే మిన్నయని, అయోడిన్‌లోపం రాకుండా ముందే జాగ్రత్త పడాలని విశ్వ మానవాళికి అవగతం చేయడం మన కనీస బాధ్యత అని సత్వరమే తెలుసుకోవాలి. అయోడిన్ ప్రాముఖ్యతను వివరించడం, అయోడిన్‌లోప రుగ్మతల లక్షణాల అవగాహన, అయోడిన్ సహిత ఆహారాన్ని తీసుకోవడం, అయోడిన్‌లోపానికి సంబంధించిన అనుమానాలను నివృత్తి చేయడం లాంటి అంశాలను ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలి. అయోడిన్‌లోప రుగ్మతలు నివారించదగినవని, అయోడిన్ సూక్ష్మపోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారపదార్థాలను తీసుకుంటూ వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**



అతివ
Athiva

శుక్రవారం
23-10-2026

## గ్యాస్ త్వరగా అయిపోతుందా..
## ఈ సింపుల్ ట్రిక్స్ పాటిస్తే
## మరో 15రోజులు రావడం పక్కా..




గ్యాస్ వెలిగించే ముందే ప్రిపరేషన్ పూర్తి చేయండి: చాలామంది చేసే ప్రధాన పొరపాటు.. స్టవ్ వెలిగించి బాణలి పెట్టిన తర్వాత కూరగాయలు తరగడం, మసాలాలు వెతకడం, నీళ్లు తేవడం చేస్తుంటారు.

దీనివల్ల నిమిషాల కొద్దీ మంట వృథాగా మండుతుంది. అందుకే వంట మొదలు పెట్టే ముందే కూరగాయల ముక్కలు, ఉప్పు, కారం, మసాలా పేస్ట్‌లు వంటి అవసరమైనవన్నీ చేతికి అందేలా సిద్ధంగా ఉంచుకోవాలి. దీనివల్ల వంట త్వరగా పూర్తి కావడమే కాకుండా గ్యాస్ వినియోగం బాగా తగ్గుతుంది.

పాత్ర పరిమాణం – సరైన బర్నర్ ఎంపిక: పెద్ద బర్నర్‌పై చిన్న గిన్నెను పెడితే మంట గిన్నె అంచుల దాటి బయటకు వెళ్లిపోతుంది తప్ప వేడి పూర్తిగా వంటకు ఉపయోగపడదు. పాత్ర పరిమాణానికి తగిన బర్నర్‌ను మాత్రమే ఎంచుకోవాలి. అలాగే అడుగుభాగం చదునుగా ఉండే పాత్రలను వాడటం, వండేటప్పుడు తప్పనిసరిగా మూతలు పెట్టడం వల్ల లోపల ఆవిరి నిలిచి ఆహారం రెట్టింపు వేగంతో ఉడుకుతుంది.

ప్రెషర్ కుక్కర్ వాడకం పెంచండి: సాధారణ గిన్నెలు లేదా బాణలిలో పప్పులు, అన్నం, బంగాళదుంపలు లేదా మాంసాహారం ఉడికించాలంటే ఎక్కువ సమయం, విపరీతమైన గ్యాస్ ఖర్చవుతుంది. వీటికి ప్రెషర్ కుక్కర్‌ను ఉపయోగిస్తే లోపలి ఆవిరి పీడనంతో తక్కువ సమయంలోనే ఆహారం మెత్తగా ఉడుకుతుంది. ఇది గ్యాస్ వినియోగాన్ని దాదాపు 30 నుంచి 40 శాతం వరకు ఆదా చేస్తుంది.

కూరలు లేదా నీళ్లు మరగడం మొదలైన వెంటనే మంటను హై ఫ్లేమ్ నుంచి మీడియం లేదా సిమ్‌కి మార్చాలి. అధిక మంటపై వండితే ఆహారం మాడిపోవడమే తప్ప పోషకాలు నశించి గ్యాస్ వృథా అవుతుంది. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. ఫ్రిజ్ నుంచి తీసిన పాలు, కూరలు, పిండిని నేరుగా స్టవ్‌పై పెట్టకూడదు. వాటిని ముందుగానే బయటకు తీసి, సాధారణ గది ఉష్ణోగ్రతకు వచ్చిన తర్వాత మాత్రమే వేడి చేయాలి.

స్టవ్ బర్నర్ రంధ్రాలలో నూనె, జిడ్డు, ఆహార వ్యర్థాలు పేరుకుపోతే గ్యాస్ సరిగ్గా మండక ఎరుపు లేదా పసుపు రంగు మంట వస్తుంది. ఇది గ్యాస్ భారీగా వృథా అవుతోందనడానికి సంకేతం. ఎల్లప్పుడూ బర్నర్ నుంచి స్పష్టమైన నీలి రంగు మంట వచ్చేలా వారానికి ఒకసారి బర్నర్లను శుభ్రం చేయాలి. దీంతో పాటు గ్యాస్ పైపు, రెగ్యులేటర్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ లీకేజీలు లేకుండా చూసుకోవడం వల్ల పొదుపుతో పాటు ప్రాణ రక్షణ కూడా లభిస్తుంది.

## ఇక నుంచి రైళ్లల్లో
## అలాంటివేమి కుదరదు.
## రైల్వే కీలక నిర్ణయం..!



రైలులో ప్రయాణిస్తున్నప్పుడు మీరు మీ మొబైల్ ఫోన్‌లో పెద్దగా సంగీతం, వీడియోలు ప్లే చేస్తుంటే జాగ్రత్తగా ఉండండి. మీ పక్కన కూర్చున్న ప్రయాణికులు ఫిర్యాదు చేయవచ్చు.

అలాగే మీపై చర్యలు తీసుకోవచ్చు. అటువంటి ప్రయాణికులపై దక్షిణ రైల్వే కఠినమైన చర్యలు జారీ చేసింది. బహిరంగ ప్రదేశాలలో మొబైల్ ఫోన్‌లలో పెద్దగా కంటెంట్ ప్లే చేయడం ఇతర ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తుందని రైల్వే పేర్కొంది. ఇటువంటి ప్రవర్తనను అరికట్టడానికి, ప్రయాణికులకు నియమాలపై అవగాహన కల్పిస్తారు. ఉల్లంఘించిన వారి పై చర్యలు తీసుకుంటారు.

తన అన్ని డివిజన్లకు పంపిన ఒక సర్క్యులర్‌లో, రైల్వే స్టేషన్లలో, రైలు కోచ్‌లలో మొబైల్ ఫోన్‌లలో పెద్ద శబ్దంతో సంగీతం లేదా వీడియోలు ప్లే చేసే ధోరణి పెరుగుతున్న తీరుపై దక్షిణ రైల్వే ఆందోళన వ్యక్తం చేసింది. రైల్వేల ప్రకారం, మొబైల్ ఇంటర్నెట్ సులభంగా అందుబాటులో ఉండటం వల్ల, బహిరంగ ప్రదేశాలలో స్పీకర్ మోడ్‌లో వీడియోలు, ఇతర కంటెంట్‌ను ప్లే చేయడం సర్వసాధారణం అవుతోంది. ఇది తోటి ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగించడంతో పాటు, ప్రయాణ వాతావరణాన్ని కూడా దిగజార్చుతుంది.

రూ. 1000 జరిమానాతో పాటు రైలు నుంచి దించేయడం కూడా..: సంబంధిత చట్టపరమైన నిబంధనలను ఉటంకిస్తూ, అటువంటి కేసులలో చర్యలు తీసుకోవాలని దక్షిణ రైల్వే అధికారులను ఆదేశించింది. ఈ తాజా సర్క్యులర్ ప్రకారం, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన ప్రయాణికుడికి రూ. 1,000 వరకు జరిమానా విధించవచ్చు. అవసరమైతే వారిని రైలు కోచ్ నుండి తొలగించవచ్చు. అంతేకాకుండా, ఎవరైనా గొడవ సృష్టిస్తే, వారి పై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవచ్చు.

రైల్వేలు ఏ చట్టాన్ని ఉదహరించాయి?: తన ఆదేశంలో దక్షిణ రైల్వే రైల్వే చట్టంలోని సెక్షన్ 142ను ఉటంకించింది. నిర్దేశిత నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడానికి టికెట్ తనిఖీదారులు (టీసీలు), సీనియర్ రైల్వే అధికారులు చర్యలు తీసుకోవచ్చని కూడా ఆ సర్క్యులర్‌లో పేర్కొంది. ఈ విషయాన్ని రైల్వే బోర్డుకు కూడా తెలియజేసింది.

జూలై 2012లో జారీ చేసిన మునుపటి బోర్డు ఆదేశాన్ని కూడా రైల్వేలు ఉటంకించాయి. ఆ సమయంలో బిగ్గరగా మొబైల్ ఫోన్ కాల్స్ చేయడం, సుదీర్ఘ సంభాషణలు, అభ్యంతరకరమైన రింగ్‌టోన్‌ల వంటి వాటిపై కూడా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు, మొబైల్ ఇంటర్నెట్ వాడకం, వీడియో చూడటం లాంటి అలవాట్లు పెరగడంతో ప్రయాణికులలో అవగాహన పెంచాల్సిన అవసరాన్ని రైల్వేలు పునరుద్ఘాటించాయి. స్టేషన్లు, రైళ్లలోని పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్‌ల ద్వారా ప్రయాణికులకు నియమాల గురించి తెలియజేయాలని దక్షిణ రైల్వే తన డివిజన్‌లను ఆదేశించింది. ఈ ప్రచారం హిందీ, ఇంగ్లీషుతో పాటు ప్రాంతీయ భాషలలో కూడా ప్రచారం చేయనున్నారు. ప్రయాణికులు పెద్ద శబ్దంతో వీడియోలు లేదా సంగీతం వినడం, బిగ్గరగా మాట్లాడటం వంటివి మానుకోవాలని కోరతారు.

## దీపావళి నాటికి బంగారం ధరలు
# మరింత తగ్గుతాయా?
## కొనేందుకు ఇదే బెస్ట్ టైమా?



దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ బంగారం కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి ధరల తగ్గుదల కాస్త ఊరటనిస్తోంది. సాధారణంగా ధన త్రయోదశి, దీపావళి, పెళ్లిళ్ల సీజన్‌లో పసిడి కొనుగోళ్లు పెరుగుతాయి.

దీంతో బంగారం ధరలు కూడా మిగిలిన మాసాలతో పోలిస్తే కాస్త ఎక్కువగానే ఉండేవి. అయితే ఈసారి దీపావళి పండుగకు ముందు అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధరలు ఒత్తిడికి గురవుతున్నాయి. మరి పండుగ వేళ ధరలు తగ్గడానికి కారణాలేంటి? ఈ తగ్గుదల మరికొంతకాలం కొనసాగుతుందా?

బంగారం ధరలపై అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు గణనీయమైన ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు ఎక్కువకాలం అధిక స్థాయిలో కొనసాగవచ్చనే అంచనాలు పసిడిపై ఒత్తిడిని పెంచుతున్నాయి. బంగారంపై చేసే పెట్టుబడులపై వడ్డీ రూపంలో ఆదాయం లభించదు. అదే సమయంలో అమెరికా ప్రభుత్వ బాండ్లపై రాబడులు పెరిగితే పెట్టుబడిదారులు బంగారానికి బదులుగా వాటివైపు మొగ్గు చూపే అవకాశం ఉంటుంది. దీంతో పసిడికి డిమాండ్ తగ్గి ధరలు మరింత పడిపోయే అవకాశముంది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు తగ్గితే అది భారత మార్కెట్‌పైనా ప్రభావం చూపుతుంది. అక్టోబర్ 22న అంతర్జాతీయ స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 4,085 డాలర్ల స్థాయికి పడిపోయినట్లు రాయిటర్స్ నివేదించింది. వెండి ధర కూడా తగ్గుదల నమోదు చేసింది. భారత బులియన్ మార్కెట్‌లో 2026 అక్టోబర్ 22న 22 క్యారెట్ల గ్రాము బంగారంపై రూ.155లు తగ్గి రూ.13,235గా ఉండగా.. 24 క్యారెట్ల బంగారంపై రూ.170 తగ్గి రూ.14,438గా ఉంది. అంటే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఒకేరోజు ఏకంగా రూ.1,700 తగ్గింది.

అంతర్జాతీయంగా పలు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో చమురు సరఫరాకు అంతరాయం కలగవచ్చనే ఆందోళనలు క్రూడాయిల్ ధరలను ప్రభావితం చేస్తున్నాయి. చమురు ధరలు పెరిగితే రవాణా, ఉత్పత్తి ఖర్చులు పెరగడంతోపాటు ద్రవ్యోల్బణ భయాలు కూడా అధికమవుతాయి. దీనివల్ల అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను త్వరగా తగ్గించకపోవచ్చనే అంచనాలు బలపడుతున్నాయి. అధిక వడ్డీ రేట్ల పరిస్థితి బంగారం వంటి వడ్డీ ఆదాయం ఇవ్వని పెట్టుబడులకు ప్రతికూలంగా మారుతుంది.

అంతర్జాతీయ మార్కెట్లో బంగారం లావాదేవీలు ప్రధానంగా అమెరికన్ డాలర్లలో జరుగుతాయి. డాలర్ బలపడితే ఇతర కరెన్సీలు ఉపయోగించే కొనుగోలుదారులకు బంగారం ఖరీదైనదిగా మారుతుంది. దీనివల్ల అంతర్జాతీయ డిమాండ్‌పై ఒత్తిడి ఏర్పడే అవకాశముంది. భారత్‌లో బంగారం ధరలు నిర్ణయించడంలో రూపాయి మారకం విలువ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. రూపాయి బలపడితే దిగుమతి చేసుకునే బంగారం ఖర్చు తగ్గే అవకాశం ఉంటుంది. అక్టోబర్ 21న రూపాయి బలపడటం, అంతర్జాతీయ మార్కెట్‌లో బలహీన ధోరణి కలిసి దేశీయ బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపినట్లు పీటీఐ నివేదించింది.

బంగారం ధరలు గతంలో గణనీయంగా పెరిగినప్పుడు తక్కువ ధరలకు కొనుగోలు చేసిన కొందరు పెట్టుబడిదారులు లాభాలను స్వీకరించేందుకు విక్రయాలు చేపడతారు. ఒకేసారి విక్రయాలు పెరిగితే ధరలు తగ్గే అవకాశం ఉంటుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల సవరణకు ఈ లాభాల స్వీకరణ కూడా ఒక కారణం కావచ్చు. దీపావళి సమీపిస్తున్నందున ధరలు తప్పనిసరిగా పెరుగుతాయని లేదా తగ్గుతాయని చెప్పలేం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలు, డాలర్ కదలికలు, చమురు ధరలు, భౌగోళిక రాజకీయ పరిణామాలు బంగారం, వెండి ధరలను నిర్ణయిస్తాయి. పండుగ సీజన్‌తో పాటు పెళ్లిళ్ల సీజన్ కావడంతో భారత్‌లో డిమాండ్ పెరగడం తత్కాలికంగా ధరలకు కొంత మేర మద్దతు ఇచ్చే అవకాశం ఉంటుంది.

బంగారం కొనాలనుకునేవారు ఒకరోజు ధర తగ్గిందని మాత్రమే నిర్ణయం తీసుకోకుండా, తమ అవసరాలు, బడ్జెట్‌ను పరిగణనలోకి తీసుకోవాలి. ఆభరణాలు కొనుగోలు చేసేటప్పుడు స్వచ్ఛత, హాల్‌మార్క్, తరుగు, మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ వంటి అంశాలను కూడా పరిశీలించాలి. ధరల తగ్గుదల కొనుగోలుదారులకు ఊరటనిచ్చినా, భవిష్యత్తులో ధరలు ఎలా మారతాయో ఖచ్చితంగా అంచనా వేయడం సాధ్యం కాదు.



## విద్యుత్ లైన్‌లకు అడ్డుగా ఉన్న చెట్లు తొలగింపు



**కమలాపూర్, (సింగిడి):** విద్యుత్ శాఖ ఎడి వంశీకృష్ణ, ఎఇ సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని మర్రిపల్లి గూడెం సబ్ స్టేషన్ పరిధిలో నిరంతరం విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా 33/11కేవీ విద్యుత్ లైనుకు పలు చోట్ల అనుకోని ఉన్న చెట్ల కొమ్మలను బకెట్ లాడర్ సహాయంతో తొలిగించారు. ఈ కార్య క్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ జంపన్న, ఏఎల్ఎంలు సక్రూ,శ్రీనివాస్, చిలువేరు రాజు, క్రాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కమలాపూర్ ,(సింగిడి):**కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటేశ్వర్ పల్లి గ్రామంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 72 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జ్వరంతో పాటు ఇతర అనారోగ్య లక్షణాలు ఉన్న 9 మంది నుండి రక్త నమూనాలను సేకరించి డెంగ్యూ, మలేరియా తదితర పరీక్షలు నిర్వహించారు. గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రోహిత్, సర్పంచ్ పెండ్యాల మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మాందాటి రాజు, ఏఎన్ఎం సుజాత, హెల్త్ అసిస్టెంట్లు బాబు, గోవర్ధన్, ఆశా కార్యకర్తలు అనురాధ, కవిత, మౌనిక, సునీత, రజితతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కమ్మర్‌ఖాన్‌పేటలో లేబర్ కార్డుల ప్రత్యేక డ్రైవ్



**ధర్మారం (సింగిడి):**మండలంలోని కమ్మర్‌ఖా న్‌పేట గ్రామంలో సర్పంచ్ ఇరుగురాల మహేష్ ఆధ్వర్యంలో గురువారం లేబర్ కార్డుల ప్రయోజనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ 21 నుంచి 57 ఏళ్ల వయస్సు ఉన్న అర్హులందరూ లేబర్ కార్డులు పొందాలని, వాటి ప్రయోజనా లను వివరించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రమోద్, కార్యదర్శి, వార్డు సభ్యులు, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, వీఓఏలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### ప్రాథమిక పాఠశాలలో...

## ప్రత్యేక తరగతులు.

**హెచ్ఎం నూతి మల్లన్న నూతన ఓరవడి.**

**తల్లిదండ్రులతో ప్రశంసలు అందుకుంటున్న హెచ్ ఎం.**




**ధర్మారం (సింగిడి):**మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల కోరిక మేరకు గురువారం నుండి ప్రత్యేక తరగతులను సాయంత్రం 4:00 నుండి 5:00 గంటల వరకు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించడం, వెనుకబడిన విద్యార్థులకు అదనపు శిక్షణ ఇవ్వడం, పరీక్షలకు మెరుగ్గా సిద్ధం చేయడమే ఈ ప్రత్యేక తరగతుల లక్ష్యమని అన్నారు. ఈ ప్రత్యేక తరగతులను వినియోగించుకొని విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరచుకోవాలని కోరారు. తల్లిదండ్రులు సహకరించి పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని కోరా రు. ప్రతీ రోజు నిర్వహించే ఈ ప్రత్యేక తరగతుల నిర్వహ ణలో ప్రధానోపాధ్యాయులతో బాటు విద్యావాలంటీర్ లు అరుణశ్రీ, సౌజన్య లు సేవలు అందించస్తున్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో సర్కారు బడి..

# నూతన భవనం నిర్మించాలి..

**- విద్యకై విద్యార్థుల అవస్థలు**
**- దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని తల్లిదండ్రుల ఆవేదన**
**ఎంఈఓకు వినతి పత్రం అందజేసిన సర్పంచ్ విజయకౌర్**



**డోర్నకల్/మరిపెడ (సింగిడి):**మరిపెడ మండలం బొట్య తండా పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలకు నూతన భవనం నిర్మించి విద్యార్థులకు సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించాలని గ్రామ సర్పంచ్ విజయకౌర్ అధికారులను కోరారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఎంఈఓకు సర్పంచ్ విజయకౌర్ వినతి పత్రం అందజేశారు. గ్రామంలో సరైన ప్రభుత్వ పాఠశాల సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ఆమె తెలిపారు. చిన్నారులను ప్రతిరోజూ దూర ప్రాంతాల్లోని పాఠశాలలకు పంపించేందుకు తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు స్థానికంగానే నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బొట్య తండాలో నూతన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని నిర్మించడంతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సర్పంచ్ విజయకౌర్ విజ్ఞప్తి చేశారు. పాఠశాల భవన నిర్మాణానికి అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# బీసీలకు జనాభా ప్రాతిపదికన వాటా కల్పించాలి

**బీసీ హక్కుల సాధన సమితి మహాసభలను విజయవంతం చేయాలి**

**నల్లబెల్లి, (సింగిడి):**బీసీల కులాల వారీ జనాభా లెక్కలు చేపట్టి, జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో తగిన వాటా కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి డిమాండ్ చేశారు. అక్టోబరు 16న వరంగల్ పట్టణంలోని శిలానగర్ రాజశ్రీ గార్డెన్‌లో నిర్వహించనున్న బీసీ హక్కుల సాధన సమితి రెండో జిల్లా మహాసభల కరపత్రాలను గురువారం నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవర ణలోఆవిష్కరించారు. మాజీ సర్పంచ్ కొత్తపల్లి కోరిలింగాచారితో కలిసి కుమారస్వామి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నిర్వహించే జనాభా లెక్కల్లో బీసీల కులాల వారీగా జనాభాను నమోదు చేయాలని కోరారు. ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ నంబర్ కేటాయించాలని అన్నారు. జనాభా లెక్కల ఆధారంగా విద్య, ఉద్యోగాలు, స్థానికసంస్థలు, అసెంబ్లీ, పార్లమెంట్, బడ్జెట్ తదితర రంగాల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం, వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కులను సాధించేందుకు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడమే మహాసభల ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా 12 మండలాల నుంచి వందలాది మంది ప్రతినిధులు మహాసభలకు హాజరుకానున్నట్లు చెప్పారు. మహాసభల విజయవంతానికి పోస్టర్లు, మైక్ ప్రచారం, ప్రచార జాత తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కుమారస్వామి కోరారు. కార్యక్రమంలో పరికి కర్నేలు, కడియాల క్రాంతికుమార్, బొద్దుల దశరథం, పున్నం రాజు, మేరగుర్తు సారయ్య, పరికి బాబురావు, పరికి సత్యం, దిండు భరత్ తదితరులు పాల్గొన్నారు.



# మరిపెడ పీహెచ్‌సీలో లెప్రసీపై అవగాహన శిక్షణ

**డాక్టర్ గుగులోత్ రవి**

**డోర్నకల్/మరిపెడ (సింగిడి):**మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్) స్థానిక వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో గురువారం లెప్రసీ (కుష్ఠు) వ్యాధిపై ప్రత్యేక అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ లెప్రసీ ట్రైనింగ్ సెంటర్ టీం జాయింట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై. సుష్మ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వై. సుష్మ లక్ష్మి మాట్లాడుతూ, సమాజంలో కుష్ఠు వ్యాధి పట్ల ఉన్న అపోహలను తొలగించాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బందిపై ఉందన్నారు. వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా వైకల్యాన్ని నివారించవచ్చని తెలిపారు. అనంతరం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆశాలు (అశాలు),ఏఎన్ఎంలు, ఎంహెచ్ఎల్పిఎస్, మరియు పిడిఎమ్ఓ సూపర్‌వైజర్లకు లెప్రసీ వ్యాధి ప్రధాన లక్షణాలు,అనుమానితులను గుర్తించే విధానం మరియు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన సర్వే ప్రక్రియపై సమగ్ర శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డాక్టర్ స్వామి, డాక్టర్ కిరణ్, డీపీఎంవో శ్రీనివాస్ రెడ్డి, లౌర్డమ్మా, మంగమ్మ, మరియు స్థానిక ఎన్ హెచ్ ఎల్ పి ఎస్ లు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సభ్యుల హాజరు లేకుండా పీఏసీఎస్ మహాసభ ఎలా నిర్వహిస్తారు?

**క్వారం, హాజరు రిజిస్టర్‌పై విచారణ జరపాలి: బీజేపీ మండల అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్.**

**నల్లబెల్లి, (సింగిడి):**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) మహాసభ నిర్వహణ తీరుపై బీజేపీ మండల అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. సంఘంలోని సభ్యుల హాజరు అత్యల్పంగా ఉన్నప్పటికీ మహాసభ నిర్వహించడంపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నల్లబెల్లిలోని బీజేపీ మండల కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వినయ్‌గౌడ్ మాట్లాడుతూ.. పీఏసీఎస్ వంటి సహకార సంఘాల కీలక, సమావేశాల్లో సభ్యుల భాగస్వామ్యం ఉండాలని అన్నారు. మొత్తం సభ్యుల సంఖ్య ఎంత, మహాసభకు ఎంతమంది హాజరయ్యారు, నిబంధనల ప్రకారం అవసరమైన క్వారం ఉందా లేదా అనే అంశాలను అధికారులు స్పష్టం చేయాలని కోరారు. మహాసభకు సంబంధించిన హాజరు రిజిస్టర్, సమావేశ నోటీసు, క్వారం వివరాలు, తీర్మానాల పుస్తకం తదితర రికార్డులను అధికారులు వెంటనే పరిశీలించాలని ఆయన కోరారు. హాజరు రిజిస్టర్‌లో నమోదైన వివరాలు వాస్తవమేనా, సమావేశం నిబంధనలకు అనుగుణంగా జరిగిందా అనే విషయాలపై విచారణ చేపట్టాలని అన్నారు. విచారణలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభ్యుల హక్కులు, భాగస్వామ్యాన్ని పరిగణనలోకి,తీసుకోకుండా మహాసభ నిర్వహించినట్లయితే దానిపై అధికారులు స్పష్టత ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు వల్లే పర్వాతలు, ధర్మారం క్రాంతికుమార్, సుధాగాని ప్రమోద్, తిమ్మాపురం శివ, ఈర్ల రవి, కొత్తపెల్లి, మధుకర్, కక్కెర్ల రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే కీలకం సర్పంచ్ బండి వనజ



**కమలాపూర్, (సింగిడి):**గామాభివృద్ధి కి ప్రజల భాగస్వామ్యమే కీలకమని సర్పంచ్ బండి వ–నజ కళాధర్ అన్నారు.గ్రామీణ వ్యవసాయ పనుల అనుభవ కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు గురువారం మండలంలోని గూడూరు గ్రామంలో పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ పి ఆర్ ఎ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో గ్రామంలోని వ్యవసాయ పరిస్థితులు, సహజ వనరులు, రైతుల సమస్యలు, గ్రామాభివృద్ధికి అవసరమైన అంశాలను గుర్తించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామ ప్రజలు, రైతులతో కలిసి పి ఆర్ ఎ మ్యాపింగ్, వనరుల గుర్తింపు, గ్రామ సమస్యల విశ్లేషణ వంటి అంశాలపై చర్చించారు. గ్రామస్థుల అనుభవాలు, అభిప్రాయాలను సేకరించి, వాటిని గ్రామాభివృద్ధి ప్రణాళికలో భాగం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ బండి వ–నజ కలాధర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామంలోని సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు విద్యార్థులు నిర్వహించిన పి ఆర్ ఎ కార్యక్రమం ఉపయోగకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు గ్రామీణ సామాజిక పరిస్థితులు, వ్యవసాయ సమస్యలు,రైతుల అవసరాలు, భాగస్వామ్యగ్రామీణ అభివృద్ధి విధానాల పై ప్రత్యక్ష అనుభవం లభించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులతో ప్రత్యక్షంగా పనిచేయడం ద్వారా విద్యార్థులకు వ్యవసాయ రంగంలోని వాస్తవ పరిస్థితులపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. రైతుల సమస్యలను అర్థం చేసుకోని, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని వారికి చేరవేయడంలో వ్యవసాయ విద్యార్థులు వారధిగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ యూనివర్సిటీ డీన్ డా భూపాల్ రాజ్, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ పాండ్ నిర్మాణ పనుల పరిశీలన

**భిక్కనూర్,(సింగిడి):**వీబీ–జీ రామ్‌జీ పథకం కింద పెద్దమల్లారెడ్డి గ్రామంలో చేపడుతున్న ఫామ్ పాండ్ నిర్మాణ పనులను ఎంపీడీవో సవితారెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి పరిశీలించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకుని రైతులకు ఉపయోగపడేలా పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరు సాయిగౌడ్, ఉపసర్పంచ్ పొట్టూరి చైతన్య కొండల్‌రెడ్డి, వార్డు సభ్యులు రాధ, నరసింహులు, వడ్ల శ్రీనివాస్, మాధవరెడ్డి, ఎల్లంరాజు కాంతి, నరసింహులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ కొండల్‌రెడ్డి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



## ఖిలవనపర్తిలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

**పారిశుధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్.**

**ధర్మారం (సింగిడి):**స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం లో భాగంగా ఈరోజు ఖిలావనపర్తి గ్రామంలో సర్పంచ్ మోతె కనకయ్య ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులతో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శ్రమదానం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం పంచాయతీ పారిశుధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించి, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఎంతో శ్రమకోర్చి పనిచేస్తూ, ఊరు పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని ఈ సందర్భంగా సర్పంచ్ మోతె కనకయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సెక్రటరీ మారుతి, ప్రజలు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ రోడ్డులో ఘనంగా బొడ్డెమ్మ సంబరాలు



**నల్లబెల్లి, (సింగిడి):** నల్లబెల్లి మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ రోడ్డు కాలనీలో బొడ్డెమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ సంప్రదాయ పండుగల్లో ప్రత్యేక ప్రాధాన్యమున్న బొడ్డెమ్మ వేడుకలను మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డెమ్మను వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బొడ్డెమ్మ చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలు పాడారు. చిన్నారులు, యువతులు సైతం ఉత్సాహంగా పాల్గొనడంతో కాలనీలో పండుగ సందడి నెలకొంది. బొడ్డెమ్మ వేడుకల్లో సామూహికంగా పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాలు, కోలాటాలతో మహిళలు ఆనందాన్ని పంచుకున్నారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించడంలో ఇటువంటి వేడుకలు కీలకంగా నిలుస్తాయని స్థానికులు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ రోడ్డు కాలనీలో ప్రారంభమైన బొడ్డెమ్మ సంబరాలతో వీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. రానున్న రోజుల్లోనూ బొడ్డెమ్మ వేడుకలను సామూహికంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## గెస్ట్ స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**- మల్హర్ మండల అభ్యర్థులకు ప్రాధాన్యత**
**- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్. పూర్ణచందర్**




**మల్హర్, (సింగిడి):** మం డలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్‌లో తాత్కాలిక ప్రాతి పదికన గెస్ట్ స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టును భర్తీ చేయనున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్. పూర్ణచందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపా రు.ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బోధించేందుకు నియమించే ఈ పోస్టుకు నెలకు రూ. 16,500 గౌరవ వేతనం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. బి.ఎడ్ (స్పెషల్ ఎడ్యుకేషన్) లేదా సాధారణ బి.ఎడ్‌తో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్‌లో డిప్లొమా కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. మల్హర్ మండలానికి చెందిన అర్హులైన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 2 నుంచి 7వ తేదీ వరకు తమ దరఖాస్తులను ఎడ్లపల్లి మోడల్ స్కూల్‌లో సమర్పించాలని ప్రిన్సిపాల్ కోరారు

## పెద్ది సుదర్శన్‌రెడ్డికి శాసనసభ నివాళి

**సంతాప తీర్మానం ప్రతిని కుటుంబ సభ్యులకు అందజేత.**

**నల్లబెల్లి, (సింగిడి):** నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతికి తెలంగాణ శాసనసభ ఘనంగా,నివాళు లర్పించింది. ఆయన రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలను స్మరిస్తూ సెప్టెంబరు 8న శాసనసభలో సంతాప తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ సంతకం చేసిన సంతాప తీర్మానం ఫొటోకాపీని గురువారం పెద్ది సుదర్శన్‌రెడ్డి సతీమణి, వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డికి నల్లబెల్లి మండల తహసీల్దార్ ముప్పు కృష్ణ అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రజా జీవితంలో అందించిన సేవలను శాసనసభ స్మరించింది. ఆయన మృతిపట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకసంతప్త కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపింది. సంతాప తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించి, దివంగత మాజీ ఎమ్మెల్యేకు శ్రద్ధాంజలి ఘటిస్తూ కొద్దిసేపు మౌనం పాటించింది. శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ సంతకంతో కూడిన ఈ అధికారిక సంతాప తీర్మానం ప్రతిని కుటుంబ సభ్యులకు అందజేయడం ద్వారా పెద్ది సుదర్శన్‌రెడ్డి సేవలను శాసనసభ తరఫున మరోసారి గుర్తు చేసినట్లయింది.

## అసెంబ్లీ తీర్మాన ప్రతిని పెద్ది స్వప్నకు అందించిన తహసిల్దార్



**నర్సంపేట, (సింగిడి):** మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపై తెలంగాణ శాసనసభ ఆమోదించిన సంతాప తీర్మాన ప్రతిని నల్లబెల్లి తహసీల్దార్ పెద్ది స్వప్న కి గురువారం అందించారు. సెప్టెంబర్ 8న తెలంగాణ శాసనసభలో పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపై సంతాప తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆయన ప్రజలకు అందించిన సేవలను సభ స్మరించుకుంది. అనంతరం ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ సభ కొద్ది సేపు మౌనం పాటించింది. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ సంతకం చేసిన తీర్మాన ప్రతిని అక్టోబర్ 1న నల్లబెల్లి తహసీల్దార్ పెద్ది స్వప్నకు అందించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలను స్మరించుకున్నారు.

## పందిళ్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నేటి నుంచి అల్పాహారం



**హుస్నాబాద్ (సింగిడి):** పందిళ్ల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ గురువారం నుంచి తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం అందించనున్నారు. విద్యార్థులకు ప్రతిరోజూ పౌష్టికమైన అల్పాహారం అందించడంతో పాటు వారి తల్లిదండ్రులపై కొంతమేర ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు. విద్యార్థులు ఉదయం అల్పాహారం తీసుకుని పాఠశాలకు హాజరుకావడం ద్వారా ఆరోగ్యంగా ఉంటూ చదువుపై మరింత శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా VHND



**బుగ్గారం,(సింగిడి):** గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గ్రామ ఆరోగ్య, పోషణ దినోత్సవం (VHND) నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పోషకాహారం, టీకాలు, పరిశుభ్రత, రక్తహీనత నివారణపై అవగాహన కల్పించారు. చిన్నారుల బరువు, ఎత్తును పరిశీలించి అవసరమైన మందులు, పోషక పదార్థాలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ పర్స రమేష్, ఉప సర్పంచ్ నర్ల బుచ్చయ్య, మీనూ సహాన్య, ANM శైలజారాణి, రజనీ, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్‌లో భాగంగా 'ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్' కార్యక్రమం



**బుగ్గారం, (సింగిడి):** స్వచ్ భారత్ మిషన్‌లో భాగంగా బుగ్గారం గ్రామంలో 'ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీడీవో, ఎంపీఓ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యువకులు పాల్గొని పారిశుధ్య పనులు చేపట్టారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు.

## రజక సంఘము అధ్యక్షులుగా దురిశెట్టి సాంబయ్య



**కమలాపుర్ (సింగిడి)::** మండలంలోని వంగపల్లి గ్రామ రజక సంఘం నూతన అధ్యక్షులుగా దురిశెట్టి సాంబయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం గ్రామ రజక సంఘము భవనంలో సభ్యులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు దూరిశెట్టి సాంబయ్య, ఉపాధ్యక్షులు దేవరాజు పాపయ్య, కోశాధికారి పైండ్ల రాకేష్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులు సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దురిశెట్టి శివ, కొలిపాక సురేష్, లింగయ్య, కొమురయ్య, చంద్రమౌళి, దురిశెట్టి రవి, భార్గవ్ ,శివ, కొలిపాక కుమారస్వామి, పైతరి శంకర్, రమేష్, దేవరాజు ఓదెలు, చేరాలు, అంజేశ్, పలువురు సంఘము సభ్యులు పాల్గొన్నారు.

# కోర్టు విస్తరణకు స్థలం కోసం కృషి చేస్తా..






### - ఇరిగేషన్ శాఖ భూమి బదలాయింపుపై అధికారులతో చర్చిస్తా

**మెట్ పల్లి (సింగిడి)::** మెట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్ విస్తరణకు అవసరమైన అదనపు స్థలం కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్ తెలిపారు. బార్ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు గురువారం కోర్టు కాంప్లెక్స్‌ను ఆనుకుని ఉన్న ఎస్సారెస్పీ భూమిని ఆయన పరిశీలించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎస్సారెస్పీ భూమి కోర్టు కాంప్లెక్స్ విస్తరణకు అనుకూలంగా ఉందని న్యాయవాదులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ భూమిని ఇరిగేషన్ శాఖ నుంచి కోర్టు అవసరాలకు బదలాయించే అంశంపై రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు సంబంధిత అధికారులతో చర్చిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కోర్టు కాంప్లెక్స్ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ గదిలో న్యాయవాదులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. న్యాయవాదుల సంక్షేమానికి అవసరమైన ప్రభుత్వ సహాయం అందేలా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. న్యాయవాదులు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తానని చెప్పారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదు లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, ఉపాధ్యక్షురాలు ఎం. సుమలత, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, గండ్ర ప్రవీణ్‌రావు, కట్టా నర్సాగౌడ్, పుప్పాల లింబాద్రి, ఎలాముల రాంబాబు, ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, కాజీపేట స్రవంతి, ఆకుల ప్రవీణ్, ఆకుల మానస, మోరపు చిరంజీవి, కడారి యుగందర్, లోకిని సుమిత్, సామ అనిరుద్, వంగ వేణు, అంగడి పురుషోత్తం, రజిత తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ పాఠశాలలో బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ప్రారంభం







### సర్పంచ్ పోలు సంపత్ చేతుల మీదుగా ప్రారంభం

**హుస్నాబాద్ (సింగిడి):** హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థుల అల్పాహార కార్యక్రమాన్ని గురువారం గ్రామ సర్పంచ్ పోలు సంపత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం అందించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బంక చందు మా ట్లాడుతూ పేద విద్యార్థులకు ఈ అల్పాహార కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుని నాణ్యమైన విద్యను పొందాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెన్నరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులు ఆకలితో ఉండకుండా చదువులో రాణించాలనే ఉద్దేశంతో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. కడుపునిండా పోషకాహారం తీసుకున్నప్పుడే విద్యార్థులు చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించగలరని తెలిపారు. కరీంనగర్‌లో మెగా కిచెన్‌ను ప్రారంభించి, దాని ద్వారా విద్యా ర్థులకు నాణ్యమైన అల్పాహారం అందించేలా చర్యలు చేప ట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు వంకాయల రాజు, దానవేణి రమేష్, పోలు రాజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీరాములపల్లి పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం పంపిణీ





**హుస్నాబాద్ (సింగిడి):** కోహెడ మండలం శ్రీరాములపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పోలు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం అందించారు. ప్రభుత్వం, హరే కృష్ణ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పౌష్టికమైన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యంతో పాటు చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోలు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో మరింతగా రాణించగలరని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అల్పాహారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి దోహదపడే ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చల్ల తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు చిట్యాల సంపత్, జాగిరి లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి స్వరూప, వీవో-1, వీవో-2 అధ్యక్షురాలు కొమ్మిడి లలిత, జేరిపోతుల రేణుక, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్ మహేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుకు అడ్డంకి రాకూడదంటూ.. ఆపన్నహస్తం!





### విద్యార్థిని పైచదువులకు రూ.10 వేల ఆర్థిక సాయం

### అవసరంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన వ్యాల్ల హరీష్ రెడ్డి

### చదువే భవిష్యత్తుకు బాట.. విద్యార్థులను ప్రోత్సహించాలి: పోలాడి శ్రీనివాసరావు

**గోదావరిఖని (సింగిడి):** ఆర్థిక ఇబ్బందులతో చదువును కొనసాగించేం దుకు ఇబ్బంది పడుతున్న విద్యార్థినికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆర్థిక చేయూత అందించారు. ఆటో యూనియన్ జేఏసీ నాయకుడు ఎస్.కె. జబ్బర్ కుమార్తె పైచదువుల కోసం ఆర్థిక సహాయం అవసరమని తెలుసుకున్న ఆటో సేవా సమితి అధ్యక్షుడు కడార్ల శ్రీధర్ ఈ విషయాన్ని వ్యాల్ల హరీష్ రెడ్డి దృష్టికి సుకెళ్లారు. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన వ్యాల్ల హరీష్ రెడ్డి రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. గురువారం ఈ మొత్తాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోలాడి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఎస్.కె. జబ్బర్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

**నిరుపేదలకు అండగా..**

ఈ సందర్భంగా పోలాడి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు వ్యాల్ల హరీష్ రెడ్డి తనవంతు సహకారం అందిస్తూ సేవా కార్యక్రమాల్లో ముందుంటున్నారని తెలిపారు. విద్యార్థుల చదువుకు ప్రోత్సాహం అందించడం అభినందనీయమన్నారు.

**యువతకు మరింత ప్రోత్సాహం**

**అవసరం**

రామగుండం ప్రాంతంలో విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు వారికి అవసరమైన సమయంలో అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చౌరస్తా-2 ఆటో యూనియన్ అధ్యక్షులు ఎం.డి. అన్ను, ఆటో జేఏసీ ఇన్‌చార్జ్ మడిపెద్ది రమేష్, నారుమళ్ల రమేష్, బండి రాజు, మామిడి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి మండలంలో ఎస్‌హెచ్‌జీ, వీఓల గ్రేడింగ్‌పై శిక్షణ కార్యక్రమం



**నల్లబెల్లి, (సింగిడి):** నల్లబెల్లి మండలంలో స్వయం సహాయక సంఘాలు (ఎస్‌హెచ్‌జీ), గ్రామ సంఘాలు (వీఓ), మండల సమైక్య (ఎంఎస్) గ్రేడింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్టేట్ సీనియర్ సీఆర్‌పీలు ఎల్.సంగీత, డి.రాజ్యలక్ష్మి శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌జీ, వీఓ, ఎంఎస్ గ్రేడింగ్‌కు సంబంధించిన అంశాలు, సంఘాల పనితీరును అంచనా వేసే విధానం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వివరించారు. సంఘాలు నిబంధనల ప్రకారం కార్యకలాపాలు నిర్వహిస్తూ, అవసరమైన రికార్డులను సక్రమంగా నమోదు చేసుకోవాల్సిన విధానాన్ని వివరించారు. ఇలాంటి శిక్షణలు సంఘాల నిర్వహణ, పనితీరు మెరుగుపర్చుకోవడానికి దోహదపడతాయి. కార్యక్రమంలో మండల సమైక్య ఓబీలు, గ్రామ సంఘాల ప్రతినిధులు, సీసీలు, అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు. గ్రేడింగ్ ప్రక్రియపై అవగాహన పెంచుకుని సంఘాల పనితీరును మరింత సమర్థంగా, నిర్వహించేందుకు శిక్షణ ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## పిల్లల చేతికి వాహనం ఇవ్వొద్దు.. మైనర్ డ్రైవింగ్‌పై డీటీఓ హెచ్చరిక

### మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టేందుకు హుస్నాబాద్ పైలెట్ ప్రాజెక్ట్ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు.. ప్రభుత్వ పాఠశాలల్లో గోడలపై ప్రచార సందేశాలు






**హుస్నాబాద్ (సింగిడి):** మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ యోగేశ్వర్ జాదవ్ సూచించారు. మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టి రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసినట్లు తెలిపారు. మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురికావడంతో పాటు ఇతరుల ప్రాణాలకు సైతం ముప్పు ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రత్యేక చర్యలు చేపడు తున్నట్లు వెల్లడించారు. మైనర్ వాహనం నడుపుతు న్నట్లు గుర్తిస్తే నిబంధనల ప్రకారం వాహనానికి సంబంధించిన పత్రా లను ఏడాది పాటు రద్దు చేసే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపా రు. మైనర్ డ్రైవింగ్‌కు సంబంధించి చట్టపరమైన నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిం చారు. మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభు త్వ ఉన్నత పాఠశాలల్లో గోడలపై ప్రచార సందేశాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. చిన్న వయస్సులో వాహనాలు నడపడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినే అవకాశం ఉందని, తల్లిదం డ్రులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయరాదని పేర్కొన్నారు. మైనర్ డ్రైవింగ్‌కు అడ్డుకట్ట వేసి రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా హుస్నాబాద్‌లో చేపడుతున్న పైలెట్ ప్రాజెక్ట్‌ను విజయవంతం చేసేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని డీటీఓ యోగేశ్వర్ జాదవ్ కోరారు.

## వృద్ధులపట్ల కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపెట్టాలి



**కమలాపూర్, (సింగిడి):** మండలంలోని కానిపర్తి పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్యమందిర కేంద్రంలో గురువారం వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధుల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వృద్ధుల సంరక్షణ సేవలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో అందించే విస్తృత సేవలపై అవగాహన కల్పించారు. అలాగే టెలీ-మానస్ ఆలనా/పాలియేటివ్ కేర్ సేవలు, రక్తపోటు, మధుమేహం, మానసిక ఆరోగ్యం, తదితర అంశాలపై ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. వృద్ధులు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించడంతో పాటు, వారి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా ప్రతిరోజూ క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. వృద్ధుల ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైన సమయంలో సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. వృద్ధుల పట్ల కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, వారి శారీరక , మానసిక ఆరోగ్యానికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా అరుణ్ కుమార్, ఏఎన్ఎం లావణ్య, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముల్కనూర్‌లో పుట్టగొడుగుల్లా ఇసుక డంపులు!

### అక్రమ ఇసుక దందాపై అధికారుల మౌనం ఎందుకు?



**భీమదేవరపల్లి, (సింగిడి):** హనుమకొండ జిల్లా భీమదే వరపల్లి మండలంలోని మేజర్ గ్రామమైన ముల్కనూర్‌లో ఇసుక డంపులు పుట్టగొడుగుల్లా వెలు స్తున్నాయన్న ఆరో పణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఇసుకను నిల్వ చేసి, అక్కడి నుంచి విక్రయాలు సాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామ పరిధిలో పలుచోట్ల ఇసుకను పెద్ద మొత్తంలో డంపులు ఏర్పాటు చేసినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇసుక నిల్వలు, రవాణా, విక్రయాలకు సంబంధించి నిబంధనలు పాటిస్తున్నారా? అనుమతులు ఉన్నాయా? అనే విషయాలపై అధికారులు తనిఖీలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. అ ధికారుల పర్య వేక్షణ లేకపోవడంతోనే ఇసుక డంపుల సంఖ్య పెరుగుతోందా? లేక నిబంధనల ప్రకారమే వ్యాపారం జరుగుతోందా? అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. అక్రమంగా ఇసుక నిల్వలు ఉన్నట్లయితే వాటిపై చర్యలు తీసుకోవాలని, అనుమ తులు ఉన్నట్లయితే వాటి వివరాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

**తనిఖీలు ఎప్పుడు?**

ముల్కనూర్‌లో ఇసుక డంపులపై సంబంధిత రెవెన్యూ, మైనింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. ఇసుక డంపుల వెనుక అసలు కథేంటి? ఎవరి అనుమతులతో నిర్వహిసున్నారు? అధికారుల అండ ఉందన్న ఆరోపణల్లో వాస్తవమెంత? అన్నది అధికారుల తనిఖీలతోనే తేలాల్సి ఉంది.

## వడ్డాట్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం...



**ఆర్మూర్, ( సింగిడి):**బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని వడ్యాట్ గ్రామంలో ఐకెపి ద్వారా వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. వరి కొనుగోలు కేంద్రం వద్ద స్థానిక సర్పంచ్ ఎర్రం శీను, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగుల నవీన్ ఆధ్వర్యంలో, మండల ఉపాధ్యక్షుడు పెండెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. రైతుల సౌకర్యార్థం గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ముందస్తుగా ఏర్పాటు చేయడం పట్ల సీఎం ముఖ్యమంత్రి కి, ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సునీల్ కుమార్ రెడ్డికి రైతులతరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఐకెపి సీసీ సంతోష్ కుమార్,మండల సెక్రెటరీ విజయ్, దాపరవి, జిఎంరెడ్డి,నందంగౌడ్ బీసీ సెల్ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్,నీరడి శ్రీధర్,మధుగౌడ్,నక్క నరసయ్య, కత్తి గంగాధర్ గౌడ్, చంద్రకాంత్ రెడ్డి, ఐకెపి సీఏలు స్వప్న, సుజాత, తదితరులు, పాల్గొన్నారు.

## కాటారం అభివృద్ధిపై పుట్ట మధు వ్యాఖ్యలు అవాస్తవం

### పుట్ట మధుకు కాంగ్రెస్ నేతల హితవు



**కాటారం, ( సింగిడి):** కాటారం మండల కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తెప్పల దేవేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు.కాటారం మండల కేంద్రంలోని శ్రీపాద కూరగాయలు –మాంసాహార మార్కెట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యే దశకు చేరుకున్నాయని తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో మార్కెట్ నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ అభివృద్ధి జరగలేదన్నట్లుగా పుట్ట మధు మాట్లాడటం సరికాదన్నారు. వాస్తవాలను తెలుసుకుని విమర్శలు చేయాలని సూచించారు.గతంలో అధికారంలో ఉన్న సమయంలో ప్రజల సమస్యలను పట్టించుకోలేదని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులపై రాజకీయ విమర్శలు చేయకుండా ప్రజల సమస్యలపై ప్రతిపక్షంగా బాధ్యతాయుతంగా మాట్లాడాలని హితవు పలికారు. కాటారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి అర్థమవుతుందని అన్నారు.ఈ సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్ పిల్లమరి రమేష్, కాళేశ్వరం టెంపుల్ డైరెక్టర్ బీసుల నర్సయ్య , మంథని డివిజన్‌యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, సర్పంచులు దబ్బెట సరోజన – రాజేశం , బండం శోభారాణి–రాంరెడ్డి, గడవేని పవిత్ర–దేవేందర్, కోడిపెల్లి రాము, కాంగ్రెస్ నాయకులు ఆయిలినేని నవీన్‌రావు, భూపెల్లి రాజు, అయిత శకుంతల, తెప్పల ప్రభాకర్‌రెడ్డి, కొట్టే ప్రభాకర్, కొట్టే శ్రీహరి, చీమల రాజు, కడారి విక్రమ్, మంత్రి ప్రభాకర్, గంట దేవదాస్, బీరెల్లి మహేష్, రామ్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సాలురాలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం



**బోధన్, (సింగిడి):**సాలురా గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రమదానశీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజీ మంజూ ష,గ్రామ పెద్దలు సోక్కశేరవి,ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే సమీక్ష

### పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**నిర్మల్ ప్రతినిధి, ( సింగిడి):**బాసర మండల కేంద్రంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లోని సమస్యలు, పెండింగ్ పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.వ్యవసాయ, విద్య, వైద్యం, విద్యుత్, తాగునీరు, పంచాయతీరాజ్, ఇరిగేషన్, శాఖలకు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. గ్రామపంచాయతీ, వీఓ, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు పాల్గొన్నారు.



# కొత్తకొండ–ధర్మారం రహదారికి మోక్షమెప్పుడు?

### గుంతలు.. శిథిల కల్వర్టులు.. ప్రమాదకర బ్రిడ్జి

**భీమదేవరపల్లి ( సింగిడి):** కొత్తకొండ నుంచి ధర్మారం, మల్లంపల్లి వైపు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారి వాహనదారులకు ప్రమాదకరంగా మారిందని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఐదారు ఏళ్లుగా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.కొత్తకొండ గాంధీ విగ్రహం నుంచి మల్లంపల్లి వరకు భారీ గుంతలు, తేలిన కంకరతో రహదారి దెబ్బతిన్నదని, వర్షం పడితే బురదమయంగా మారుతోందన్నారు. స్మశానవాటిక సమీపంలోని కల్వర్టు, దూదల కనకయ్య బావి మూలమలుపు వద్ద రోడ్డు కింద మట్టి కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారిందని తెలిపారు.ధర్మారం రోడ్డులోని బ్రిడ్జిపై సలాకలు బయటకు తేలడంతో పాటు, ఇరువైపులా నామమాత్రపు దిమ్మెల కారణంగా





ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకు పలుకార్లు దిమ్మెలను ఢీకొని ప్రమాదాలకు గురైనట్లు తెలిపారు.తాత్కాలిక ప్యాచ్‌వర్క్‌లకు స్వస్తి పలికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు.

# మంగళపల్లి స్టేజీ వద్ద రోడ్డు ప్రమాదం









ఇళ్ల మధ్యలోకి దూసుకెళ్లిన కారు.. ఎక్సెల్ బైక్‌ను ఢీకొని ఇద్దరికి గాయాలు

**భీమదేవరపల్లి ( సింగిడి):**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండ లంలోని రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని మంగళపల్లి స్టేజీ సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసు కుంది. వేగంగా వెళ్తున్న కారు ఎక్సెల్ బైక్‌ను ఢీకొని, అనంతరం ఇళ్ల మధ్యలోకి దూసుకె ళ్లడంతో ఇద్దరు గాయపడ్డారు.స్థానికుల వివరాల ప్రకారం.. జిలుగుల గ్రామానికి చెందిన ఆరెపల్లి రాములు, హైమ దంపతు లు ఎక్సెల్ బైక్‌పై మంగళపల్లిలోని తమ బంధువుల ఇంటికి వెళ్తున్నారు. ఈ క్రమంలో మంగళపల్లి స్టేజీ సమీపంలో వేగంగా వచ్చిన కారు వారి ఎక్సెల్ బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదం ధాటికి కారు రోడ్డు పక్కన ఉన్న ఇళ్ల మధ్యలోకి దూసుకెళ్లింది.ఈ ఘటనలో రాములు, హైమకు గాయాలు కాగా, స్థానికులు వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఆసుఎ త్రికి తరలించారు. ప్రమా దంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వేగంగా వాహనాలు నడపడం వల్లే ప్రమా దం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు.

ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సౌర విద్యుత్‌పై 'సేవా సేతు'

### పీఎం సూర్య ఘర్ పథకంపై వినియోగదారులకు అవగాహన

**కాటారం, ( సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం టీజీఎన్‌పీడీసీఎల్ డివిజన్ కార్యాలయంలో పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజ్లీ యోజనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన మూడు రోజుల 'సేవా సేతు' అవగాహన శిబిరాన్ని డీఈఈ డి. నాగరాజు గురువారం ప్రారంభించారు. అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు శిబిరం కొనసాగుతుంది అని తెలిపారు.రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు, కేంద్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం, నెట్ మీటరింగ్ విధానం, విద్యుత్ బిల్లుల తగ్గింపుపై అధికారులు వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఇళ్ల పైకప్పులపై సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ అవసరాలను కొంతవరకు సొంతంగా తీర్చుకోవడంతో పాటు విద్యుత్ ఖర్చులను తగ్గించుకునే అవకాశాలను వివరించారు.రుణ సదుపాయాలపై సమాచారంకాటారం ఏఈడీ బి. రమేష్‌తో పాటు వివిధ బ్యాంకుల సిబ్బంది పాల్గొని రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు విధానం, బ్యాంకుల ద్వారా లభించే రుణ సదుపాయాలు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం, పథకం అమలు ప్రక్రియపై వినియోగదారులు, మీడియా ప్రతినిధులకు



వివరించారు.గృహ విద్యుత్ వినియోగదారులు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు, ఆసక్తి ఉన్న ప్రజలు అక్టోబర్ 1, 2, 3 తేదీల్లో జరిగే అవగాహన శిబిరానికి హాజరై పీఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## పందుల ఫారాలపై పశువైద్యశాఖ నజర్

# ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి.. ఫారాల్లో తనిఖీలు

**కాటారం, (సింగిడి):** కాటారం మండలంలోని దామరకుంట గ్రామంలో పందుల ఫారాలను మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి. రమేష్ గురువారం తనిఖీ చేశారు. ఫారాల్లోని పందుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైన పశువైద్య సేవలు అందించారు. అనంతరం పశువైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.పందుల్లో వ్యాధుల నివారణ, షెడ్ల పరిశుభ్రత, నిర్వహణ, బయోసెక్యూరిటీ చర్యలు, ఆరోగ్య పరిరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. పందుల పెంపకంలో శాస్త్రీయ పద్ధతులు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**ప్రభుత్వ పథకాలపై అవగాహన**

**షెడ్ల నిర్మాణానికి దరఖాస్తు విధానంపై చర్చ**

వీబీజీ రామ్‌జీ పథకం కింద పందుల పెంపకానికి



అవసరమైన షెడ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకునే విధానం, ప్రభుత్వ పథకాల ద్వారా లభించే అవకాశాలపై పంచాయతీ కార్యదర్శి, పందుల పెంపకదారులతో చర్చించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని పందుల పెంపకాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని



సూచించారు.కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజశేఖర్, ఎల్ఎస్ఏ రాజేందర్ పాల్గొన్నారు. రైతుల పశుసంపద ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన పశువైద్య సేవలు, సాంకేతిక సూచనలు అందిస్తామని డాక్టర్ జి. రమేష్ తెలిపారు.

## గురుకులంలో తహశీల్దార్ ఆకస్మిక తనిఖీ

### విద్యార్థులతో ముఖాముఖి.. వసతులపై ఆరా

**కాటారం, (సింగిడి):**కాటారం మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబా ఫూలే బీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థను తహశీల్దార్ నాగరాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, విద్యా వాతావరణం, భోజనం, పారిశుద్ధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పాఠశాల నిర్వహణ తీరు, సిబ్బంది వివరాలు, విద్యార్థుల హాజరు పరిస్థితిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగదిని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు.



వంటకు వినియో గిస్తున్న సరుకులు, వాటి నిల్వ, వంటగది పరిశుభ్రత, భోజన తయారీ విధానాన్ని పరిశీలించారు. స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేసి నిల్వ ఉన్న సరుకుల వివరాలను తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్య పరిస్థితులు, మరుగుదొడ్ల నిర్వహణ, పరిసరాల పరిశు భ్రతను పరిశీలించారు.

**విద్యార్థులతో ముఖాముఖి..**



తనిఖీలో భాగంగా విద్యార్థులతో తహశీల్దార్ నేరుగా మాట్లాడారు. గురుకులంలో అందు తున్న భోజనం, తాగునీరు, వసతి, మరుగు దొడ్లు, విద్యా వాతావరణంపై వారి అభిప్రా యాలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఎదురవుతు న్నా యా అని ఆరా తీశారు. విద్యార్థులకు అవస రమైన సౌకర్యాలు సక్రమంగా అందేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. తనిఖీలో పరిశీలిం చిన అంశాల పరిశీలన నమోదు రిజిస్టర్లో పొందు పరిచారని అధికారులు తెలిపారు.

## గ్రామాలల్లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు

### శ్రమదానంలో పాలకవర్గంతో యువత. సర్పంచ్ ల చొరవతో గ్రామాలు పరిశుభ్రం.

**ధర్మారం ( సింగిడి):** మండలంలోని పత్తిపాక ఖిల వనపర్తి, చామనపల్లి గ్రామాలలో ఈరోజు సర్పంచులు మాందాల శ్రావణి హరీష్ మోతే కనకయ్య వేల్పుల రేవతి నాగరాజు ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగాయువకులు, ప్రజలు చురుకుగా వారి వారి గ్రామాల పరిశుభ్రత లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ



పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అందరూ శ్రమదానా కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ తాళ్ల కిరణ్,



మారుతి, వార్డు సభ్యులు రేసేవని మహేష్ కాంపల్లి కొమురయ్య జోగుల కొమురయ్య, బుస రాజుల శ్రీనివాస్ రా పెల్లి శ్రీకాంత్ దాసరి సాగర్ సుందరగిరి చందు గ్రామ యువకులు జిల్లాల రాజు నవీన్ నరేష్ అంజయ్య గౌడ గోవిందు సిరికొండ రవి, పర్ల లక్ష్మణ్ పొలం రాజు లంక వేణు శ్రావణ్ రాకేష్ అనిల్ కుమార్ ఆశా వర్కర్ సరోజ, ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామేశ్వర్‌పల్లిలో వడ్ల కొంటా ప్రారంభం



**బిక్కనూర్,( సింగిడి):**బిక్కనూర్ మండలం రామేశ్వర్‌పల్లి రైతు సహకార సంఘం వద్ద వడ్ల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వడ్ల కొంటాను ప్రారంభించి కొనుగోళ్లకు శ్రీకారం చుట్టారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం విక్రయించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్ల రాజిరెడ్డి, వీడీసీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు తకల్ల నర్సారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు కడారి రమేష్, మనుకొండ పోచయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగర్తి రమేష్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బాపురెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు,రైతులు పాల్గొన్నారు.

## తిప్పాపూర్‌లో వడ్ల కొనుగోలు ప్రక్రియ ప్రారంభం



**బిక్కనూర్, ( సింగిడి):**బిక్కనూర్ మండలం తిప్పాపూర్ రైతు సహకార సంఘం కార్యాలయం వద్ద పీఏసీఎస్ చైర్మన్ తిరుపారి భీమ్‌రెడ్డి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్ల కాంటాను ప్రారంభించి కొనుగోళ్లకు శ్రీకారం చుట్టారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం విక్రయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌కుంట లింగారెడ్డి, వీడీసీ అధ్యక్షుడు సిద్ధారాములు, మాజీ సర్పంచ్‌లు, రైతు సహకార సంఘం చైర్మన్‌లు, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం

### జనతా ట్రస్ట్ చైర్మన్ రాణా ప్రతాప్ రెడ్డి



**దుగ్గొండి, ( సింగిడి):** జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తెలిపారు. నేడు గిర్నీబావిలోని కనిష్క ఫంక్షన్ హాల్‌లో జనతా ట్రస్ట్, బంధన్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఊపిరితిత్తులు, ఎముకలు–కీళ్లు, చెవి–ముక్కు–గొంతు, పిల్లల వైద్యం, స్త్రీ వైద్యం, దంత వైద్యం, కంటి వైద్యానికి సంబంధించిన నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, అత్యవసర చికిత్సకు సంబం ధించిన వైద్య సలహాలు కూడా అందిస్తామని చెప్పారు. ప్రజల ఆరోగ్యానికి అండగా నిలవడమే జనతా ట్రస్ట్ లక్ష్యమని, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాణా ప్రతాప్ రెడ్డి కోరారు.

## ప్రభుత్వ విద్యా సంస్థల్లో సదుపాయాలు కల్పించాలి.

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ ప్రతినిధి, ( సింగిడి):**గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో, ప్రభుత్వ విద్యా సంస్థల్లో వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థు లకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టా లన్నారు. అవసరమైన బడుల్లో అదనపు తరగతు గదుల నిర్మాణం, తాగునీటి వసతి కల్పన, మరుగుదొడ్లు, డ్రైనేజీ, నిర్మాణం మరమ్మ త్తులు, ఇతర నిర్మాణ, మరమ్మత్తుల పనులు చేపట్టాలన్నారు. ఆయా పాఠశాలల్లో నిర్మాణంలో ఉన్న పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులన్నీ నాణ్యవంతంగా చేపట్టడంతో పాటు, వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా అవసరమైన అన్నిరకాల చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఈడబ్ల్యుఐడిసి డిప్యూటీ ఈఈ గంగాధర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





క్రిటికల్ కేర్ సెంటర్‌పై

## విష ప్రచారం మానుకోవాలి

### చేతనైతే క్రిటికల్ కేర్ కేర్ సెంటర్‌ను పూర్తి చేయాలి: రావుల రామ్నాథ్ బిజెపి సీనియర్ నాయకులు

**నిర్మల్ ప్రతినిధి, (సింగిడి):** నిర్మల్‌లో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన క్రిటికల్ కేర్ సెంటర్‌పై మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు, విష ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన ఇంద్రకరణ్ రెడ్డి, నిర్మల్‌లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ప్రచారానికి దిగుతున్నారని మండిఎ డ్డారు. కేంద్ర ప్రభుత్వం సుమారు ?23.74 కోట్ల భారీ నిధులతో నిర్మల్‌కు ఈ అత్యాధునిక క్రిటికల్ కేర్ సెంటర్‌ను మంజూరు చేసిందని. బీజేపీ శాసనసభాపక్ష నేత (దీజ్రూ ూమ్ఘఎవతీ), స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ప్రత్యేక చొరవ తీసుకుని ఈ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయించారు. అలాగే, ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసిన ఘనత కూడా ఎమ్మెల్యే దే నని. ఆసుపత్రిని పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. సుమారు ?10 కోట్ల విలువైన వైద్య పరికరాలు, ఫర్నిచర్, ఇతర సదుపాయాలను సమకూర్చాల్సి ఉండగా, ఇప్పటివరకు ఒక్క పరికరాన్ని కూడా అందుబాటులోకి తీసుకురాలేదు. వెంటిల ేటర్లు, అల్ట్రాసౌండ్ యంత్రాలు, మానిటర్లు, హారిజాం టల్ ఆటోక్లేవ్‌లు, డీఫిబ్రిలేటర్లు, మెకనైజ్డ్ లాండ్రీ, డైట్‌రీ సేవలు, పారామానిటర్లు, జూ×ూూ రీడర్–వాషర్ వంటి కీలక సదుఎ ాయాలు ఇప్పటికీ లేవు. పల్స్ ఆక్సీమీటర్లు, ఆక్సిజన్ పైప్‌లైన్లు కూడా ఏర్పాటు చేయలేదు. ల్యాబ్, ఎక్స్‌రే, ఫోలీ క్యాథెటర్ టెక్నీషియన్లను సైతం నియమించలేదు. కనీస వైద్య పరికరాలు, సదుపాయాలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. ఈ లోపాలన్నింటినీ వెంటనే సరిచేసి క్రిటికల్ కేర్ సెంటర్‌ను పూర్తి చేయాలి. ఆసుఎ ్రతి ప్రారంభమైన వెంటనే ప్రజలకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందాలన్నదే ఏలేటి మహేశ్వర్ రెడ్డి లక్ష్యం. అందుకే అవసం ్మైన పరికరాలు, సిబ్బందిని కేటాయించాలని పదేపదే ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రారంభోత్సవ తేదీని నిర్ణయించే అధికారం, అధికార యంత్రాంగం మొత్తం రాష్ట్ర ప్రభుత్వ పరిధి లోనే ఉన్నాయి. కేంద్రం మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసి మిగిలిన పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఏలేటి మహేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను చూసి తల తిరుగుతోందని, ×జఖలో చేరాల్సి వస్తుందని ఇట ీవల ఇంద్రకరణ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు తీవ్రంగా స్పందించారు. ఇలాగే వ్యక్తిగత విమర్శలు కొనసాగిస్తే, ఇంద్రకరణ్ రెడ్డికి ఇదే ఆసుపత్రిలో మానసిక చికిత్స ఇప్పించే బాధ్యత కూడా తామే తీసుకుంటామని ఘాటుగా హెచ్చరించారు. నిర్మల్ ప్రజలు ఇప్పటికే ఇంద్రకరణ్ రెడ్డిని రాజకీయంగా తిరస్కరించారని, మరోసారి ప్రజల్లోకి వచ్చినా ఆయనకు ఆదరణ లభించదని బీజేపీ నాయకులు వ్యాఖ్యానించారు. నలుగురిని వెంటబెట్టుకుని అసత్య ప్రచారం చేయడం మానుకుని, చేతనైతే క్రిటికల్ కేర్ సెంటర్‌ను పూర్తిస్థాయిలో ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరికరాలు, ఫర్నిచర్, సిబ్బందిని సమకూర్చి ఆసుపత్రిని యుద్ధప్రాతిపదికన ఫంక్షనింగ్‌లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిర్మల్ ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడ ిసేమ్మేరాజు, సాదం అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్ర ్కాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు గంజి రాజు, నరేష్, విఠల్, జింక సురేందర్, సూరజ్ నాయక్, కూన శశాంక్, అర్జున్, ఈశ్వర్, మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి, సర్పంచులు గంగారెడ్డి, సాహెబ్ రావు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



# సెర్ప్ కార్యాలయంలో రూ.2 లక్షల విలువైన సామగ్రి చోరీ







**చింతలమానేపల్లి (సింగిడి):** మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) కార్యాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. కార్యాలయంలోని కంప్యూటర్ సిస్టం, సీపీయూ, ప్రింటర్, బ్యాటరీ, కెమెరా, పీఎస్, మానిటర్‌తో పాటు ఇతర కార్యాలయ సామగ్రిని ఎత్తుకెళ్లారు. చోరీకి గురైన సామగ్రి విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని ఏపీఎం మోహన్‌దాస్ తెలిపారు. కార్యాలయానికి సంబంధించిన సామగ్రిని నిన్ననే కొనుగోలు చేసి తీసుకొచ్చామని, ఇంతలోనే చోరీ జరగడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే చింతలమానేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం డాగ్‌స్క్వాడ్ సహాయంతో ఆధారాలను సేకరించే ప్రయత్నం చేశారు. చోరీకి పాల్పడిన వ్యక్తుల వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**తలుపుల నట్లు విప్పి సామగ్రి చోరీ**

కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న హనుమంతు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రతిరోజు మాదిరిగానే ఉదయం కార్యాలయాన్ని శుభ్రం చేసేందుకు వచ్చారు. కార్యాలయ తలుపులు తెరిచి ఉండటంతో అనుమానం వచ్చి లోపలికి వెళ్లి పరిశీలించగా, వెనుక భాగంలోని తలుపుల నట్లు విప్పి ఉండటాన్ని గుర్తించారు. కార్యాలయంలోని కంప్యూటర్లు, ప్రింటర్, బ్యాటరీ, కెమెరా తదితర సామగ్రి కనిపించకపోవడంతో వెంటనే అధికారులకు సమాచారం అందించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన పోలీసులు క్లూస్ సేకరించి, నిందితుల ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు. కావాలంటే దీనికి ఈనాడు జిల్లా ఎడిషన్‌కు సరిపోయే మరింత ఆకర్షణీయమైన 5 శీర్షికలు కూడా ఇస్తాను.

# అంగన్వాడీల్లో పౌష్టికాహారం అందించాలి







### జిల్లా కలెక్టర్ కె.హరిత

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ( సింగిడి):** అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు సమతుల్యమైన పౌష్టికాహారం అందించి ఆరోగ్యంగా ఎదిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన 'తొలిముద్దు' అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యుడు దండే విఠల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్డే అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మెంగ్రే ఆకాష్‌తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 3 నుంచి 6 ఏళ్ల వయసున్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో సమతుల్య పౌష్టికాహారం అందించాలని తెలిపారు. తల్లులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు తీసుకొచ్చి 'తొలిముద్దు' అల్పాహార కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు ఉప్మా, కిచిడీతో కూడిన అల్పాహారాన్ని అందించి, వారితో కలిసి భోజనం చేశారు.

**గర్భిణులకు పోషకాహారంపై అవగాహన**

జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతువేదికలో పోషణ మాసంలో భాగంగా నిర్వహించిన గర్భిణుల శ్రీమంతం కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, గర్భిణుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సకాలంలో తీసుకోవాలన్నారు. పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, చిన్నారుల ప్రారంభ విద్యపై మహిళలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణి, కౌన్సిలర్ కొండు భారతి, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

# కళా సంస్థ స్థలాన్ని కాపాడాలి

### మున్సిపల్ కమిషనర్‌కు లలిత కళా సమితి వినతి స్పందించకుంటే దశలవారీగా ఆందోళనలు చేపడతామని వెల్లడి

**మెట్ పల్లి (సింగిడి):** లలిత కళా సమితికి సంబంధించిన స్థలంపై నెలకొన్న సమస్యను పరిష్కరించి, స్థలాన్ని పరిరక్షించాలని సమితి ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సంస్థ స్థలం ఆక్రమణకు గురైనట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత రికార్డులను పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుని కళాకారుల ప్రయోజనాలను కాపాడాలని కోరారు..సమస్యపై అధికారులు సత్వరమే స్పందించకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని సమితి ప్రతినిధులు తెలిపారు. పాత బస్టాండ్-- శాస్త్రి చౌరస్తాలో వంటావార్పు, రాస్తారోకో నిర్వహించడంతోపాటు సంబంధిత కార్యాలయాల ఎదుట బైఠాయింపు కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. అనంతరం రిలే నిరాహార దీక్షలు, కళాకారులతో ధూంధాం కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే అధ్యక్షుడు గోధూరు మురళి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టే విషయాన్ని పరిశీలిస్తారని చెప్పారు. కార్యక్ర మంలో సమితి అధ్యక్షుడు గోధూరు మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య, సహాయ కార్యదర్శి డీఎల్ఎన్ వర్మ, సలహాదారుడు ఇల్లెందుల కృష్ణమాచారి, సభ్యులు దశరథం, శేఖర్ మాస్టర్, రాజారాం, నారాయణ, అనంతం, భూమయ్య, రహీం, జగన్, బండి రవి, అనిల్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అభ్యర్థులకు ఉచిత శిక్షణ అవకాశం

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ ప్రతినిధి, ( సింగిడి):** గురువారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా పోలీసు అభ్యర్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీసు అభ్యర్థులకు ఉచిత భోజనంతో పాటు శిక్షణ అందిస్తున్న జిల్లా ఎస్పీ, పోలీసులకు, సహకరిస్తున్నవారికి శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాదు లాంటి దూర ప్రాంతానికి వెళ్ళి ఉద్యోగ శిక్షణ పొందడం ఎంతో ఖర్చుతో కూడుకున్న విషయమని, జిల్లా కేంద్రంలోనే అభ్యర్థులకు అందుబాటులో ఉన్న ఈ శిక్షణ ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రస్తుత కృత్రిమ మేధ (ఏఐ) కాలంలో ఉద్యోగం పొందడం కష్టంతో కూడుకున్న పని అని, ప్రస్తుతం ఉద్యోగాలకు ఎంతో పోటీ ఉందని, ప్రతి ఒక్కరు కష్టపడి చదివి ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని సూచించారు. దూర ప్రాంతాల విద్యార్థులకు వసతి సౌకర్య కల్పనలో తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

**పోలీసు ఉద్యోగమే లక్ష్యంగా అభ్యర్థులు కష్టపడాలి: జిల్లా ఎస్పీ జానకి షర్మిల.**

పోలీసు ఉద్యోగమే లక్ష్యంగా ప్రతి ఒక్క అభ్యర్థి కష్టపడి చదువుకోవాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. జిల్లా అభ్యర్థులకు ఉచిత పోలీసు శిక్షణలో సహకరించినవారికి, స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత పోలీసు శిక్షణకు దాదాపు 300 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారని అన్నారు. అభ్యర్థులకు ఒక పూట ఉచితంగా భోజనం, అల్పాహారం, అవసరమైన తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. సుదూర ప్రాంత విద్యార్థులకు అవసరమైన వసతి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉద్యోగ సన్నద్ధానికి అవసరమైన మెటీరియల్ సమకూర్చేలా చూస్తామన్నారు. ఉద్యోగార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు అనుభవజ్ఞులైన అధ్యాపకులను నియమించామని, అలాగే స్వయంగా బోధనా అనుభవం ఉన్న పోలీసు సిబ్బందిచే సైతం విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు. ప్రతి రెండ్రోజులకు ఒకసారి పరీక్షలు కూడా నిర్వహిస్తామని చెప్పారు. దేహదారుఢ్య (ఫిజికల్ ఈవెంట్స్) పరీక్షలకు అవసరమైన శిక్షణ సైతం అందిస్తామన్నారు. ఎటువంటి ఇబ్బందులు కలిగినా అందుబాటులో ఉన్న సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పి సాయి కిరణ్, డీఎస్పి శ్రీనివాస్, ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు







# ఎస్ఐఆర్-2026 ప్రక్రియ ఓటర్లకు ఇబ్బందులు లేకుండా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలు

### పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### ఓటర్లను కార్యాలయాలకు పిలవొద్దు.. ఇళ్ల వద్దే పత్రాలు స్వీకరించాలని స్పష్టీకరణ

**పెద్దపల్లి, (సింగిడి):** ఎస్ఐఆర్-2026 ప్రక్రియను ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎస్ఐఆర్-2026 మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అంశాలపై గురువారం ఆయన రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఇంటి వద్దే నోటీసులు, పత్రాల సేకరణ: ఈ సందర్భంగా సీఈఓ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్లను నోటీసులు స్వీకరించేందుకు గానీ, పత్రాలు సమర్పించేందుకు గానీ ప్రభుత్వ కార్యాలయాలకు పిలవరాదని స్పష్టం చేశారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) నేరుగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను కూడా వారి ఇంటి వద్దే సేకరించాలని ఆదేశించారు. విచారణ ఉంటే ఆన్‌లైన్‌లోనే..: సాధారణంగా ఓటర్లను విచారణ (హియరింగ్) కోసం కార్యాలయాలకు పిలవరాదని సీఈఓ సూచించారు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో విచారణ నిర్వహించాల్సి వస్తే, కేవలం ఆన్‌లైన్ విధానాన్ని మాత్రమే అనుసరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఫారం-6 డిక్లరేషన్ తప్పనిసరి: తెలంగాణలో కొత్త ఓటరు నమోదు కోసం సమర్పించే ప్రతి ఫారం-6 దరఖాస్తుకు డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని సీఈఓ తేల్చిచెప్పారు. ఈఆర్ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఫారం-6, ఫారం-7 పెండింగ్ దరఖాస్తులు మరియు పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను విధిగా ప్రదర్శించాలని ఆదేశించారు. పెండింగ్ నోటీసులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. అలాగే ఫారం-6, పెండింగ్ నోటీసులు, ఫారం-7, ఫారం-8కు సంబంధించిన పెండింగ్, పరిష్కార వివరాలను అన్ని స్థాయిల్లోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఈసీ మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తూ, ప్రతి దశను పారదర్శకంగా పూర్తి చేయాలని సీఈఓ సుదర్శన్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఈ-సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# నిర్మల్‌లో వైభవంగా చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం: అలరించిన సినీనటి శ్రీలీల!







**నిర్మల్ ప్రతినిధి, ( సింగిడి):** పట్టణ ప్రజలకు సరికొత్త ఫ్యాషన్ అనుభూతిని అందిస్తూ 'చెన్నై షాపింగ్ మాల్' నూతన శాఖ నిర్మల్‌లో గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ వేడుకకు ప్రముఖ సినీనటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమెను చూడటానికి అభిమానులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పరిసర ప్రాంతాలన్నీ జనసందోహంతో సందడిగా మారాయి. ఈ సందర్భంగా సినీనటి శ్రీలీల మాట్లాడుతూ.. చారిత్రక నేపథ్యం ఉన్న నిర్మల్ పట్టణంలో ఆధునిక ఫ్యాషన్ ప్రపంచానికి వేదికగా చెన్నై షాపింగ్ మాల్ నిలవడం సంతోషక రమన్నారు. వినియోగదారుల నమ్మకానికి నిజమైన చిరునామా ఈ మాల్ అని, కుటుంబ సమేతంగా విచ్చేసి దసరా, దీపావళి మరియు వివాహ శుభకార్యాలకు కావలసిన లక్షలాది డిజైన్ల వస్త్రాలను ఎంపిక చేసుకోవాలని కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంప్రదాయ వస్త్రాలతో పాటు ఆధునిక ఫ్యాషన్ కలెక్షన్లను ఒకే చోట అందుబాటులోకి తెచ్చినట్లు యాజమాన్యం తెలిపింది. మెట్రో నగరాల తరహాలోనే నిర్మల్ ప్రజలకు కూడా నాణ్యమైన ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ప్రతినిధులు పేర్కొన్నారు. ఆకట్టుకునే ఇంటీరియర్, విభిన్న శ్రేణుల దుస్తులు, బడ్జెట్ ఫ్రెండ్లీ ధరలు ఫ్యాషన్ ప్రియులకు, కుటుంబ వినియోగదారులకు సరికొత్త షాపింగ్ అనుభవాన్ని ఇస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే పండుగలు మరియు పెళ్లిళ్ల సీజన్ దృష్ట్యా ప్రత్యేక డిస్కౌంట్లు, వినూత్న మోడళ్లను ఆఫర్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ మర్రి వెంకటరెడ్డి, డైరెక్టర్ కృష్ణారావు, బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు, మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య, కౌన్సిలర్లు, వివిధ పార్టీల ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



సినిమా సింగిడి
Cinema Singidi

శుక్రవారం
23-10-2026



## ఆ అనుభూతి నమ్మశక్యం
# కానంత అద్భుతంగా ఉంది..
### 'రామాయణ'పై సాయి పల్లవి కామెంట్స్

బాలీవుడ్ నుంచి రాబోతున్న ప్రతిష్టాత్మక పౌరాణిక చిత్రం 'రామాయణ'. స్టార్ డైరెక్టర్ నితేశ్ తివారీ ఎంతో గ్రాండ్‌గా విజువల్ వండర్‌గా తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్టులో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, సీతాదేవిగా సాయి పల్లవి, లక్ష్మణుడిగా రవి దూబే నటిస్తుండగా.. అత్యంత పవర్ ఫుల్ పాత్ర రావణాసురుడిగా రాకింగ్ స్టార్ యశ్ కనిపించనున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి అప్డేట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకోగా.. ఇటీవల విడుదల చేసిన రావణాసురుడు (యశ్) గ్లింప్స్ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేసింది. ఇందులో భాగంగానే తాజాగా నేచురల్ బ్యూటీ సాయి పల్లవి పంచుకున్న విశేషాలు 'రామాయణ'పై మరింత ఎక్స్‌పెక్టేషన్స్ పెంచేస్తున్నాయి. 'మీరు రామాయణ సినిమాను తప్పకుండా 3ణలో చూడాలి. నేను మొబైల్‌లో ట్రైలర్ చూసినప్పుడు కలిగిన అనుభూతి ఒకలా ఉంది. కానీ 3ణ గ్లాసెస్ పెట్టుకుని థియేటర్‌లో ట్రైలర్ చూసినప్పుడు కలిగిన అనుభూతి మాత్రం నమ్మశక్యం కానంత అద్భుతంగా ఉంది. నాసిరకమైన లేదా సాధారణ స్థాయి వెర్షన్‌ను తీసుకురావడం తనకు ఇష్టం లేదని నమిత్ చెప్పారు. ఇంతటి గొప్ప కథను ప్రపంచానికి అందించబోతున్నందుకు భారతీయులుగా మేం గర్వపడుతున్నాం. అంతే కాకుండా ఇలాంటి పవిత్రమైన ప్రాజెక్టులో నేను భాగం కావడం మరింత సంతోషంగా ఉంది' అని చెప్పుకొచ్చింది సాయి పల్లవి.

# 'వారణాసి' షూటింగ్ అయిపోయిందా..?
### కొత్త లుక్‌లో సూపర్‌స్టార్ మహేశ్ బాబు!

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేశ్ బాబు తన మోస్ట్ అవేటెడ్ గ్లోబల్ అడ్వెంచర్ ఫిల్మ్ 'వారణాసి' తాజా షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకొని తాజాగా హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. మహేశ్ బాబు తన కుటుంబంతో కలిసి నిన్న రాత్రి హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో కనిపించారు. ఈ ట్రిప్‌లో ఆయన ఆకుపచ్చ క్యాప్, డార్క్ ఓవర్‌కోట్, మెరూన్ టీషర్ట్, నల్లటి ప్యాంటుతో చాలా స్టైలిష్‌గా కనిపించారు. గత కొంతకాలంగా 'వారణాసి కి సంబంధించిన క్యారెక్టర్ కోసం లాంగ్ హెయిర్, గడ్డంతో కనిపించిన మహేశ్ బాబు, ప్రస్తుతం తన మెజారిటీ షూటింగ్ భాగం పూర్తికావడంతో మళ్లీ తన క్లాసిక్ క్లీన్ షేవెన్ (క్లీన్ లుక్) అవతారంలోకి మారారు. ఎయిర్‌పోర్టులో క్లాసిక్ స్టైలిష్ లుక్‌లో ఉన్న మహేశ్ బాబు ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.



దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం 'వారణాసి' షూటింగ్‌లో మహేశ్ బాబు ప్రస్తుతం ఫుల్ బిజీగా ఉన్నారు. సుమారు ?1400 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ పాన్ వరల్డ్ మూవీలో ప్రియాంక చోప్రా జోనస్, పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా.. మహేశ్ బాబు 'రుద్ర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. హైదరాబాద్‌తో పాటు కెన్యా, జార్జియా వంటి విదేశీ లొకేషన్లలో కీలక సన్నివేశాలను తెరకెక్కించిన ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల మహేశ్ నటనపై రాజమౌళి ప్రశంసల వర్షం కురిపించారు. తాను ఊహించినదాని కంటే రెట్టింపు స్థాయిలో నటించి మహేశ్ బాబు 'రుద్ర' పాత్రకు పూర్తి న్యాయం చేశారని కొనియాడారు.

భారతీయ చలనచిత్ర పరిశ్రమ కీర్తిని గ్లోబల్ స్థాయిలో మరో స్థాయికి తీసుకెళ్లేలా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం, 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రాజమౌళి–మహేశ్ కాంబోలో వస్తున్న తొలి సినిమా కావడంతో ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

సినిమాస్, లైట్ బాక్స్ బ్యానర్లపై సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం

## బోల్డ్ అండ్ ఇండిపెండెంట్
# క్యారెక్టర్‌లో శృతి హాసన్..
### వైరల్ వార్తతో సినిమాపై పెరిగిన హైప్

మల్టీ టాలెంటెడ్‌గా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నా.. స్టార్ హీరోయిన్ శృతి హాసన్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ప్రజెంట్ శృతి నటిస్తున్న చిత్రాల్లో 'ఆకాశంలో ఒక తార' ఒకటి. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాణ్ హీరోగా, పవన్ సాదినేని దర్శకత్వంలో రాబోతున్న ఈ పాన్ ఇండియా చిత్రంలో శృతి పాత్రకు సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ బజ్ నెట్టింట సందడి చేస్తుంది. స్ట్రాంగ్ అండ్ మీనింగ్‌ఫుల్ క్యారెక్టర్స్‌తో సందడి చేసే శృతి హాసన్.. ఈ మూవీలో కూడా ఒక స్ట్రాంగ్ రోల్ చేయబోతుందట.

ఇందులో శృతి బోల్డ్ అండ్ ఇండిపెండెట్ ఉమెన్ క్యారెక్టర్‌లో నటిస్తుందని ఓ వార్త ఇండస్ట్రీ వర్గాల్లో చక్కర్లు కొడుతుండగా.. శృతి హాసన్ ఫ్యాన్స్ పండుగ చేసుకుంటున్నారు. కాగా.. 'ఆకాశంలో ఒక తార' చిత్రంలో దుల్కర్ సల్మాన్ 'కృష్ణ' అనే కీలక పాత్రలో నటిస్తుండగా, సాత్విక వీరవల్లి కథానాయికగా పరిచయమవుతున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న అందిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో నవంబర్ 20, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నారు.

## హీరోలు వారిని
# చంపేయాలా?':
### 'సూర్య' సినిమాపై భగ్గుమంటున్న నిరసనలు



బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'సూర్య: అంత సే ఆరంభ్ తక్' (రాబతీఝుఃఞాఖ్ రావ ఞాఖ్ఝిఎఎష్ట్రఝుఎ) ట్రైలర్‌పై వైద్య వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ చిత్రంలో డాక్టర్ల కమ్యూనిటీని తప్పుగా చిత్రీకరించారని, వైద్యులను విలన్లుగా చూపించడమే కాకుండా వారిపై హింసను ప్రేరేపించేలా సన్నివేశాలు ఉన్నాయని ఆరోపణలు వస్తున్నాయి. డాక్టర్లు అందరూ ఉద్దేశపూర్వకంగా తప్పుడు టెస్టులు చేస్తారని, కమీషన్ల కోసం ఓవర్ ఛార్జ్ చేస్తారని ఈ సినిమాలో చూపించడాన్ని విమర్శకులు తప్పుపడుతున్నారు. దాంతో పాటు సినిమాలో డాక్టర్లు, నర్సులు, ఆసుపత్రి సిబ్బందిని విచక్షణారహితంగా కొట్టే సన్నివేశాలను హీరో పాత్ర చేయడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. రీల్, రియల్ లైఫ్ మధ్య తేడా సులభంగా గుర్తించలేని సాధారణ ప్రజలపై ఇది తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరిస్తున్నారు.

## 'అక్క' సిరీస్ చేయడానికి
# ప్రధాన కారణం అదే..
### కీర్తి సురేష్ వైరల్ కామెంట్స్



: కీర్తి సురేష్ నుంచి రాబోతున్న లేటెస్ట్ క్రైమ్ డ్రామా అండ్ లేడీ గ్యాంగ్‌స్టర్ సిరీస్ 'అక్క'. ఇందులో కీర్తి సురేష్ ఇదివరకు ఎన్నడు కనిపించని ఓ విభిన్న క్యారెక్టర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది. ధర్మరాజ్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో కీర్తి సురేష్ (అక్క పాత్రలో), రాధికా ఆప్టే (రుద్ర పాత్రలో), తన్వీ అజ్మీ, విశాఖ్ నాయర్, మహేష్ మంజ్రేకర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వైఆర్ఎఫ్ ఎంటర్‌టైన్మెంట్ నిర్మాణంలో రూపొందిన ఈ సిరీస్ ఈనెల 30వ తేదీ నుంచి ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కాబోతున్నది. ఇందులో భాగంగా వరుస ఇంటర్వ్యూస్‌లో పాల్గొంటున్నారు చిత్ర బృందం. ఈ క్రమంలోనే తన పాత్రకు సంబంధించిన పలు ఆసక్తిర విశేషాలు పంచుకుంది కీర్తి సురేష్. 'ఈ సినిమాలో నేను భవాని అనే పాత్రలో కనిపిస్తాను. ఇప్పటి వరకు నేను పోషించిన పాత్రల్లో అత్యంత ప్రత్యేకమైన అండ్ చిరస్మరణీయమైన పాత్ర ఇది. రాధిక ఆప్టేతో కలిసి పనిచేయడం చాలా బాగుంది. ఈ పాత్రలు కథకు చాలా ఇంపార్టెంట్. వీటి మధ్య ఉండే పరస్పర సంబంధం కథనానికి మరింత ఉత్కంఠను కలిగిస్తుంది. ఇంకో ముఖ్య విషయం ఏంటంటే.. అక్క ద్వారా నేను నెట్‌ఫ్లిక్స్ అండ్ =ఖీ ఎంటర్‌టైన్మెంట్ సంస్థలతో కలిసి మొదటిసారిగా ఒక వెబ్ సిరీస్ చేస్తున్నాను. ఈ కథలో ఉంటే ప్రత్యేకత, కథ ఈ ప్రాజెక్ట్ వైపు నన్ను ఆకర్షించిన అంశాలు. ప్రేక్షకులు ఈ ప్రపంచంలో లీనమై, కథ ముందుకు సాగుతున్న కొద్దీ 'భవాని' పాత్రలోని వివిధ కోణాలను చూస్తూ ఎంజాయ్ చేస్తారని నేను ఆశిస్తున్నా.. ఈ సిరీస్ అక్టోబర్ 30న విడుదల కానుంది.. తప్పకుండా అందరూ చూడిండి' అంటూ తన పాత్రకు సంబంధించిన విశేషాలు పంచుకుంది కీర్తి.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737